జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం, 31 మే 2025 | సంపుటి: 18 | సంచిక: 84 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , జేష్ఠ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:51 AM , సూర్యాస్తమయం : 06:43 PM. దిన ఆనందాది యోగము : మిత్ర యోగము, ఫలితము: మిత్రుల వలన లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ఒకే విడతలో నీట్ ప్రవేశ పరీక్ష

సుప్రీం ఆదేశాలు జారీ

న్యూఢిల్లీ,మే 30(ప్రజాజ్యోతి): నీట్ పీజీ 25 ప్రవేశ పరీక్ష విషయంలో సుప్రీం కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహించాలని

మిగతా1 2లో..

## వేగంగా విస్తరిస్తున్న కరోనా!

ఢిల్లీలో 100 దాటిన కేసులు నమోదు

న్యూఢిల్లీ,మే 30(ప్రజాజ్యోతి): దేశంలో కరోనా వేగం క్రమంగా పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. కోవిడ్ సోకిన వారి సంఖ్య 1000 దాటింది. రాజధాని ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, జార ండ్, కర్ణాటక, కేరళ సహా అనేక రాష్ట్రాల్లో కేసులు నమోదవుతున్నాయి. సోమవారం వరకు ఉన్న డేటా ప్రకారం.. ఢిల్లీలో

మిగతా 2లో..

# ఉగ్రమూకను మట్టిలో కలిపేశాం

- ఊహించని రీతిలో పాక్‌ను దెబ్బకొట్టాం
- బ్రహ్మోస్‌తో పాక్‌కు నిద్రలేని రాత్రులు
- వందల మైళ్లు చొరబడి ఉగ్రస్థావరాలపై దాడి
- స్వదేశీ తయారీ ఆయుధాలతోనే బుద్ది చెప్పాం
- మన సాయుధ సంపత్తి సత్తాను గుర్తించిన ప్రపంచం
- ఆపరేషన్ సిందూర్ ముగియలేదు
- కాన్పూర్ సభలో ప్రధాని మోడీ ప్రసంగం
- ఉగ్రచర్యలకు ప్రతీకారం తీర్చుకుంటామని వాగ్దానం చేసా
- వాగ్దానాన్ని నెరవేర్చాక మళ్లీ ఇక్కడకు వచ్చా
- ఆపరేషన్ సిందూర్‌తో పాక్ పీచమణిచాం
- బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ

కాన్పూర్,మే 30(ప్రజాజ్యోతి): ఆపరేషన్ సిందూర్ సమయంలో స్వదేశీ ఆయుధ శక్తికి యావత్ ప్రపంచం కళ్లారా చూసిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పాక్ భూభాగంలోని ఉగ్ర స్థావరాలను మన క్షిపణి వ్యవస్థలు ధ్వంసం చేశాయన్నారు. బ్రహ్మోస్ క్షిపణులు.. శత్రువులకు నిద్రలేని రాత్రులు మిగిల్చాయని అన్నారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా బ్రహ్మోస్ క్షిపణులు మన దేశ శత్రువులకు నిద్ర లేకుండా చేశాయని ప్రధాని మోడీ అన్నారు. శుక్రవారం ప్రధాని మోడీ ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మోడీ ప్రసంగిస్తూ త్రివిధ దళాలను, ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో మన సోదరీమణుల కోపాన్ని ప్రపంచమంతా చూసిందని తెలిపారు. పాకిస్థాన్ లోపల.. వందల మైళ్ల లోపల.. వారి ఇళ్లల్లోకి చొరబడి ఉగ్రవాద స్థావరాలను నాశనం చేసినట్లు- తెలిపారు.

మిగతా 2లో..






# పాలకుల మొసలి కన్నీరు

## కంటితుడుపు మద్దతు ధరలు

ఉత్పత్తి వ్యయం పెరిగినా పట్టించుకోని కేంద్రం

స్వామినాథన్ కమిషన్ సిఫార్సులపై చర్చించాలి

వ్యవసాయ రంగం సంక్షోభం నుంచి బయటపడ్డానికి 2006లో స్వామినాథన్ కమిషన్ కొన్ని విలువైన సూచనలు చేసింది. పంట ఉత్పత్తి వ్యయానికి 50 శాతం అదనంగా కలిపి గిట్టుబాటు ధర కల్పించాలని సిఫార్సు చేసింది. పాలకులు దానిని పట్టించుకున్నదే లేదు. పదకొండేళ్ళుగా మోడీ ప్రభుత్వం రైతులను ఉద్ధరిస్తున్నామంటూ..గా గొప్పలు చెప్పకుంటూ, ఆచరణలో తీవ్ర ద్రోహానికి పాల్పడుతోంది. ఈ ఏడాది వరి మద్దతు ధర కేవలం రూ.69 పెంచింది. సాగు వ్యయం చాంతాడులా పెరిగితే అది అందించిన సాయం లేషమాత్రమే. మొక్కజొన్న, కంది, మినుము, వేరుశనగ వంటి పంటలకు నిజమైన వృద్ధి రేటు- ఒక శాతం కన్నా తక్కువగానే ఉంది. ఒక క్వింటా వరి ఉత్పత్తికి జాతీయ సగటు- వ్యయం రూ.3135 కాగా, మోడీ ప్రభుత్వం ఇప్పుడు ఘనంగా ప్రకటించిన మద్దతు ధర రూ.2369. పత్తికి రూ.16 వేల మేర కనీస మద్దతు ధర ఉండాలని తెలంగాణ ప్రభుత్వం ఈ ఏడాది ప్రతిపాదించింది.

న్యూఢిల్లీ,మే30: కేంద్రం తన మద్దతును రూ.7710కే పరిమితం చేసింది. రాగులు, జొన్న, నువ్వులు, కంది వంటి పంటల విషయంలోనూ ఇదే దుస్థితి! మోడీ ప్రభుత్వ మద్దతు ధరల ప్రహసనం కేవలం కంటితుడుపునకే తప్ప – రైతుల కష్టనష్టాలను, కన్నీరునూ అరికట్టటానికి కాదని అర్థమవుతోంది. దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయరంగం కీలకమైన భూమిక వహిస్తోంది. కోట్లాది మంది రైతుల, వ్యవసాయ కార్మికుల, కౌలుదారుల అమూల్యమైన శ్రమ తగిన ప్రతిఫలం పొందకుండానే దేశంలోని అన్ని తరగతుల ప్రజలకు ఆహారంగా సమకూరుతోంది. వ్యవసాయం కార్పొరేటీకరణ చెందితే- మధ్య తరగతి ప్రజలు సైతం ఆహార ధాన్యాలను కొనుక్కోవటానికి పెద్దఎత్తున ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. భారతదేశపు లక్షలాది గ్రామాల్లో ఉన్న రైతులను, వ్యవసాయ కార్మికులను, వారంతా ఆధారపడే వ్యవసాయరంగాన్ని కాపాడుకోవడం దేశంలోని ప్రజలందరి కర్తవ్యం. అందుకోసం ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ ప్రతిపాదించిన సిఫార్సులు అమలు చేయాలని రైతులూ, రైతు సంఘాలూ చాలా ఏళ్లుగా సాగిస్తున్న పోరాటంలో నిజాయితీపై చర్చించాలి. రైతుకు మద్దతు ఇవ్వడం అంటే దేశపు వెన్నెముకకు అండగా నిలబడడమేనని గుర్తించాలి. మద్దతు ధరల

మిగతా 2లో..



# బీఆర్ఎస్ హయాంలో వెల్లువలా పెట్టుబడులు

- పదేండ్లలో రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు
- లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు
- బిజినెస్‌లో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్
- కాళేశ్వరం ప్రపంచ అద్భుతాల్లో ఒకటి
- తొమ్మిదేళ్ల తెలంగాణ విజయంపై కేటీఆర్
- లండన్‌లో బ్రిడ్జ్ ఇండియా వీక్ 2025 సదస్సు

హైదరాబాద్,మే 30(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో.. పదేండ్లలో 8 వేలకు పైగా అనుమతులు, రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. దీంతో లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు వచ్చాయని కేటీఆర్ పేర్కొన్నారు. లండన్‌లో జరుగుతున్న బ్రిడ్జ్ ఇండియా వీక్ 2025 సదస్సులో బీఆర్ఎస్

మిగతా 2లో..

# కాళేశ్వరంపై మరోమారు కుట్రలు

- ఈటలతో హరీష్‌రావు రహస్య భేటీ
- కమిషన్ ముందు ఒక్కటే సమాధానం చెప్పాలని నిర్ణయం
- కేసీఆర్ ఆదేశాలతోనే ఈటలతో హరీష్ భేటీ
- ట్రంప్ ఒత్తిడితో పాక్‌తో యుద్ధం విరమించడం దారుణం
- పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఘాటు విమర్శలు

హైదరాబాద్,మే 30(ప్రజాజ్యోతి): కాళేశ్వరం కమిషన్ విషయంలో అంత ఒకటే సమాధానం చెప్పాలని హరీష్ రావు, ఈటెల రాజేందర్ అవగాహనకు వచ్చారని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు షామిర్ పేటలో రహస్యంగా కలిశారని అన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు ఒక ఫామ్ హౌస్ లో సీక్రెట్‌గా కలిశారని ఆరోపించారు. కేసీఆర్ చెప్పారు కాబట్టే హరీష్, ఈటల కలిశారన్నారు. కాళేశ్వరం కమిషన్ విషయంలో అంత ఒకటే సమాధానం చెప్పాలని మాట్లాడు కున్నార న్నారు. ఈ అంశంపై ఈటల రాజేందర్ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని వందసార్లు చెప్పామన్నారు.

మిగతా 12లో..



## 2.10 లక్షల మంది ఇందిరమ్మ లబ్దిదారులు

వివరాలు వెల్లడించిన మంత్రి పొంగులేటి

హైదరాబాద్,మే 30(ప్రజాజ్యోతి): ఇందిరమ్మ ఇళ్లకు ఇప్పటి వరకు 2.10లక్షల మంది లబ్ధిదారులు ఎంపికైనట్లు- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. వచ్చే నెల 10లోగా మిగతా లబ్ధిదారుల జాబితా సిద్ధమవుతుందన్నారు. పైలట్ ప్రాజెక్టులో 42వేల ఇళ్లు మంజూరు చేయగా.. 24వేలు ప్రారంభమయ్యా యని, సుమారు వంద ఇళ్లు గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. లబ్ధిదారుల జాబితాకు సంబంధించి

మిగతా 12లో..

## హైదరాబాద్‌లో మరో స్టాక్ మార్కెట్ మోసం

150 కోట్లు వసూలు చేసి బిచాణా ఎత్తివేత

హైదరాబాద్,మే 30(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లో మరో స్టాక్ మార్కెట్ మోసం వెలుగులోకి వచ్చింది. అధిక లాభాల ఆశ చూపి వందల మందిని బురిడీ కొట్టించింది ఓ సంస్థ. కస్టమర్లకు అధిక లాభాల ఆశ చూపి ఏకంగా 150 కోట్లు- కాజేసి

# సైన్యం సాహసాన్ని తక్కువ చేస్తారా!

- ఆపరేషన్ సిందూర్‌పై విమర్శలా?
- పివోకెను పాక్ అప్పగించింది కాంగ్రెస్ కాదా
- రేవంతక రాహుల్ విమర్శలు దేనికి సూచన
- పాక్‌కు మద్దుతగా మాట్లాడడం దుర్మార్గం
- కవిత వ్యవహారంతో బిజెపికి సంబంధం లేదు
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



న్యూఢిల్లీ,మే 30(ప్రజాజ్యోతి): భారత సైన్యం విజయాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సైన్యం విజయాన్ని దేశ మంతా పండుగ చేసుకుంటుంటే రేవంత్‌రెడ్డికి అది భాజపా కార్యక్రమంగా కనిపిస్తుందా అని మండిపడ్డారు. మన ఎంపీలు పార్టీలను పక్కన పెట్టి ప్రపచమంతా తిరుగుతున్నారు. 'ఆపరేషన్ సిందూర్' ఎందుకు చేయాల్సి వచ్చిందో ప్రపంచానికి చెబుతున్నారు

మిగతా 12లో..

# కవిత పంచాయితీలో బిజెపిని ఎందుకు లాగుతారు

- బిఆర్ఎస్‌ను విలీనం చేసుకునే ఖర్మా మాకు పట్టలేదు
- పదేళ్ల దోపిడీ చేసి.. ఉద్యమకారులను అన్యాయం చేశారు
- కాంగ్రెస్, టిడిపిలతో పొత్తు పెట్టుకున్న చరిత్ర వారిది
- దమ్ముంటే కవిత మీడియా ముందు నిజాలు వెళ్లగక్కాలి
- పాక్‌తో యుద్ధంపై రేవంత్ వ్యాఖ్యలు దుర్మార్గం
- మీడియా సమావేశంలో బిజెపి ఎంపి రఘునందన్ రావు



హైదరాబాద్,మే 30(ప్రజాజ్యోతి): కవిత తన పంచాయితీ విషయాన్ని తండ్రి, అన్న కెటిఆర్÷-లతో తేల్చుకోవాలని, మధ్యలో బిజెపిని ఎందుకు లాగుతోందని ఆ పార్టీ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు.

మిగతా 12లో..

# రాజకీయ కక్షతోనే కాళేశ్వర కమిషన్

కమిషన్ ముందు చర్చించే అంశాలపై కేసీఆర్ చర్చలు

హరీష్‌రావుతో సుదీర్ఘంగా చర్చించిన కేసీఆర్



గజ్వేల్,మే 30(ప్రజాజ్యోతి): కేవలం రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం విచారణ కమిషన్ ఏర్పాటు- చేసిందని కేసీఆర్ ఆరోపణలు చేశారు. జూన్ 5న కేసీఆర్, జూన్ 9న హరీష్ రావు కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణలో వినిపించాల్సిన వాదనలు, వివరణలపై చర్చలు జరిపారు. ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో

మిగతా 12లో..

# సంపాదకీయం

## తెలంగాణ గుండెపై గులాబీ కుంపటి !

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా తెలంగాణ ఎప్పుడూ ఇంతగా దోపిడీకి గురికాలేదు. ఉమ్మడి ఎపిని పాలించిన నేతలు ఎప్పుడూ ఇంతగా అడ్డంగా తెలంగాణను దోచుకోలేదు. అలాగే రాష్ట్రం అప్పులపాలు కాలేదు. ఒక్క కుటుంబం గుప్పిట్లోనే అధికారం ఉండిపోలేదు. ప్రజల ధనమానప్రాణాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణ కల్వకుంట్ల కుటుంబం చేతిలో దగాపడ్డది. దోపిడీకి గురయ్యింది. ఇది ముమ్మాటికీ నిజం. కళ్లకు కనిపిస్తున్న నిజం. తెలంగాణ కోసం రోడ్డున పడ్డ ఎందరో మోసపోయారు. ఓ కుటుంబ తెలంగాణను అప్పులపాటు చేసి, తమ బతుకుల బాగుచేసుకుని దర్జాగా వెలుగుతోంది. ఇంతగా డబ్బులు ఎక్కడివి. తెలంగాణను దోచుకున్నారని బిజెపి అంటోంది. కాంగ్రెస్ అంటోంది. కానీ దోపిడీని రుజువు చేసి ఆ కుటుంబ ఆస్తులను జప్తు చేసే కార్యక్రమం మాత్రం జరగడం లేదు. కాళేశ్వరం కెసిర్‌కు ఎటిఎం లాగా మారిందని ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షాలు పదేపదే ఆరోపించినా చర్యలు మాత్రం తీసుకోలేదు. అంటే రాజకీయ పార్టీలన్నీ ఒక్కటే. పరస్పరం దూషించు కుంటాయే తప్ప తప్పులు చేసిన వారిని దోషిగా నిలబెట్టలేరు. కెసిఆర్ కుటుంబం ఉద్యమకారులకు ద్రోహం చేసింది. ప్రాణాలు త్యాగం చేసిన కుటుంబాలను మోసం చేసింది. అప్పులు చేసి ప్రజలను కూడా దగా చేసింది. ఇంతగా తెలంగానను దోపిడీ చేసిన పార్టీ టిఆర్ఎస్, బిఆర్ఎస్ తప్ప మరోటి కాదు. ఇప్పుడు ఆ పార్టీలో అధికారం కోసం లేదా పెత్తనం కోసం జరుగుతున్న పోరాటమే కవిత తిరుగుబాటు తప్ప మరోటి కాదు. ఇది ఏమాత్రం ప్రజలకు సంబంధం లేనిది. ఇకపోతే సొంత ఇల్లునే చక్కబెట్టుకోలేని కెసిఆర్ గత పదేళ్లుగా తెలంగాణను ఎలా పాలించారో తెలుసు కోవచ్చు. ఆయన ఓ అసమర్థ నేత అని అప్పుడూ.. ఇప్పుడూ రుజువు అవుతోంది. సిఎంగా కెసిఆర్ ప్రజలను ఎందుకు కలవాలని, తండ్రిని ఇంట్లోనే మూలన కూర్చుండబెట్టిన కెటిఆర్ పెత్తనం చేసేందుకు చేసిన ప్రయత్నాలే ఇప్పుడు పంచాయితీకి కారణమని భావించాలి. కెసిఆర్ నాయకత్వాన్ని కెటిఆర్ గుప్పిట్లో పెట్టుకున్న కారణంగానే సహించలేక సోదరి కవిత తిరుగబాటు ప్రకటించింది. ఇక్కడ తనకూ కొంత పెత్తనం దక్కక పోవడంతో పాటు, ఉమ్మడి ఆస్తుల విషయంలోనూ పంచాయితీ ఉన్నట్లుగా కనిపిస్తోంది. ఎన్నికల్లో అధికారం కోల్పోయాక అసెంబ్లీకి రాకుండా, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకుండా కెసిఆర్ చేసిన తప్పిదం వల్ల కెటిఆర్ చెలరేగి పోతున్నారు. ఇప్పుడు ఆయన కెసిఆర్ నాయకత్వాన్ని సవాల్ చేసే విధంగా తనకు అనుకూలంగా కోటరీని మలచుకున్నారు. పార్టీని తన గుప్పిట్లో పెట్టుకున్నారు. హరీష్ రావును దూరం పెట్టారు. ఇదో రకంగా కెసిఆర్ అసమర్థతకు నిదర్శనంగా చూడాలి. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేసే కుట్ర జరుగుతోందని కవిత ఇప్పుడు చెప్పడం కాదు..ఎప్పుడో జరిగింది. బిఆర్ఎస్ కోసమే ఎంపి ఎన్నికల్లో సైలెంట్ అయ్యారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేదు. కేసుల భయంతోనే ఇదంతా చేస్తున్నారని ప్రజలు ఎప్పుడో గమనించారు. లిక్కర్ కేసులో అడ్డంగా బుక్కయిన కవిత ఇప్పుడు నీతులు మాట్లాడితే ప్రజలు నమ్మరు. ఈ కుటుంబంలో అందరూ అవినీతిపరులే అనడానికి ఎలాంటి సందేహం అక్కర్లేదు. తమ కులం వారికే పదవులు కట్టబెట్టడం, తెలంగాణతో సంబంధం లేని వారికి అధికారాలు కట్టబెట్టడం,కాంట్రాక్టులు కట్టబెట్టడం, తెలంగాణ పోరాటం చేసిన వారిని దూరం పెట్టడం అన్నీ ఓ క్రమపద్ధతిలో తమ దోపిడీకి అనుకూలంగా తీసుకున్న నిర్ణయాలే అని చెప్పకతప్పదు. జయశంకర్ సార్ నుంచి కోదండరామ్ సార్ వరకు అందరూ దగాపడ్డవారే. ఎందుకంటే బిఆర్ఎస్ అన్నది కేవలం ముగ్గురు వ్యక్తుల ఆధిపత్యంలో నడిచింది. కెసిఆర్, కెటిఆర్, కవితలే దానికి బాస్‌లు. మిగీ ఎవరున్నా వారంతా పైకి కనిపించే డమ్మీలే. తనకు, కేసీఆర్ మధ్య దూరం పెంచే కుట్ర జరుగుతోందని కవిత అంటున్నారు. తనను దూరం చేస్తే ఎవరికి లాభమో అందరికీ తెలుసునని, కావాలనే తనను ఎంపీ ఎన్నికల్లో ఓడించారని కూడా కవిత భగ్గుమన్నారు. ప్రజలను వెన్నుపోటు పొడిచిన వారికి కటుఉంబంలో కూడా వెన్నుపోట్లు పొడవడానికి వెరవరని కవిత వ్యాఖ్యలే చెబుతున్నాయి. తెలంగాణను అడ్డంగా నిలువునా దోచుకున్న తరవాత ఇప్పుడు కవిత సామాజిక తెలంగాణ సాధన కోసం తాను పోరాడుతానని అంటే నమ్మడానికి తెలగాణ ప్రజలు సిద్దంగా లేరని గుర్తించడం మంచిది. దోచుకుంది చాలు. ఇక సొంత రాజకీయాలు తేల్చుకుని తెలంగాణను ప్రశాంతంగా బతకనీయాలి. ఎందుకంటే కెసిఆర్ కుటుంబం చేసిన అప్పుల కారణంగా తెలంగాణ వందేళ్లు వెనక్కి పోయింది. బంగారు తెలంగాణ అంటూ కెసిఆర్ తన కుటుంబాన్ని 24 క్యారట్ల గోల్డ్‌గా మార్చుకున్నారు. ఈ క్రమంలో తాజా ఎపిసోడ్ అన్నది కేవలం అధికారం కోసం రాజకుటుంబంలోజరిగే పోరాటం లాంటిదే. సొంత కుటుంబ సభ్యులు ఒకరి గొంతు ఒకరు కోసుకుంటున్నారని చెప్పక తప్పదు. అధికారంలోకి వచ్చేందుకే ఇలాంటి కుతంత్రాలకు వారు తెగగబడతారని కూడా అనుకోవాలి. ఉద్యమకారుల గొంతులను కొడుకు, బిడ్డలు కోశారు. అందులో కవిత పాత్ర కూడా ఉంది. ఎంతో మంది రాజకీయ జీవితాలతో ఆడుకున్న కుటుంబం వాళ్లది. సొంత కుటుంబాన్ని మేనేజ్ చేసుకోలేని వ్యక్తి కెసిఆర్. అలాంటి కెసిఆర్ తెలంగాణను మళ్ళీ ఎలా పాలిస్తారని ప్రశ్నించుకోవాల్సిన సమయమిది. కేసీఆర్ చేతుల్లో రాష్ట్రం ఉంటే తెలంగాణ నాశనం అవుతుందని రుజువు అయ్యింది. కాళేశ్వరం లాంటి పనికి రాని ప్రాజెక్టులు కట్టి.. అప్పులు తెచ్చి ప్రజలపై భారం మోపారు. అధికారం లేకపోతే ఒక్క నిముషం కూడా ఉండలేని కుటుంబం అని.. తేల్చేసారు. సొంత కుటుంబం సభ్యులు ఒకరి గొంతు ఒకరు కోసుకోవడానికి వెనకాడరని కవిత రుజువు చేశారు. అందుకే కవిత ఎపిసోడ్‌తో ప్రజలకు ఎలాంటి సంబంధం లేదన్నది నూటికినూరుపాళ్లు నిజం. టీఆర్ఎస్ పెట్టడానికి, అధికారంలోకి రావడానికి కృషి చేసిన వేలమంది గొంతులు తడిగుడ్డతో కోసిన చరిత్ర కల్వకుంట్ల కుటుంబానిది. అధికారం కోసం మాత్రమే వీరు రాజకీయం చేస్తున్నారు.కేసీఆర్‌ను మరోసారి అధికారంలో కూర్చోబెట్టడానికి ప్రజలు సిద్ధంగా లేరని తేలింది. కాంగ్రెస్ విఫలం అయితే...ప్రజలు మరో ప్రత్యామ్నాయం చూసుకుంటారే తప్ప కెసిఆర్‌ను, ఆయన కుటుబాన్ని మాత్రం ఇక నమ్మరు.

# బీఆర్ఎస్ హయాంలో వెల్లువలా పెట్టుబడులు

మొదటిపేజీ తరువాయి..

వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని ప్రధాన ఉపన్యాసం ఇచ్చారు. సదస్సులో.. 'స్థిరమైన వృద్ధితో ప్రపంచ ఆర్థిక రంగాన్ని నడిపించడం లో తెలంగాణ ఎందుకు ముఖ్య' అనే అంశంపై కేటీఆర్ ప్రధాన ఉపన్యాసం ఇచ్చారు.ఈ సదస్సులో వివిధ దేశాల రాజకీయ నాయకులు, ప్రభావశీల వ్యక్తులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో 9 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కేంద్రంగా సాగిన పాలన, ఆలోచనలు అద్భుత ఆవిష్కరణలుగా మారిన విధానంతో పాటు– తెలంగాణ విజయ ప్రస్థానాన్ని కేటీఆర్ తన ప్రధానోపనాస్యంలో వివరించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్‌లో టాప్ 5 మల్టీనేషనల్ కంపెనీల అతిపెద్ద క్యాంపస్‌లు నెలకొల్పాయి. టీఎస్ ఐపాస్‌తో సెల్ఫ్ సర్టిఫికేషన్ విధానం ప్రవేశపెట్టాం. కేసీఆర్ తీసుకొచ్చిన టీ–ఎస్ ఐపాస్‌తో పెట్టు–బడులను భారీగా ఆకర్షించింది. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఇలాంటి విప్లవాత్మక విధానం లేదు. పదేండ్లలో 8 వేలకు పైగా అనుమతులు, రూ. 3.5 లక్షల కోట్ల పెట్టు–బడులు వచ్చాయి. తెలంగాణకు ఐటీ– కంపెనీలు తీసుకువచ్చి 10 లక్షల మంది స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాము. మినిమమ్ గవర్నమెంట్.. మ్యాగ్జిమమ్ గవర్నెన్స్ మా విధానం. తెలంగాణలో పెట్టు–బడులు పెట్టండి. తెలంగాణలో ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించామని కేటీఆర్ గుర్తు చేశారు.దృఢ నాయకత్వం, ప్రజల జీవితాలను మర్చాలన్న చిత్తశుద్ధి ఉంటే అద్భుతమైన ప్రగతి సాధ్యమని తెలంగాణ రాష్ట్రం నిరూపించిందని అన్నారు. తొమ్మిదేళ్ల భారాస పాలనలో తెలంగాణ సాధించిన విజయాలు దేశానికే కాదు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. సంపద సృష్టించడంతో పాటు– సమాజంలోని అట్టడుగు వర్గాలకు సమానంగా పంచడమే తమ హయాంలో తెలంగాణను దేశంలోనే ప్రత్యేకంగా నిలిపిందని వివరించారు. భారాస హయాంలో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో విప్లవాత్మక పంథాను అనుసరించి వివిధ రంగాల్లో తీసుకొచ్చిన మార్పులు, విధానాలపై తన అనుభవాలు, ఆలోచనలను పంచుకున్నారు. కేసీఆర్ నాయకత్వంలోని భారాస ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి మధ్య అద్భుత సమతుల్యత సాధించిందన్నారు. తమ హయాంలో పాలనను ప్రజలకు చేరువ చేయడంతో పాటు– ప్రభుత్వ జోక్యాన్ని తగ్గించి వ్యక్తుల కంటే విధానాలకే ప్రాధాన్యత ఇచ్చామన్నారు. విప్లవాత్మక మార్పులను ఆహ్వానించడంతో పాటు– నిర్ణయాధికారాన్ని వికేంద్రీకరించడమే తెలంగాణను మిగతా రాష్ట్రాల కంటే ప్రత్యేకంగా మార్చిందని తెలిపారు. ఇంజనీరింగ్ అద్భుతంగా చెప్పుకొనే చైనాలోని త్రీ గోర్జెస్ డ్యామ్‌కు సరిసమానమైన ప్రాజెక్టు తెలంగాణలోని కాళేశ్వరం అని వివరించారు. ప్రతి సీజన్‌కు 45 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తున్నామని... అన్ని రకాల అనుమతులను తీసుకొని, నిర్వాసితులకు సరైన పరిహారం ఇచ్చి కేవలం మూడేళ్లలోనే ప్రాజెక్టును పూర్తి చేసి దేశం మొత్తం నివ్వెరపోయేలా చేశామని పేర్కొన్నారు.

# పాలకుల మొసలి కన్నీరు

మొదటిపేజీ తరువాయి..

విషయంలో కేంద్ర ప్రభుత్వం అన్నదాతలకు మళ్లీ అన్యాయం చేసింది. ఉత్పత్తి వ్యయంతో సంబంధం లేకుండా బుధవారం 14 ఖరీఫ్ పంటలకు కనీస



మద్దతు ధరలు ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిపాదనలను, రైతు సంఘాల విజ్ఞప్తులను బుట్టదాఖలు చేసి, కంటితుడుపు తతంగంగా ధరల నిర్ణయం చేసింది. రైతులను ఆదుకోవడంలో తమ ప్రభుత్వం అద్భుతంగా పనిచేస్తుందని స్వీయభజన చేసుకునే బిజెపి దగాకోరుతనానికి కనీస మద్దతులో కొరవడ్డ చిత్తశుద్ధే ఒక ఉదాహరణ. ఏటేటా పెరుగుతున్న పెట్టు–బడికి, మద్దతు ధరకీ లంగరు అందక తీవ్ర నష్టాల్లో కూరుకుపోతున్న రైతాంగం దాదాపు నాలుగు దశాబ్దాలుగా రక్షణ కోసం గావుకేక వేస్తోంది. 1995 – 2022 మధ్య దేశంలో 3 లక్షల 96 వేల 438 మంది రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారని ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి. వ్యవసాయం బతుకు భరోసా ఇవ్వక ప్రతిరోజూ దేశంలో 33 మంది అన్నదాతలు ప్రాణాలు తీసుకుంటున్నట్టు లెక్కలు చెబుతున్నాయి. రైతు కన్నీరు కార్చిన చోట అభివృద్ధికి, ఆధునికతకీ అర్థమే లేదని సామాజికవేత్తలు తరచూ ఉటంకిస్తారు. మరి ఏటా ఇంతమంది రైతుల ఉసురు తీసుకుంటున్నా పాలకులు సీరియస్‌గా ఆలోచించడం లేదు. కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణ పథకాన్ని కొనసాగించటం గురించి గొప్పగా చెబుతూనే– దీనివల్ల ఖజానాపై రూ.15 వేల 640 కోట్ల భారం పడుతుందని కేంద్రమంత్రి అశ్వనీ వైష్ణవ్ వాపోయారు. కొన్ని లక్షల కోట్ల వ్యయప్రయాసలను నిత్యం మోస్తున్న రైతులకు అందించే రుణ సహాయాన్ని 'భారం'గా భావించటం లోనే ఈ పాలకుల మొసలి కన్నీరు బయటపడుతుంది. కేంద్ర ప్రభుత్వం అరకొరగా అందిస్తున్న రూ.6 వేల పిఎం కిసాన్‌లో నమోదైన రైతుల సంఖ్య 9 కోట్ల 70 లక్షలు మాత్రమే! కార్పొరేట్లకు ఏటా లక్షల కోట్ల లబ్ధి చేకూర్చే మోడీ ప్రభుత్వం ఈపాటి సహాయానికే గొప్పలు చెప్పుకోవడం సరికాదు

# ఉగ్రమూకను మట్టిలో కలిపేశాం



మొదటిపేజీ తరువాయి..

ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్ గజగజలాడిందని.. దెబ్బతో పాకిస్థాన్ కాళ్ల బేరానికి వచ్చి కాల్పుల విరమణకు విజ్ఞప్తి చేసిందని వెల్లడించారు. ఈ సందర్భంగా భారత సైన్యం పనితీరుపై ప్రధాని ప్రశంసలు కురిపించారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు. స్వదేశీ ఆయుధ సామర్థం, మేకిన్ ఇండియా శక్తిని ఇది ప్రపంచానికి చూపించింది. పాకిస్థాన్‌లో వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉగ్రస్థావరాలను నాశనం చేశాం. భారత ఆయుధాలు, క్షిపణి వ్యవస్థలు పాక్ తదితరులు పాల్గొన్నారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేస్తామని బిహార్ పర్యటన సందర్భంగా గతంలో తానిచ్చిన హామీ నేరవేర్చానని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ప్రతిదాడి చేసి ప్రతీకారం తీర్చుకున్నామని అన్నారు. భారత్ మహిళల సిందూరం శక్తి ఎలా ఉంటుందో పాకిస్థాన్ చూసిందని ప్రధాని మోదీ అన్నారు. పాకిస్థాన్ ఆర్మీ తమకు రక్షణగా ఉందని ఉగ్రవాదులు భావిస్తున్నారని, వారికి సైతం భారత్ దెబ్బ ఎలా ఉంటు–ందో రుచి చూపించామని ఎద్దేవా చేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా



భూభాగంలోకి చొచ్చుకెళ్లి శత్రువులను గడగడలాడించాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కాన్పుర్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ఆయన.. అమేథీలోని ఏకే203 రైఫిల్ ఉత్పత్తి ప్రారంభమైందన్నారు. భారత సైన్యం దాడులకు దిగివచ్చిన పాకిస్థాన్.. యుద్ధాన్ని ముగించాలంటూ వేడుకుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అణ్వాయుధ బెదిరింపులకు భారత్ బయపడదని, దాని ఆధారంగా నిర్ణయాలు తీసుకోదన్నారు. పాకిస్థాన్ కుట్రలు, కుతంత్రాలు ఇక పనిచేయవని స్పష్టం చేశారు. ప్రతి ఉగ్రదాడికి తగిన సమాధానం చెప్పడమే భారత్ సిద్ధాంతమన్నారు. అందుకు సమయం, అనుసరించే విధానాన్ని సాయుధ బలగాలే నిర్ణయిస్తాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఉగ్రదాడులపై భారత్ ఎప్పుడూ తీవ్రంగా స్పందిస్తుందని.. సైన్యం సమయం, ప్రణాళికలు వేసుకుని దాడి చేస్తుందని చెప్పుకొచ్చారు. ఇక అణు బెదిరింపులకు భారత్ ఎప్పుడూ భయపడదని తెలిపారు. స్వచ్ఛమైన కాన్పూర్ శైలిలో చెప్పాలంటే.. శత్రువు ఎక్కడున్నా వాళ్ల అంతు చూస్తామని మోదీ హెచ్చరించారు. కేవలం స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఆయుధాలనే ఆపరేషన్ సిందూర్‌లో ఉపయోగించినట్లు– చెప్పారు. ప్రపంచమంతా మేక్ ఇన్ ఇండియా శక్తిని.. మన దేశీ ఆయుధాలను చూసిందన్నారు. ఇక మన బ్రహ్మోస్ క్షిపణులు శత్రు భూభాగంలోకి ప్రవేశించి లక్ష్యాలను గుర్తించి విధ్వంసం సృష్టించిందని వెల్లడించారు. రక్షణ రంగంలోని పెద్ద కంపెనీలన్నీ ఉత్తరప్రదేశ్‌లోనే ఉన్నాయని.. అమేథీకి సమీపంలోనే ఏకే–203 రైఫిల్ ఉత్పత్తి ప్రారంభమైందని చెప్పారు. బ్రహ్మోస్ కొత్త చిరునామా ఉత్తరప్రదేశనని మోదీ ప్రకటించారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్ర దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో భారత ప్రభుత్వం.. పాకిస్థాన్‌పై కఠిన నిర్ణయాలు తీసుకుంది. సింధు జలాలు నిలిపేసింది. వీసాలను రద్దు చేసింది. అలాగే అటారీ సరిహద్దు నిలిపేసింది. ఇక మే 7న పాకిస్థాన్‌పై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. దాదాపు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. అంతేకాకుండా పాకిస్థాన్ వైమానిక స్థావరాలు దెబ్బతిన్నాయి. ఈ కార్యక్రమంలో సిఎం యోగి ఆదిత్యానాథ్ ప్రధాని మోదీ బిహార్ రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం ఆయన కరకట్‌లో నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. శ్రీరాముడు ఒక్కసారి మాట ఇచ్చారంటే.. దానికి కట్టుబడి ఉంటారన్నారు. అదే విధానాన్ని తామూ అనుసరిస్తున్నట్లు తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి జరిగిన రెండో రోజు అంటే మే 24వ తేదీన బిహార్‌లో ప్రధాని మోదీ పర్యటించారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేస్తామంటూ బిహార్‌లోని మధుబన్‌లో నిర్వహించిన ర్యాలీలో ప్రకటించారు. నాడు ఇచ్చిన మాటకు కట్టు–బడి పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ వాగ్దానం చేసిన 35 రోజులకు మళ్లీ తాను బిహార్‌కు వచ్చానని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు. అంతేకాదు.. పాకిస్థాన్‌ను మోకాళ్లపై నిలబెట్టామని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఇది నయా భారత్ శక్తి అంటూ ఆయన అభివర్ణించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌కు భారత్ శక్తి బాగా అర్థమైందన్నారు. అయితే ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ జరుపుతున్న పోరు ఆగలేదని స్పష్టం చేశారు.

మరోసారి ఈ తరహా దాడి జరిగితే మాత్రం పాము తలను నాశనం చేస్తామని ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌ను ప్రధాని మోదీ పరోక్షంగా హెచ్చరించారు. మరికొన్ని నెలల్లో బిహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో వరుసగా మరోసారి అధికారం చేజిక్కించుకోవాలని ఎన్డీయే కూటమి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ప్రస్తుతం బిహార్‌లో ఎన్డీయే కూటమి అధికారంలో ఉన్న సంగతి తెలిసిందే. జేడీయూ అధినేత నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 80 స్థానాలను గెలుచుకుని అతి పెద్ద పార్టీగా అవతరించింది. ఇవే ఎన్నికల్లో జేడీయూ 45 స్థానాలకు కైవసం చేసుకుంది. మిత్ర ధర్మంలో భాగంగా సీఎం పదవి నితీశ్ కుమార్ చేపట్టారు. అదీకాక.. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 29 స్థానాలను ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు గెలుచుకున్న విషయం విదితమే.

## పాక్ ఎజెండాను మోస్తున్న కాంగ్రెస్

హైదరాబాద్,మే 30(ప్రజాజ్యోతి):రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ ఇమేజ్ ను డ్యామేజ్ చేసేందుకు కాంగ్రెస్ విదేశీ అజెండాను మోస్తుందని విమర్శించారు. సీఎం శిఖండి రాజకీయాలు చేస్తున్నారని.. ఆపరేషన్ సిందూర్ ఆగిపోలేదని తెలిపారు. ఉగ్రవాదాన్ని అంతమొందించేంత వరకు కొనసాగుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అజ్ఞానంతో అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని.. దేశ భద్రత పై సీఎం చేసిన వ్యాఖ్యలు దేశద్రోహ చర్యతో సమానమని సంచలన వ్యాఖ్యలు చేశారు. మోడీకి దేశప్రజలంతా అండగా నిలబడి తిరంగా ర్యాలీలు చేస్తున్నారని.. కాంగ్రెస్ నేతలు జైహింద్ ర్యాలీల పేరుతో పాకిస్థాన్ పాట పాడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ దివాళాకోరు రాజకీయాలు చేస్తుందని.. దేశభద్రత, విదేశాంగ వ్యవహారాలను కాంగ్రెస్ రాజకీయం చేయడం సిగ్గుచేటని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి తెలిపారు. పాకిస్థాన్ కాల్పుల విరమణ అంటూ కాళ్ల బేరానికి వచ్చిందని గుర్తు చేశారు. వాస్తవాలు తెలియకుండా కాంగ్రెస్ నేతలు తప్పుడు కూతలు కూస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతల తీరు చూస్తుంటే.. భారత జాతీయ కాంగ్రెస్‌ను.. కాస్తా పాకిస్థాన్ జాతీయ కాంగ్రెస్‌గా మార్చుకున్నట్లు– ఉన్నారని తీవ్రంగా విమర్శించారు. హస్తం పార్టీది ఎప్పుడూ పాకిస్థాన్ అనుకూల విధానమే అని.. తొలి ప్రధాని నెహ్రూ నుంచి కాంగ్రెస్ ది హిందూ వ్యతిరేక విధానమే అని ఆరోపించారు. పాకిస్థానుతో యుద్ధం చేసిన ఇందిరాగాంధీ పీఓకే– పాక్ ఆక్రమిత కశ్మీరును ఎందుకు స్వాధీనం చేసుకోలేదని ప్రశ్నించారు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని అణచివేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ చేసిన చారిత్రక తప్పిదాలను ప్రధాని మోడీ సరిదిద్దుతున్నారన్నారు. కశ్మీరు విషయంలో అమెరికా జోక్యం చేసుకుందని కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని... యుద్ధాన్ని ఆపమని పాకిస్థాన్ ప్రాథేయపడిందన్నారు. ఉగ్రవాదాన్నీ అంతమొందించేంత వరకు ఆపరేషన్ సింధూర్ కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## వేగంగా విస్తరిస్తున్న కరోనా!

మొదటిపేజీ తరువాయి..

104 మంది సోకినట్లు సమాచారం. గురుగ్రామ్‌లో శుక్రవారం ముగ్గురు కొత్త రోగులను గుర్తించారు. గత 10 రోజుల్లో నగరంలో 16 మందికి కరోనా సోకింది. సోమవారం సెక్టార్–53, సెక్టార్–24, సెక్టార్–83కు చెందినవారికి కరోనా నిర్ధారణ అయింది. ఢిల్లీలో కరోనా గురించి ముఖ్యమంత్రి రేఖ గుప్తా మాట్లాడుతూ.. ఢిల్లీలోని ఆసుపత్రిలో 19 మంది కోవిడ్ రోగులు చేరారని చెప్పారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఢిల్లీ ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని, ఆసుపత్రులు సిద్ధంగా ఉన్నాయని ముఖ్యమంత్రి లోక్ నాయక్ జైప్రకాష్ ఆసుపత్రిలో అన్నారు.అయితే కోవిడ్ 19 ఇంకా ప్రజలు ఆందోళన చెందాల్సిన దశకు చేరుకోలేదు. ప్రభుత్వం ప్రతి పరిస్థితికి సిద్ధంగా ఉంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. గత వారం 24 మంది రోగులు నయమయ్యారని అధికారులు తెలిపారు. ఆసుపత్రులకు పడకలు, మందులు, ఆక్సిజన్ లభ్యతను నిర్ధారించుకోవాలని ప్రభుత్వం కోరింది.ఢిల్లీకి ఆనుకొని ఉన్న నోయిడాలో కూడా కరోనా వ్యాప్తి చెందడం ప్రారంభించింది. ఇక్కడ యాక్టివ్ రోగుల సంఖ్య 19కి చేరుకుంది. ఇందులో 11 మంది మహిళలు, 8 మంది పురుషులు ఉన్నారు. ఆరోగ్య శాఖ కాంటాక్ట్ ట్రేసింగ్, ప్రయాణ చరిత్రను దర్యాప్తు చేయడంలో నిమగ్నమై ఉంది. మాస్కులు, శానిటైజర్లు వాడాలని వైద్యులు చెబుతున్నారు. రద్దీగా ఉండే చికిత్సా కేంద్రాలకు వెళ్లడం మానుకోండి.

## ఒకే విడతలో నీట్ ప్రవేశ పరీక్ష

మొదటిపేజీ తరువాయి..

ఆదేశాలు ఇచ్చింది. ఈ ప్రవేశ పరీక్షను జూన్ 15న రెండు విడతల్లో నిర్వహించి, జులై 15 న ఫలితాలు విడుదల చేస్తామని నేషనల్ ఎగ్జామినేషన్ బోర్డు ( ఎన్‌ఈబీ) ప్రకటించిన నేపథ్యంలో ఈ ఆదేశాలు వచ్చాయి. పరీక్షను రెండు విడతల్లో నిర్వహించడం వల్ల ప్రశ్నల క్లిష్టత స్థాయి మారి కొందరు విద్యార్థులు నష్టపోయే అవకాశం ఉందని ఎన్‌ఈబీ నిర్ణయంపై ఆందోళన వ్యక్తమైంది.

అందుకే దానిని ఒకే విడతలో నిర్వహించేలా బోర్డ్‌ను ఆదేశించాలని కోరుతూ సుప్రీం లో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వాటిపై విచారణ జరిపిన కోర్టు ఈ ఆదేశాలు ఇచ్చింది. అయితే ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహణ కోసం కేంద్రాలు ,సమయం సరిపోదంటూ ఎన్‌ఈబీ వినిపించిన వాదనను సుప్రీం తోసిపుచ్చింది. జూన్ 15న పరీక్ష నిర్వహణ కోసం ఏర్పాట్లు– చేసేందుకు తగిన సమయం ఉందని వ్యాఖ్యానించింది. నీట్ పీజీ అనేది భారతదేశంలో వైద్య విద్యలో ఎండీ, ఎంఎస్, పీజీ డిప్లొమా కోర్సుల్లో చేరడానికి నిర్వహించే ఒక ముఖ్యమైన ప్రవేశ పరీక్ష. ఈ పరీక్ష ద్వారా దేశవ్యాప్తంగా అనేక వైద్య కళాశాలల్లో పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్లను భర్తీ చేస్తారు. ఈ పరీక్షను ఎన్‌బీఈ నిర్వహిస్తుంది. దీని ఫలితాల ఆధారంగా విద్యార్థులకు ర్యాంకులు, సీట్లు కేటాయించబడతాయి. ఈ ఏడాది, నీట్ పీజీ 2025 పరీక్షను జూన్ 15న నిర్వహించి, జులై 15న ఫలితాలు ప్రకటించాలని ఎన్‌బీఈ ప్రకటించింది..గతంలో నీట్ పీజీ 2024 పరీక్షను రెండు షిఫ్ట్‌లలో నిర్వహించారు. ఈ రెండు షిఫ్ట్‌లలో వేర్వేరు ప్రశ్నపత్రాలు ఉండడం వల్ల, ఒక షిఫ్ట్‌లోని ప్రశ్నలు సులభంగా, మరొక షిఫ్ట్‌లోని ప్రశ్నలు కఠినంగా ఉన్నాయని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విభిన్న కఠినత స్థాయిలను సమతుల్యం చేయడానికి ఎన్‌బీఈ నార్మలైజేషన్ పద్ధతిని ఉపయోగించింది. అయినప్పటికీ, ఈ నార్మలైజేషన్ ప్రక్రియ పారదర్శకత లేకపోవడం, స్కోర్లలో అసమానతలు రావడం వంటి సమస్యలు తలెత్తాయి. ఈ కారణంగా, చాలా మంది విద్యార్థులు తమ ర్యాంకులు ఊహించిన దానికంటే తక్కువగా వచ్చాయని ఫిర్యాదు చేశారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని, నీట్ పీజీ 2025ను కూడా రెండు షిఫ్ట్‌లలో నిర్వహించాలన్న ఎన్‌బీఈ నిర్ణయాన్ని విద్యార్థులు, వైద్య సంఘాలు వ్యతిరేకించాయి%ౌ%కంప్యూటర్ ఆధారిత విధానంలో పరీక్ష నిర్వహించనున్న %చీదీజు%, ఫలితాలను జూలై 15లోపు విడుదల చేయనున్నట్లు తెలిపింది.

## హైదరాబాద్‌లో మరో స్టాక్ మార్కెట్ మోసం

మొదటిపేజీ తరువాయి..

రాత్రికి రాత్రే బోర్డు తిప్పేసింది. కుత్బుల్లాపూర్ పరిధిలోని జీడిమెట్ల, చింతల్ లో ఈ ఘరానా మోసం బయటపడింది. పెంగ్విన్ సెక్యూరిటీ- అనే సంస్థ పేరిట బాండ్ ల రూపంలో కస్టమర్లను మోసం చేసింది. ఇన్వెస్ట్ చేసిన రూపాయలకు అధిక వడ్డీతో ఇస్తామని ఆశ చూపించి 1500మంది కస్టమర్ల నుంచి దాదాపు రూ. 150 కోట్లు కొల్లగొట్టిరాత్రికి రాత్రే బిచానా ఎత్తేశారు కంపెనీ నిర్వాహకులు. మోసపోయామని గ్రహించిన బాధితులు కుత్బుల్లాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు - కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 30, (ప్రజాజ్యోతి) :** జిల్లాలో నకిలీ విత్తనాలు, ఎరువులు, మందుల విక్రయాలు జరిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న అరుణ్ ఏజెన్సీ ఫర్టిలైజర్ దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణంలోని విత్తనాలు, పురుగుమందుల ప్యాకింగ్, లేబుళ్లు, అమ్మకాల రిజిస్టర్లు, నిల్వల వివరాలు కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, నకిలీ విత్తనాల కారణంగా రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిషేధించిన మందులు విక్రయిస్తే చర్యలు తప్పవని, నిబంధనల్ని అతిక్రమించిన వారి మీద చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. అధికారులు రెగ్యులర్‌గా దుకాణాలపై తనిఖీలు నిర్వహించాలని సూచించారు. నకిలీ విత్తనాల సరఫరా, అమ్మకాలపై కఠినంగా చర్యలు తీసుకుని రైతుల ప్రయోజనాలను కాపాడాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ తనిఖీలో వ్యవసాయ అధికారి రాజశేఖర్, తహసిల్దార్ రాజు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# కలెక్టర్ కార్యాలయం ముందు ఉపాధి హామీ కార్మికుల ధర్నా




**కొమురం భీం జిల్లా ప్రతినిధి మే 30 ప్రజాజ్యోతి :** కొమురం భీం జిల్లా కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పిలుపులో భాగంగా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా సందర్భంగా వ్యవసాయ) కార్మిక సంఘం నాయకుడు ముంజం ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఉపాధి కూలీలకు కనీస సదుపాయాలు కల్పించాలని బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలని, పని దినాలు కూలీ పెంచాలని జాబ్ కార్డు లేనివారికి జాబ్ కార్డు ఇవ్వాలని సమ్మర్ అలవెన్సులు ఉపాధి హామీ పనిముట్లు కొత్త గ్రామపంచాయతీలలో ఎఫ్ ఏ లు ఖాళీలు ఏర్పడిన గ్రామాలలో సీనియర్ మేట్లగా పని చేస్తున్న వారిని ఫీల్డ్ అసిస్టెంట్ గా తీసుకోవాలని డిమాండ్లు చేయడం జరిగింది ధర్నా చేస్తున్న ఉపాధి కార్మికుల దగ్గరికి డిఆర్డిఓ పిడి దత్తరావు వచ్చి వినపత్రం తీసుకోవడం జరిగింది అనంతరం మాట్లాడుతూ ఎక్కడ సమస్య ఉన్న మేము వెంటనే పరిష్కరిస్తామని మా కింది స్థాయి అధికారులు పైన ఇప్పటికే మెమోల జారీ చేశామని నిర్లక్ష్యం చేసే వారి పైన కఠిన చర్యలు కూడా తీసుకుంటామని మీకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది అనంతరం అదనపు కలెక్టర్ కి వినతి పత్రం ఉపాధి కూలీలు ఇవ్వడం జరిగింది అదనపు కలెక్టర్ మీ న్యాయమైన డిమాండ్స్ ని పై అధికారుల దృష్టి తీసుకెళ్తామని ఎలాంటి సమస్యలు రాకుండా చెల్లించే ప్రయత్నాలు చేస్తామని తెలిపారు కార్యక్రమంలో కెవిపియస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ డి వై ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షకార్యదర్శి టికానంద్,కార్తీక్, టి ఏ జి ఎస్ జిల్లా కార్యదర్శి అశోక్,జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్,బక్కన్న,నాయకులు తిరుపతి,శ్రీకాంత్,స్రవంతి ఉపాధి హామీ సీనియర్ మెట్లు.రాజ్ కుమార్,శ్రీరామ్ సందీప్ శంకర్ కార్మికులు లక్ష్మీ ,గంగు బాయి మోహన్ బద్దజీ వసంత తదితరులు పాల్గొన్నారు

# మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం

- అతడే చట్ల ఉమేష్ - మేకల కాపరి మేకను కాపాడే ప్రయత్నంలో బావిలో చిక్కుకొని
- ప్రమాద విషయం తెలుసుకొని - అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి
-వ్యక్తిని కాపాడుటలో తన వంతుగా శాయ శక్తుల కృషి - వ్యక్తిని సురక్షితంగా బయటకి
- ఆయన సేవను కొనియాడిన జనాలు - అన్నింట ముందు అందర్నీ ఆదుకునే ఆపద్బాంధవుడు
- చట్ల ఉమేష్ కు కృతజ్ఞతలు తెలిపిన బాధిత వ్యక్తి
- శభాష్ చట్ల ఉమేష్ నీ సేవలు మరువలేనివి - బోథ్ పట్టణవాసులు




**బోథ్, మే 30 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ వెనకాల గల పంట చేనులో 60 ఫీట్ల లోతులో పురాతన బావి ఉంది. ఈ క్రమంలోనే అదే మండల కేంద్రానికి చెందిన రాథోడ్ మారుతి అనే వ్యక్తి కటికే రాముకు చెందిన మేకలను తోలే పనిలో ఉన్నాడు. మేకల కాపరిగా అతని వద్ద పనిచేస్తున్నాడు. ఇదే క్రమంలో ఎప్పటి మాదిరిగానే ప్రతిరోజు మేకలను మేపడానికి స్టేషన్ వెనకాల ఉన్న పంట పొలాలలోకి తీసుకెళ్లాడు. అనుకోకుండా అందులోని ఒక మేక బావిలో పడిపోయి ఉండడాన్ని గమనించాడు. దీంతో తన వెంట ఉన్న సహచరుని సహాయంతో తాడుతో బావిలోకి దిగి మేఘన కాపాడి తాను అందులోనే బయటకు రాలేక ఉండిపోయాడు.

# చదువుల ఒడి.. సర్కారు బడి

- నాణ్యమైన విద్య ప్రభుత్వ బడిలోనే
- ప్రతి సబ్జెక్టులో నిష్ణాతులైన ఉపాధ్యాయులు అందుబాటులో
- కార్పొరేట్ కు దీటుగా
- ఆట పాటలతో విద్య
- అన్ని రకాల మౌలిక వసతులు
- ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ
- ప్రభుత్వ పాఠశాల జీవితానికి తొలిమెట్టు ఒట్టు
- ఉన్నత ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు చొప్దే రావుల శంకర్




**బోథ్, మే 30 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామంలో శుక్రవారం ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రావుల శంకర్,రాజు చోప్దే,లు గ్రామంలోని వీధుల గుండా తిరుగుతూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ చదువు యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజెప్పారు. అలాగే ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ బడిలోనే పిల్లలను చేర్పించాలని కోరారు. ముఖ్యంగా చదువుల ఒడి సర్కారు బడి అని ప్రతి సబ్జెక్టులో అన్ని అరతలు ఉన్న నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. అంతేకాకుండా గ్రామంలోని యువత యువజన సంఘాలతో సమావేశమై విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి ప్రాథమిక మెట్టు ప్రభుత్వ పాఠశాల అని చదువే అన్నింటికీ పరిష్కారం చూపుతోందని సర్కారు బడిలో ప్రతి ఒక్కరిని పంపించాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుకుమార్, మాడ ప్రశాంత్ కుమార్, దయాకర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ చేసిన ఆర్ అండ్ బి ఈఈ అశోక్ కుమార్ సేవలు మరువలేనివి





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 30, (ప్రజాజ్యోతి) :** రోడ్లు భవనాల శాఖ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ వి. అశోక్ కుమార్ సేవలు జిల్లాలో గుర్తుండిపోయేలా ఉన్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శుక్రవారం సాయంత్రం నిర్వహించిన పదవీ విరమణ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీవిరమణ ఒక సహజమైన ఘట్టమని, అయితే వారు అందించిన సేవలు మాత్రం ప్రజల మనసుల్లో నిలిచిపోతాయని పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా అభివృద్ధిలో అశోక్ కుమార్ ముఖ్య భూమిక పోషించారని, జిల్లా కొత్త కలెక్టరేట్ భవనం నిర్మాణంలో కీలక పాత్ర పోషించినట్టు గుర్తుచేశారు. అలాగే జిల్లాలో నిర్వహించిన వివిధ ప్రభుత్వ కార్యక్రమాలకు వేదికలు సిద్ధం చేయడం, నిర్మల్ ఉత్సవాల విజయవంతానికి చేయూతనివ్వడం ప్రశంసనీయమన్నారు. భావి జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు కూడా తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ, అశోక్ కుమార్ గారితో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఆయన సేవల్ని స్మరించుకుంటూ శేష జీవితం ఆరోగ్యంగా సాగాలని కోరారు. కార్యక్రమంలో బదిలీపై వెళ్లిన పంచాయతీ రాజ్ శాఖ ఈఈ శంకరయ్యను కూడా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఇతర అధికారులు శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్, సిపిఓ జీవరత్నం, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ సీటు 6వ తేదీలోపు కన్ఫామ్ చేసుకోగలరు

- బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సీటు పొందిన విద్యార్థులు గమనించగలరు
- ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్




**బెల్లంపల్లి,మే 30(ప్రజాజ్యోతి) :** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ , పీజీ కళాశాలలో దోస్త్ అడ్మిషన్లలో భాగంగా మొదటి విడతలో సీట్లు పొందిన విద్యార్థులు జూన్ 6వ తేదీలోగా సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకొని సీటు కన్ఫామ్ చేసుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపాల్, దోస్త్ కోఆర్డినేటర్ మేడ తిరుపతి కోరారు. కళాశాలలో బిఏ, బీకాం టాక్సేషన్, బీకాం బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ మరియు ఇన్సూరెన్స్, బీకాం కంప్యూటర్స్, బీఎస్సీ ఫిజికల్ సైన్సెస్, బీఎస్సీ లైఫ్ సైన్సెస్ తదితర కోర్సులలో విద్యార్థులకు ఈనెల 29న సీట్లు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. విద్యార్థులు గమనించి మీసేవ సెంటర్లో గానీ, ఇంటర్నెట్ సెంటర్లో గానీ, కళాశాలలోని దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్లో గానీ సంప్రదించి వారు పొందిన డిగ్రీ సీటును కన్ఫామ్ చేసుకోవాలని సూచించారు. 6వ తేదీ దాటితే డిగ్రీ సీటును కోల్పోవాల్సి వస్తుందని చెప్పారు. కావున విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులు వారి యొక్క ఒరిజినల్ టీసీ ని కళాశాలలో అందజేయాలని తెలిపారు. అలాగే రెండో విడత అడ్మిషన్ల కోసం ఆన్లైన్ ద్వారా దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైందని పేర్కొన్నారు. మిగిలి ఉన్న సీట్ల కోసం ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఈ ఫోన్ నంబర్ 9959269975లో సంప్రదించగలరని సూచించారు.

# అటవీ అధికారులపై చర్య తీసుకోవాలి

- బెల్లంపల్లి ఆర్డీఓకు రైతుల విన్నపం



**బెల్లంపల్లి,మే 30(ప్రజాజ్యోతి) :** వేమనపల్లి మండలంలోని చామనపల్లి గ్రామానికి చెందిన దళిత రైతులపై అటవీశాఖ అధికారులు అక్రమ కేసులు నమోదు చేసి జైలుకు పంపిన అధికారులపై చర్య తీసుకోవాలి అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి డిమాండ్ చేశారు. ఈ రోజు ఆయన రైతులతో కలిసి బెల్లంపల్లి ఆర్డీఓ కార్యాలయం ఇన్చార్జి డిప్యూటీ తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత యాభై సంవత్సరాల నుండి రైతులు చామనపల్లి శివారులోనీ సర్వే నెంబర్ 65, 67 లో సాగు చేస్తున్నారని అన్నారు. గత సంవత్సరం నుండి అటవీశాఖ అధికారులు ఈ భూములు అటవీ శాఖ కు చెందినవని రైతులపై దాడులు చేస్తూ, అక్రమంగా కేసులు నమోదు చేసి రైతులను జైలుకు పంపించారని తెలిపారు. అటవీశాఖ అధికారుల పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. అటవీశాఖ అధికారులు రైతుల భూముల్లో రావద్దని హెచ్చరించారు. పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినా ఇప్పటికీ పోలీసులు అటవీశాఖ అధికారులపై కేసు నమోదు చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కేశవ రెడ్డి, రైతులు బానయ్యా, లింగయ్య, సతీష్, రాజయ్య, పర్వతాలు బాధిత రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల ఆక్రమణపై జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 30, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాలోని ముధోల్ మండలం బోరెగాం గ్రామంలోని సర్వే నంబరు 249లో ఇటీవల కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించేందుకు యత్నించిన విషయం వెలుగులోకి వచ్చింది. ఈ సమాచారాన్ని అందుకున్న రెవెన్యూ శాఖ అధికారులు తక్షణమే స్పందించి, సంబంధిత భూమి హద్దులను గుర్తించారు. అనంతరం ఆ అక్రమ ఆక్రమణలను తొలగిస్తూ, అవసరమైన చర్యలు చేపట్టారు. ఈ ఘటన నేపథ్యంలో రెవెన్యూ, ల్యాండ్ సర్వే విభాగాలకు చెందిన అధికారులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని జిల్లా యంత్రాంగం నియమించింది. ప్రస్తుతం ఆ కమిటీ విచారణ కొనసాగిస్తున్నది. భవిష్యత్తులో ఇటువంటి అక్రమాలు చోటుచేసుకోకుండా నివారించేలా జిల్లా యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపడుతోంది. అయితే ఈ వ్యవహారంలో కొంతమంది వ్యక్తులు శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా అసత్య ప్రచారాలు, పుకార్లు వ్యాప్తి చేయడానికి యత్నిస్తున్నట్లు గుర్తించబడింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, "ప్రజలు ఎవరూ అసత్య ప్రచారాలు, పుకార్లను నమ్మవద్దు. బోరెగాం గ్రామ ప్రజలందరికీ జిల్లా యంత్రాంగం పూర్తి అండగా నిలుస్తోంది. ఎక్కడా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా ఉండేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నాము" అని స్పష్టం చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల యునీఫామ్ దుస్తులు నాణ్యంగా తయారు చేయాలి

- కలెక్టర్ అభిలాష అభినవ్




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 30, (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అందించే యూనిఫామ్ లు (ఏకరూప దుస్తులు) నాణ్యంగా ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని ఈద్గాం, మంజులాపూర్‌లో ఏర్పాటు చేసిన యూనిఫాం తయారీ కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుస్తుల కుట్టు నాణ్యతను, తయారీ విధానాన్ని సమీక్షించిన కలెక్టర్ విద్యార్థులకు ఇవ్వబోయే దుస్తులు కచ్చితంగా కొలతలకు తగినట్లుగా ఉండాలని అన్నారు. పాఠశాలలు ప్రారంభం అయ్యేలోపు విద్యార్థులకు యూనిఫామ్లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దుస్తుల తయారీదారులకు పలు సూచనలు చేసిన కలెక్టర్ నాణ్యత విషయంలో ఏమాత్రం తేడా ఉండకూడదన్నారు. ఈ పరిశీలనలో డీఆర్‌డిఓ విజయలక్ష్మి, మెప్మా పీడీ సుభాష్, విద్యాశాఖ అధికారులు లింబాద్రి, ప్రవీణ్, తహసీల్దార్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి రైతు వ్యతిరేకి చెక్‌డ్యామ్‌ల కూల్చివేతపై కోర్టును ఆశ్రయిస్తాం

- మాజీమంత్రి ఇంద్రకరణ్ రెడ్డి



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే30, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ నియోజకవర్గంలో చెక్‌డ్యామ్‌ల కూల్చివేతపై మాజీ మంత్రి, అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఈ చర్యలను రైతు వ్యతిరేక చర్యలుగా అభివర్ణిస్తూ, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తన స్వప్రయోజనాల కోసం ధాన్యం కొనుగోలు జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. చెక్‌డ్యామ్‌ల కూల్చివేత వల్ల వరదలు వస్తాయని, ఇది రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తుందని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు చట్టవిరుద్ధమని, న్యాయపరంగా పోరాటం చేస్తామని తెలిపారు.

# పోషకుల సమావేశం నామమాత్రం మొక్కుబడిగా కార్యక్రమం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 30, (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి విద్యాశాఖ వినూత్నంగా ఈ యేడు విద్యాసంవత్సరానికి ప్రారంభానికి ముందుగానే విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేయడానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది ప్రతి శుక్రవారం ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పోషకులతో సమావేశమై రాబోయే విద్యా సంవత్సరంలో నిర్వహించాల్సిన కార్యక్రమాలను చర్చించాలని సూచించారు. ఇలా ప్రతి శుక్రవారం వినూత్న కార్యక్రమాలను చేపట్టాలని ఆదేశించారు .ఉన్నత పాఠశాలలు థమ పరిధిలో ఆరో తరగతి ప్రవేశం పొందే విద్యార్థులను గుర్తించాలి.విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు తమ ప్రభుత్వ పాఠశాలలో అందుతున్న ప్రయోజనాల ను వివరించాలి. కానీ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రూపొందించిన ఈ కార్యాచరణ క్షేత్రస్థాయిలో విఫలమవుతుందని విమర్శలు ఉన్నాయి. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మొక్కుబడిగానే ఈ పోషకుల సమావేశాన్ని నిర్వహిస్తున్నారన్న ఆరోపణ వినిపిస్తున్నాయి. ఉపాధ్యాయులు తమకు అనుకూలంగా వంతుల వారీగా శుక్రవారం పాఠశాలలకు హాజరై ఏదైనా మాత్రమే ఇద్దరు పిల్లలు కలిసి ఫోటోలు దిగి తిరిగి వస్తున్నారని, తెలుస్తోంది .విద్యాశాఖ ఈ కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నప్పటికీ ప్రయోజనం లేనట్లుగా కనిపిస్తోంది. సమావేశ వివరాలను గూగుల్ షీట్లో కూడ కాకి లెక్కల లాగా చూపిస్తున్నారు. హడావిడిగా ఇద్దరు విద్యార్థులతో రెండు ఫోటోలు దిగి వాటిని జిల్లా యంత్రాంగానికి పంపి చేతులు దులుపుకుంటున్నారని సమాచారం . మారుమూల ప్రాంతాలలో వున్న పాఠశాలల ఈ కార్యక్రమం అమలులో నిర్లిప్తత కనిపిస్తుంది .జూన్ 6 నుండి ప్రారంభమయ్యే బడి బాట సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# నూతన సిఐ బాధ్యతల స్వీకరణ



**లక్సెట్టిపేట, మే 30 ప్రజాజ్యోతి :** లక్షెట్టిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా డి.రమణమూర్తి శుక్రవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇంతకాలం ఇక్కడ సీఐగా విధులు చేపట్టిన అల్లం నరేందర్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో సిఐగా పూర్తిబాధ్యతలు స్వీకరించారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐని లక్షెట్టిపేట ఎస్ఐ సురేష్, జన్నారం ఎస్ఐ రాజవర్ధన్, దండేపల్లి ఎస్ఐ తహసినోద్దీన్ తో పాటు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం,మొక్కలు అందజేయడం జరిగింది. ఈసందర్భంగా నూతన సిఐ రమణమూర్తి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని, గంజాయి,మత్తు పదార్థాలకు యువత అలవాటు పడకూడదని,ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు భద్రత నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు.

### గ్రామీణ ప్రజలందరూ బ్యాంకు సేవలు

## ప్రభుత్వ పథకాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి

- ఆర్థిక అక్షరాస్యత పై ఉపాధి హామీ కార్మికులకు అవగాహన
- మహిళ సాధికారత కేంద్రం స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ సుమ



**వనపర్తి ప్రతినిధి, మే 30 (ప్రజా జ్యోతి):** గ్రామీణ ప్రజలందరూ బ్యాంకు సేవలు ప్రభుత్వ పథకాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని మహిళా సాధికార శాఖ కేంద్రం ఫైనాన్షియల్ లిట్రసి సుమ అన్నారు. శుక్రవారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సూచనల మేరకు మహిళా సాధికారిత కేంద్రం అధ్వర్యంలో వనపర్తి మండలం పడమటి తండాలో ఉపాధి హామీ కార్మికులకు బ్యాంకు అందిస్తున్న సేవలు, ఆర్థిక అక్షరాస్యత, బాల్య వివాహలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. అక్షరాస్యతను సాధించాలని సైబర్ క్రైమ్, బాలల చట్టాలు, చైల్డ్ లేబర్, బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఆర్థిక అక్షరాస్యతను ప్రజల్లో పెంపొందించడానికి ఆర్థిక మోసాలను అరికట్టడానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు పొదుపు, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, సుకన్య సమృద్ధి యోజన మొదలగు పథకాల గురించి వివరించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని టోల్ ఫ్రీ నెంబర్స్ బాలలకు 1098, సైబర్ క్రైమ్ సంబంధించి 1930, మహిళలకు గృహహింస 181, పోలీస్ 100, వయోవృద్ధులు 14567 టోల్ ఫ్రీ నెంబర్లు వాటి ఉపయోగాల గురించి ఉపాధి హామీ కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కార్మికులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో నిషేధించబడిన మత్తుపదార్థాల సరఫరాపై కఠినమైన చర్యలు తీసుకోవాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ





**గద్వాల మే 30(ప్రజాజ్యోతి ప్రతినిధి):** యువత గంజాయి,పొగాకు వంటి మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా వారికి అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అన్నారు. శుక్రవారం ఐడిఓసి లోని తమ ఛాంబర్ లో మాదక ద్రవ్యాల నిర్మూలనకు నార్కోటెక్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో సంబంధిత అధికారులతో మాట్లాడారు. జిల్లాలో నిషేధించబడిన మత్తు పదార్థాల సరఫరా లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థి జీవిత ఆరంభంలోనే పొగాకు,సిగరెట్,మత్తు పదార్థాల వలన బానిసత్వం కలుగకుండా, అవగాహనతో పాటు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల ప్రవర్తన, మనోవృత్తి పై విద్యాశాఖ, తల్లిదండ్రులు జాగ్రత్తగా గమనిస్తూ,వారు చెడు అలవాట్ల వైపు మళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మత్తుపదార్థాలను వినియోగిస్తున్న కొంతమంది యువకులను గుర్తించి వారికి కౌన్సిలింగ్ కూడా నిర్వహించామని డీఎస్పీ తెలిపారు. మాదక ద్రవ్యాలపై అవగాహన పెంపొందించేందుకు పోలీసు,ఎక్సైజ్ శాఖలు విద్యాశాఖతో కలిసి కళాశాలలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో గంజాయి సాగు జరుగకుండా అధికారులు సమన్వయంతో పర్యవేక్షించాలని తెలిపారు. ఈ సమావేశంలో డి.ఎస్.పి మొగలయ్య, డీ.డబ్ల్యు. సునంద, ఎఫ్.ఆర్.ఓ పర్వేజ్ అహ్మద్, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు వనపర్తి జిల్లాలో జిల్లా ఇంచార్జి మంత్రి పర్యటన

- పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షలో పాల్గొననున్న ఇంచార్జి మంత్రి
- పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశం



**వనపర్తి ప్రతినిధి, మే 30 (ప్రజా జ్యోతి):** మే, 31న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి దామోదర రాజనర్సింహ వనపర్తి పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టర్ తన ఛాంబర్ లో జిల్లా వైద్య శాఖ అధికారులతో శనివారం మంత్రి వనపర్తి రాక పై సమీక్ష నిర్వహించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జి మంత్రి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మే 31న వనపర్తి జిల్లా సందర్శించి జిల్లాలో జరుగుచున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షతో పాటు వనపర్తి పట్టణంలో టి.బి. వైద్య కేంద్రాన్ని, మీడియా కళాశాల పక్కన నిర్మించిన సెంట్రల్ మెడికల్ స్టోర్ భవనం, ఆర్.బి.ఎస్.కె కు సంబంధించిన బాల స్వాస్థ కార్యక్రమాన్ని ప్రారంభోత్సవం చేయనున్నారు. ఇంచార్జి మంత్రివర్యుల పర్యటనకు అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ విజయవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.శ్రీనివాసులు, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. సాయినాథ్ రెడ్డి, డా. రామచంద్ర రావు, డా. పరిమళ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన ఇసుక టిప్పర్



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 30 (ప్రజా జ్యోతి):** నర్వ నుండి నారాయణపేట డిపోకు వెళ్తున్న ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు ను ఇసుక టిప్పర్ ఢీ కొట్టిన సంఘటన శుక్రవారం ఉదయం జక్లేర్ గ్రామంలో చోటుచేసుకుంది. నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలంలోని జక్లేర్ గ్రామంలోని మెయిన్ చౌరస్తాలో 167 జాతీయ రహదారిపై ఉదయం ఆరు గంటల ప్రాంతంలో నర్వ మండలం నుండి 16 మంది ప్రయాణికులతో వెళుతున్న ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు ను మాగనూరు పెద్దవాగు నుండి ఇసుక లోడుతో మిడ్జిల్ కొత్తపల్లికి వెళ్తున్న టిప్పర్ ఒక్కసారిగా అదుపుతప్పి ఆర్టీసీ బస్సుకు వెనుక భాగంలో ఢీకొట్టడం జరిగింది. బస్సులో ఉన్నటువంటి ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

## ప్రత్యేక కంటి శిబిరంలో 51 మందికి కంటి ఆపరేషన్లు

- ఆప్తాలమిక్ అధికారి కోట్ర బాలాజీ



**నాగర్ కర్నూల్,మే 30 ప్రజా జ్యోతి** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా నాగర్ కర్నూల్ డివిజన్ కార్యాలయంలో గురువారం నాడు నిర్వహించిన ప్రత్యేక కంటి చికిత్స శిబిరంలో 155 మందిని పరీక్షించగా 51 మందికి కంటిపోర, క్యాటరక్ట్ ఉన్నట్లు గుర్తించి ప్రత్యేక అంబులెన్స్ లో మహబూబ్నగర్ కు పంపినట్లు ఆప్తాలమిక్ అధికారి కోట్ర బాలాజీ తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 155 రోగులకు ప్రత్యేకంగా సాధారణ మరియు కంటి పరీక్షలు నిర్వహించగా, అందులో కంటి దృష్టి సమస్య, కంటిపోర ఉన్నట్లు గుర్తించి ప్రత్యేకంగా వారిని మహబూబ్ నగర్ ఎనుగొండలోని లయన్ రాంరెడ్డి ఆసుపత్రికి అంబులెన్స్ లో పంపినట్లు ఆయన తెలిపారు. అందరికీ ఉచితంగా కంటి ఆపరేషన్ నిర్వహించి,నల్లఅద్దాలు,మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్తాలమిక్ అధికారి వెంకట్ స్వామి,సుకుమార్ రెడ్డి,ఆర్.శ్రీను,ప్రకాష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రోడ్డు విస్తరణకు సహకరించాలి

- స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి





**వనపర్తి ప్రతినిధి, మే 30 (ప్రజా జ్యోతి):** వనపర్తి పట్టణ భవిష్యత్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రోడ్డు విస్తరణకు సహకరించాలని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి కోరారు. రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోతున్న వ్యాపార సంస్థల యజమానులతో శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి నిర్వహించిన సమావేశానికి శాసన సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ వనపర్తి పట్టణం నుంచి పెబ్బేరు రహదారి, పానగల్ రహదారి విస్తరణకు సంబంధించి వ్యాపారస్తులను ఇళ్ల యజమానులను ఇబ్బంది పెట్టి రోడ్డు విస్తరణ చేపట్టదలుచుకోలేదని, రోడ్డు విస్తరణను యజమానులను ఒప్పించి తగిన నష్ట పరిహారం ఇచ్చి విస్తరణ మాత్రం తప్పకుండా జరుగుతుందన్నారు. పానగల్ రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోతున్న వారికి డబుల్ బెడ్ రూమ్ కేటాయించడం లేదా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం వంటి సహాయక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పట్టణంలోని ప్రధాన రహదారి వనపర్తి - పెబ్బేరు రోడ్డు విస్తరణ అనేది భావి తరాలకు, వనపర్తి గౌరవాన్ని కాపాడటానికి చాలా ముఖ్యమని అందువల్ల వ్యాపారస్తులు రోడ్డు విస్తరణకు సహకరించాలని కోరారు. వనపర్తికి ఎంతో ఘనమైన చరిత్ర ఉందని, ఎక్కడ లేనివిధంగా సైఫాన్ డ్యామ్, చారిత్రాత్మక పాలిటెక్నిక్ కళాశాల ఇక్కడే ఉన్నాయన్నారు. రోడ్డు ఎన్ని ఫీట్లలో ఉండాలనేది ఇప్పటికే టౌన్ ప్లానింగ్ ద్వారా రూపొందించిన ప్రణాళికకు అనుగుణంగా ఒకటి రెండు రోజుల్లో జిల్లా కలెక్టర్ తో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. రోడ్డు ఒకే ప్లాట్ ఫాం పద్ధతిలో వంకరలు లేకుండా అలన్మెంట్ ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ గత పదేళ్లలో వనపర్తి పట్టణ జనాభా రెండింతలు అయ్యాయని, రాబోయే రోజుల్లో నాలుగింతలు కావచ్చన్నారు. జనాభాకు భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా రోడ్లు ఉండాలని అన్నారు. పట్టణాల్లో కనీసం వంద ఫీట్ల రోడ్డు ఉండాలని, అప్పుడే పట్టణం అభివృద్ధి చెంది వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ప్రతి పట్టణానికి ఒక మాస్టర్ ప్లాన్ ఉంటుందని, వనపర్తి పట్టణానికి 2000 సంవత్సరంలోనే ప్లాన్ తయారు చేసి 100 ఫీట్ల రోడ్డు ప్రతిపాదించడం జరిగిందన్నారు. రోడ్డు విస్తరణ ప్రజలకు చాలా అవసరమని, విస్తరణ వల్ల ఎక్కువ లాభం రోడ్డు పక్కన ఉన్న వ్యాపారస్తులకు కలుగుతుందన్నారు. కొంత స్థలం కోల్పోతున్న వారికి టి.డి.ఆర్ ఇవ్వడం, పూర్తిగా స్థలం కోల్పోయే వారికి నష్ట పరిహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోతున్న వారికి ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం టి.డి.ఆర్ తీసుకోవడం చాలా లాభదాయకమని వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. భవిష్యత్తులో డెవలపర్స్ కు అమ్ముకొని నాలుగింతల లాభం పొందవచ్చునని అన్నారు. రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోతున్న యజమానులు వారి వాదనలు, అభ్యర్థనలు తెలిపారు. ముందుగా రోడ్డు మధ్యభాగం ఎక్కడి నుంచి కొలతలు చేస్తారో నిర్ణయించాలని అదేవిధంగా రోడ్డు విస్తరణ వంద ఫీట్లు కాకుండా 70 నుంచి 80 ఫీట్లకు కుదించాలని కోరారు. వ్యాపారస్తుల తరపున అడ్వకేట్ నిరంజన్ పాషా తమ వాదనలు వినిపించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, తహసిల్దార్ రమేష్ రెడ్డి, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి

- కుటుంబ పెద్ద దిక్కు కోల్పోవడంతో మృతుడి కుటుంబంలో విషాద ఛాయలు





**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 30 (ప్రజా జ్యోతి):** ఇసుక టిప్పర్ ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన శుక్రవారం తెల్లవారుజామున మఖ్తల్ మండలంలో చోటు చేసుకుంది. నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం గోలపల్లి గ్రామ స్టేజ్ సమీపంలో తెల్లవారుజామున బైక్ ను ఇసుక టిప్పర్ ఢీ కొట్టడంతో టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై వెళ్తున్న మంథన్ గోడ్ గ్రామానికి చెందిన అంజప్ప (40) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు అంజప్ప వృతిరీత్యా ద్విచక్ర వాహనంపై ఊరూరు తిరుగుతూ గ్యాస్ స్టవ్ లు,బీరువా తాళాలు ఇతరత్రా మరమ్మతులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు,అందులో భాగంగానే రోజు మాదిరిగానే తన సొంత గ్రామం నుండి మఖ్తల్ పట్టణానికి టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై వెళ్తుండగా గోలపల్లి గ్రామ గేట్ దగ్గర 167 జాతీయ రహదారిపై ఎదురుగా మఖ్తల్ నుండి ఇసుక లోడుతో వస్తున్న టిప్పర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో అంజప్ప అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. రోడ్డు ప్రమాదంలో కుటుంబ పెద్ద దిక్కు కోల్పోవడంతో, మృతుడి కుటుంబంలో విషాద ఛాయలు నెలకొన్నాయి,కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. మృతుడికి భార్య ముగ్గురు ఆడపిల్లలు ఒక కుమారుడు ఉన్నారు. స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాద స్థలాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మఖ్తల్ సివిల్ ఆస్పత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.

### భూ భారతి సదస్సులను పకడ్బందీగా

## నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్






**గద్వాల మే 30(ప్రజాజ్యోతి ప్రతినిధి):** జూన్ 3 నుండి 20 వరకు జరిగే భూ భారతి సదస్సులను పకడ్బందీగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐ.డి.ఒ.సి సమావేశ మందిరంలో భూ భారతి రెవెన్యూ సదస్సుల పై తహశీల్దార్లు,డి.టి లు,ఆర్.ఐ.లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,భూమికి సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ధరణి స్థానంలో భూ భారతి చట్టం అమలు చేస్తున్నట్లు తెలిపారు. కొత్త చట్టం ద్వారా రిజిస్ట్రేషన్, మ్యుటేషన్,నిషేధిత భూములు,ఆర్ ఓ ఆర్ మార్పులు-చేర్పులు,వారసత్వ భూములు, సాదా బైనామాలు,ఓ.ఆర్.సి వంటి సేవలు సులభతరం అవుతుందని తెలిపారు. జిల్లాలో ఇటిక్యాల మండలంలో భూ భారతి పైలట్ ప్రాజెక్టుగా విజయవంతంగా నిర్వహించి, దరఖాస్తులు స్వీకరించి సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు. జూన్ 3 నుండి 20 వరకు భూ భారతి రెవెన్యూ సదస్సులు అన్ని గ్రామపంచాయతీలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ భారతి కార్యక్రమంలో పాల్గొనే అధికారులందరికి చట్టాలు,నిబంధనలు, షెడ్యూల్ విషయాలలో పూర్తి అవగాహన ఉండాలన్నారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణకు తహసీల్దార్లు గ్రామాల వారిగా షెడ్యూల్ రూపొందించి పంపాలని ఆదేశించారు. జూన్ 3 నుంచి జరిగే రెవెన్యూ సదస్సుకు మండలం నుండి రెండు బృందాలు ఏర్పాటు చేసుకొని రోజుకో ఒక గ్రామాన్ని సందర్శించి,ఉదయం నుండి సాయంత్రం వరకు రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. గ్రామంలోనే ఉండి ప్రజల భూ సంబంధిత సమస్యలు,ఫిర్యాదులు,దరఖాస్తులను స్వీకరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అసైన్డ్ భూములు ఉన్నచో,వాటిని గుర్తించి తక్షణమే పై అధికారుల దృష్టికి తీసుకురావాలని,వాటిని సి.సి.ఎల్.ఏ కు పంపిస్తామని తెలిపారు. జూన్ 20 వరకు దరఖాస్తులు స్వీకరించి,ఆగస్టు 14కు ముందుగా అన్ని దరఖాస్తులు పరిష్కరించబడాలని సూచించారు. గ్రామంలో సదస్సు జరగబోయే తేదీని ఒక రోజు ముందు ప్రజలకు తెలియజేయాలని,దరఖాస్తు పత్రాలు కూడా ఒక రోజు ముందుగానే పంపిణీ చేయాలని సూచించారు. ప్రతి రోజు సదస్సు పూర్తయ్యాక, వచ్చిన దరఖాస్తులను డేటాఎంట్రీ ఆపరేటర్ ద్వారా డిజిటల్ రూపంలో నమోదు చేయాలని సూచించారు. ప్రతి రోజు సదస్సు పూర్తయిన అనంతరం, బృందాలు జరిపిన వివరాలు మరియు స్పందనలపై పూర్తి నివేదిక జిల్లా కేంద్రానికి అందించాల్సి ఉంటుందని తెలిపాటు. భూ భారతి చట్టంతో తహసీల్దార్ స్థాయి నుంచే అప్పీల్‌కి అవకాశం ఉండటం వల్ల భూ సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని, తమ భూ సమస్యలకు పరిష్కారం పొందాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పలువురి అనుమానాలు, సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి నారాయణ, ఆర్డీఓ శ్రీనివాసరావు, తాసీల్దార్లు, డిటిలు,ఆర్.ఐ.లు తదితరులు పాల్గొన్నారు.

### గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను

## ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు




**గద్వాల మండలం, 30 మే (ప్రజా జ్యోతి)** నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో వినియోగించే డయల్ - 100 కాల్స్ కు వెంటనే స్పందించాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, గద్వాల్ రూరల్ ఎస్సై కి సూచించారు. శుక్రవారం గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా సందర్శించి స్టేషన్ రికార్డ్స్ ను, స్టేషన్ పరిసరాలను మరియు పోలీస్ స్టేషన్ లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను తనిఖీ చేశారు. అందులో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను,ఆవరణలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు. రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, ఎస్ హెచ్ వో, మెన్ రెస్ట్ రూమ్ , లాక్ అప్ రూమ్ ను పరిశీలించారు. స్టేషన్ లో రోజు వారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ, బీట్ డ్యూటీ బుక్స్, సుపీరియర్ ఆఫీసర్స్ విసిటింగ్ బుక్స్ తదితర రికార్డ్స్ ను తనిఖీ చేశారు. నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా పోలీస్ యంత్రాంగం తగిన ఏర్పాట్లతో అప్రమత్తంగా ఉండాలని, కర్ణాటక నుండి కృష్ణ నదికి వరద వస్తున్నందున నది తీర గ్రామ ప్రజలను నదిలోకి వెళ్లకుండా అప్రమత్తం చెయ్యాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, స్టాఫ్ కు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలని అన్నారు, డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని , సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాలలో పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, తరచూ గ్రామాలను సందర్శించి సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాల పై , మూఢ నమ్మకాలు, బాల్య వివాహాల పై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా విత్తనాలు అమ్మితే సమాచారం అందించండి

- అనుమతులు లేకుండా విత్తనాలు అమ్మితే చర్యలు తీసుకుంటాం.
- విత్తనాల కొనుగోలులో రైతులు జాగ్రత్తలు పాటించాలి.
- వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్. - తహసీల్దార్ నాగ భవాని.



**గూడూరు, మే 30, ప్రజాజ్యోతి :** విత్తనాలను కొనుగోలు చేసేటప్పుడు రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి ఎండి అబ్దుల్ మాలిక్, తహసీల్దార్ నాగ భవాని అన్నారు.శుక్రవారం గూడూరు మండలంలోని పలు ఎరువుల, విత్తనాల దుకాణాలు మండల వ్యవసాయ అధికారి మహ్మద్ అబ్దుల్ మాలిక్, తహసీల్దార్ నాగ భవాని,గూడూరు సీఐ సూర్య ప్రకాష్, ఎస్ఐ గిరిధర్ రెడ్డి పలు దుకాణాలను పరిశీలించి, విత్తనాల కొనుగోలులో రైతులు, దుకాణ దారులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన తర్వాత రసీదును తీసుకోవాలని, విత్తన సంచిని పంట కలం పూర్తయ్యే వరకు రైతులు భద్రపరచుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా అనుమతి లేకుండా విత్తనాలు అమ్ముతున్నట్లయితే మాకు సమాచారం అందించాలని, అటువంటి వారి వద్ద నుండి విత్తనాలు కొనుగోలు చేయరాదని,వెంటనే వ్యవసాయ శాఖ,పోలీసు శాఖ వారికి సమాచారం అందించాలని తెలిపారు. బిజి-3 కాటన్‌కి భారత ప్రభుత్వం నుండి అనుమతి లేదని, ఎవరైనా గ్రామాలలో అమ్మినట్టు తెలిసినట్లయితే సంబంధిత వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. జనటిక్ ఇంజనీరింగ్ అప్రూవల్ కమిటీ (జిఈఏసీ)అనుమతి లేని, ఈ హెచ్ టి పత్తి పెద్ద ఎత్తున వాడటం వలన వాతావరణ కాలుష్యం పెరిగి, జీవవైవిధ్యం ఏర్పడుతుందని తెలిపారు. ప్రతి ఒక్క డీలరు విత్తన నియంత్రణ చట్టం,1983 ప్రకారం బిల్ బుక్,స్టాక్ రిజిస్టర్ ఏర్పరచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ అబ్దుల్ మాలిక్ మరియు సంబంధిత డీలర్లు పాల్గొన్నారు.

# నూనె గింజల పంటలు వేసే ముందు రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి



**రాయపర్తి, మే 30, ప్రజాజ్యోతి :** సన్నూరు, కొండూరు, కొలాన్పల్లి కొండాపురం, పోతిరెడ్డిపల్లి గ్రామాలలో వికసిత్ కృషి సంకల్ప యోజన సమావేశాలు. పత్తి, మొక్కజొన్న, వరి పంటలలో విత్తన శుద్ధి కార్యక్రమాలు చేపట్టాలి. కృషి విజ్ఞాన కేంద్రం, మామునూరు ఆధ్వర్యంలో రాయపర్తి మండలం సన్నూరు మరియు కొండాపురం, పోతిరెడ్డిపల్లి, కొండూరు, కోలన్పల్లి గ్రామములలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమాన్ని శుక్రవారం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారతీయ నూనె గింజల పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్. పి.రత్నకుమార్ మాట్లాడుతూ నూనె గింజలు పంటలు వేసే ముందు భూసార పరీక్షలు నిర్వహించుకోవాలని తద్వారా ఎరువుల వినియోగ శాతాన్ని తగ్గించుకోవచ్చని రైతులను వివరించడం జరిగింది. అదేవిధంగా జాతీయ ఆహార భద్రత కమిషన్ కన్సల్టెంట్ సారంగపాణి మాట్లాడుతూ పత్తి, మొక్కజొన్న మరియు వరి పంటలలో విత్తన శుద్ధి చేయాలని తద్వారా వ్యాధులు వచ్చే అవకాశం కొంతమేర తగ్గించుకోవచ్చని తెలియజేయడం జరిగింది మరియు స్వల్పకాలిక విత్తనాలను వాడడం ద్వారా పంట దిగుబడి సమయం తగ్గించుకోవచ్చని మరియు జీలుగా, పిల్లి పెసర వంటి వాటిని పెంచడం ద్వారా భూసారాన్ని పెంచుకోవచ్చని రైతులకు సూచించడం జరిగింది. అదేవిధంగా డాక్టర్ జి.గణేష్, మత్స్య శాస్త్రవేత్త మాట్లాడుతూ చేపల పెంపకంకు భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి మత్స్య సంపద కిసాన్ యోజన పథకాన్ని వినియోగించుకొని రైతులు చేపల పెంపకం మరియు



చేపల విలువ ఆధారిత ఉత్పత్తుల అవుట్లెట్స్ సబ్సిడీ రూపంలో పొందవచ్చని రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారి వీరభద్రం, పశువైద్యాధికారి డాక్టర్ సుధారాణి, వ్యవసాయ విస్తరణ అధికారి సాయి మరియు భారతీయ నూనె గింజల పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్. పి.రత్నకుమార్, డాక్టర్ కే.బి. శ్రీధర్, జాతీయ ఆహార భద్రత కమిషన్ కన్సల్టెంట్ సారంగపాణి కృషి విజ్ఞాన కేంద్రం మామునూరు, మత్స్య శాస్త్రవేత్త డాక్టర్ జి.గణేష్ పాల్గొన్నారు.

# పంట మార్పిడి పాటించండి నేల ఆరోగ్యాన్ని కాపాడండి

- రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు
- నీటి నిల్వలను కాపాడుకోవాలి
- తక్కువయూరియాతో ఎక్కువ పంటలు పండించాలి






**రాయపర్తి, మే 30 ప్రజాజ్యోతి.:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని కేశవపూర్, సన్నూరు గ్రామలలో శుక్రవారం రాయపర్తి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానంగా తక్కువ యూరియా వాడకం మీద అవగాహన కల్పించారు. తక్కువ యూరియా వాడకం అంటే ఉదాహరణకు వరి పంటలో కేవలం 100 కిలోలు యూరియా 50 కిలోల డిఏపి మరియు 25 కిలోల పోటాష్ వాడుకోవాలని సూచించారు తద్వారా సాగు ఖర్చును తగ్గించుకొని నేల, నీరు, వాతావరణ కాలుష్యాన్ని తగ్గించుకోవచ్చు అని సూచించారు. అవసరం మేరకు రసాయనాలను వాడు కోవాలి అంటే ఎరువులు, గడ్డి మందులు, పురుగుమం దులు, తెగులు మందులు, సిఫారసు మేరకు మాత్రమే వాడాలని తద్వారా నేల నీరు మరియు వాతావరణ కాలుష్యమును తగ్గించుకోవచ్చు అని సూచించారు. రైతులు ఎరువులు, విత్తనాలు పురుగుమందులు మరియు తెగులు మందులు కొనుగోలు చేసినప్పుడు తప్పక కొనుగోలు రసీదును తీసుకోవాలని తద్వారా పంటలకు ఏ సమయంలో అయినా నష్టం వాటిలినప్పుడు నష్టపరిహారాన్ని ఆ కంపెనీ నుంచి పొందడానికి అవకాశం ఎక్కువగా ఉంటుంది అని సూచించారు. అదేవిధంగా సాగునీటిని ఆదా చేయడం ద్వారా నీటి నిలువలను కాపాడాలని తద్వారా రాబోయే తరాలకు మంచి నీటి వనరులను మంచి చెరువులను మంచి నీటి సదుపాయాన్ని అవసరాలు నెరవేరే విధంగా ఉండాలని తెలియజేశారు. అదేవిధంగా పంట మార్పిడి అవసరం గురించి తెలియజేశారు ఈ వివిధ పంటలలో అధిక దిగుబడి సాధించడానికి పంట మార్పిడి ఏ రకంగా సహాయపడుతుంది అదేవిధంగా నేలసారం వృద్ధి అవుతుంది అని వివిధ పంటలలో ఉదాహరణగా సూచించారు వరికి ముందు పచ్చి రొట్ట పంటలు వేసుకోవడం వరి తర్వాత పెసర్లు, బబ్బిర్లు, మినుములు గాని వేసుకోవడం ద్వారా పప్పు దినుసులు అవసరాలు నెరవేరుతుంది. ఈ పంటలను నేలలో కలియ దున్నడం ద్వారా నేలా ఆరోగ్యం మెరుగవుతుంది తద్వారా సుస్థిర ఆదాయాన్ని పొందవచ్చు అని తెలియజేశారు. అదేవిధంగా చెట్లను పెంచడం వలన వాతావరణ, నేల మరియు నీటి కాలుష్యాన్ని తగ్గించుకొని సుస్థిర ఆదాయాన్ని పొందడమే కాకుండా మంచి ఆరోగ్యాన్ని కలిగి ఉండడానికి అవకాశం ఎక్కువగా ఉంటుంది అని సూచించారు ఈ కార్యక్రమములో శాస్త్రవేత్తలు డాక్టర్ వై హరి, డాక్టర్ ఎం మధు, డాక్టర్. సి.హెచ్. రాములు. డాక్టర్. పి. ప్రశాంత్, మండల వ్యవసాయ అధికారి జి.వీరభద్రం,వ్యవసాయ విస్తరణాధికారి కావ్య, యు.సాయి, పి.మనస్విని వ్యవసాయ విద్యార్థులు సాత్విక, సాహితి మరియు రైతులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ విధమైనటువంటి కార్యక్రమాలను ముందు ముందు కూడా జరపాలని అదేవిధంగా ఇట్లాంటి కార్యక్రమాన్ని సీజన్ స్టార్ట్ అయినంక అంటే జూన్ మాసంలో రైతులకు అవగాహన కల్పించడం కోసం ఉద్దేశించినవిగా ఇట్లాంటి కార్యక్రమాలను మును ముందు చేయాలని రైతులు విజ్ఞప్తి చేశారు అదేవిధంగా సేంద్రియ వ్యవసాయం గురించి కూడా రైతులు ఆసక్తిగా వారి వారి సందేహాలను నివృత్తి చేసుకోవడం జరిగింది.

# పది సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** ములుగు జిల్లాలో 10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు సంబంధిత శాఖలు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ములుగు జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ)మహేందర్ జీ ఆదేశించారు.శుక్రవారం పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ తన ఛాంబర్ నుండి టెలి కాన్ఫరెన్స్ ద్వారా కో ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మహేందర్ జీ మాట్లాడుతూ..పరీక్షల నిర్వహణలోఎటువంటి సమస్యలు తలెత్తకుండా, ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించాలన్నారు.పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుండి జూన్ 13 వరకు ఉదయం 9 - 30 గంటల నుండి మధ్యాహ్నం 12 - 30 వరకు నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు, జిల్లా కేంద్రంలోని బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని,74 మంది విద్యార్థులు సప్లమెంటరీ పరీక్షలకు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్,ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించకూడదని ఆయన తెలిపారు.పోలీస్ శాఖ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని,పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలు మూసి వేయించాలని,పరీక్షా కేంద్రం వద్ద అత్యవసర మందులతో పాటు ఆరోగ్య శాఖ నుండి ఏఎన్ఎం, సిబ్బందిని నియమించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి సూచించారు. అదేవిధంగా ఫర్నిచర్,త్రాగు నీరు,విద్యుత్ సౌకర్యం, టాయిలెట్లు,ఫ్యాన్లు ఉండే విధంగా ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష సమయాలను దృష్టిలో పెట్టుకొని బస్సులను నడిపించాలని తెలిపారు. పరీక్షలను అధికారులంతా సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.మాస్ కాపీయింగ్ కు అవకాశం ఇవ్వకూడదని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో డీఈఓ పాణిని, డిఎంహెచ్ఓ గోపాల్ రావు,ఆర్టీసీ డిపో మేనేజర్ జ్యోత్స్న,ప్రభుత్వ పరీక్షల సహాయ నియంత్రణ అధికారి అప్పని జయదేవ్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ములుగు జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జీ

# ఆదివాసులపై మోడీ ప్రభుత్వం నియంతృత్వ దాడులను ఆపాలి

- కగార్ ఆపరేషన్ పేరుతో మావోయిస్టులను చంపే పద్ధతి దారుణం
- మావోయిస్టులతో చర్చలు జరిపి శాంతియుత వాతావరణం నెలకొల్పాలి
- ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్




**నర్సంపేట, మే 30, ప్రజాజ్యోతి :** మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న నియంతృత్వ పోకడలతో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతుందని అందుకు ప్రత్యక్ష నిదర్శనమే ఆదివాసి మావోయిస్టులపై ఏకపక్ష దాడులను ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ప్రజాస్వామ్యంపై ఎంత మాత్రం గౌరవమున్న తక్షణమే మావోయిస్టులతో చర్చలు జరిపి శాంతి నెలకొల్పాలని డిమాండ్ చేశారు.ఈరోజు భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)- ఎంసిపిఐ(యు) డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మోడీ ప్రభుత్వం కగార్ ఆపరేషన్ నిలిపివేసి మావోయిస్టులతో చర్చలు జరపాలని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ నర్సంపేటలోని అంగడి సెంటర్ లో గల ఓంకార్ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశంలో శాంతి భద్రతలను ప్రజల ప్రాణాలను రక్షించాల్సింది పోయి నియంతృత్వ విధానాలతో పాలన కొనసాగిస్తూ కగార్ ఆపరేషన్ పేరుతో మావోయిస్టులను ఏరి వేస్తామని ఏకపక్ష దాడులకు పాల్పడుతూ ఆదివాసి గిరిజనులపై కాల్పులు జరుపుతూ వందలాది మంది ప్రాణాలను బలికొంటున్నారని ఇది అత్యంత దుర్మార్గమన్నారు ఒకవైపు మావోయిస్టులు శాంతియుత చర్చలకు సిద్ధమని బహిరంగంగా ప్రకటించిన ఎంత మాత్రం పట్టించుకోకుండా ఏకపక్షంగా ఆదివాసిగూడలపై కాల్పులకు పూనుకోవడం సమంజసం కాదన్నారు మావోయిస్టులను అత్యంత పాశవీకంగా చంపివేసి కనీసం శవాలను సైతం కుటుంబ సభ్యులు ఇవ్వకుండా మనోవేదన గురి చేయడం మోడీ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. శత్రుదేశమైన పాకిస్తాన్‌తో చర్చలకు సిద్ధమని ప్రకటించిన మోడీ మనదేశ పౌరులు తమకు నచ్చిన విధానంతో పోరాడుతుంటే వారిని ప్రజాస్వామ్య పద్ధతిలో మార్చుకోవాల్సింది పోయి అందుకు విరుద్ధంగా అధికారం ఉందనే అహంతో మానవత్వాన్ని మంట కలపడం ఎంతవరకు సరైనదని ప్రశ్నించారు. ఇప్పటికైనా తక్షణమే మావోయిస్టులతో చర్చలు జరిపి కాల్పులను ఏకపక్ష దాడులను విరమించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని లేకపోతే మోడీ పాలనకు వ్యతిరేకంగా వామపక్ష సామాజిక శక్తులు ప్రజలు పెద్ద ఎత్తున పోరాడుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ యూపీఎస్ఎం రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంభ బాబురావు సీనియర్ నాయకులు నాగెల్లి కొంరయ్య జిల్లా డివిజన్ నాయకులు సింగతి మల్లికార్జున్ కేశెట్టి సదానందం కలకోట్ల యాదగిరి బుడిమె సురేందర్ పెద్దారపు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నాగరాజు



**హసన్ పర్తి, మే-30(ప్రజాజ్యోతి) :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 55వ డివిజన్ భీమారం జీఎం ఆర్ గార్డెన్స్ నందు సీఎం సలహదారు వేం నరేందర్ రెడ్డి పిఆర్ఓ ఓనగొని విక్రమ్ గౌడ్ - ప్రియాంక ల వివాహపు విందు కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నివాళులర్పించిన ఏఎంసి చైర్మన్



**పరకాల, మే 30, ప్రజా జ్యోతి :** పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భోగం కమల భర్త భోగం వెంకట నర్సయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా పరకాల మండలం లక్ష్మీపురం గ్రామంలో వెంకటనర్సయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్స్ దాసరి బిక్షపతి, వైద్యుల రాజిరెడ్డి, బుడిమే రాజయ్య, బొమ్మకంటి రుద్రమదేవి చంద్రమౌళి, నల్లెల్ల కుమారస్వామి, ఎండి రంజాన్, మాజీ సర్పంచ్ అల్లం రఘునారాయణ, పరకాల పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగరాజు, ఏ జి పి లక్కం శంకర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# షహీద్ అరవింద్ గౌడ్ 26వ వర్ధంతి





**పరకాల, మే 30, ప్రజాజ్యోతి :** భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో శుక్రవారం నరహంతక నక్సలైటు గుండాలచే హత్య చేయబడ్డ భరతమాత ముద్దుబిడ్డ షహీద్ గొడిశాల అరవింద్ గౌడ్ 26 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. బిజెపి పరకాల పట్టణ కుటుంబ సభ్యులు అరవింద్ మేనల్లుడు పోశాల ఆదిత్య అరవింద్ గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.సిరంగి సంతోష్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో అమరవీరుల సంస్కరణ పరకాల అధ్యక్షులు దేవునూరి మేఘనాథ్, బిజెపి నాయకులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్, జయంతి లాల్,చందుపట్ల రాజేందర్ రెడ్డి, మార్త రాజభద్రయ్య, కాచం గురు ప్రసాద్, దార్నా నారాయణదాసు, కుక్కల విజయ్, సంఘ పురుషోత్తం, మిడిదొడ్డి నరేష్, నాగెల్లి రంజిత్,పావుశెట్టి శ్రీనివాస్,గండ్ర శ్రీనివాస్ రెడ్డి, కానుగుల గోపీనాథ్,ఆర్ పి సంగీత, సయ్యద్ గలిఫ్, వెనిశెట్టి రాజేష్, పాలకుర్తి ప్రతాప్, వనం రాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో ధైర్యాన్ని కలిగించాటానికే ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్






**హనుమకొండ జిల్లా ప్రతినిధి పరకాల, మే 30, ప్రజాజ్యోతి :** ప్రజలకు ధైర్యాన్ని కలిగించాటానికే ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహిస్తున్నామని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. శుక్రవారం హన్మకొండ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గొన్ని జెండా ఊపి ఈ కవాతు ప్రారంభించారు.హన్మకొండ బస్టాండ్, బ్రాహ్మణ వాడ, అలంకార్ జంక్షన్, హన్మకొండ చౌరస్తా మీదుగా అశోక జంక్షన్ వరకు ఈ కవాతు కొనసాగినది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర హోం శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం వరంగల్ పోలీస్ కమిషనరరేట్ పరిధిలో ఏడు రోజుల పాటు వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ కవాతు నిర్వహించడం జరుగుతుందని. ఈ కవాతు ముఖ్య ఉద్దేశం ఎలాంటి అల్లర్లు, మత ఘర్షణలు తలెత్తిన తక్షణమే స్పందించి స్థానిక పోలీసులకు సహకారం అందిస్తూ ప్రజలకు ప్రజలకు శాంతి భద్రతలపై భరోసా కల్పించడమే లక్ష్యంగా ఈ కవాతు నిర్వహిస్తున్నట్లుగా పోలీస్ కమిషనర్ తెలిపారు.

ఈ కార్యక్రమం సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఆర్. ఏ. ఎఫ్ డిప్యూటీ కామాండెంట్ సరస్వతి, హన్మకొండ ఏసీపీ నర్సింరావు, ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, ఇన్స్ స్పెక్టర్లు సతీష్,రవికుమార్, సత్యనారాయణ రెడ్డి తో పాటు ట్రాఫిక్, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కటిన చర్యలు తప్పవు..

- వ్యవసాయ అధికారి శ్రీనివాస్





**పరకాల, మే 30, ప్రజా జ్యోతి :** పరకాల నియోజకవర్గ పరిధిలోని పరకాల మరియు వివిధ మండలంలోని విత్తన దుకాణాలను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆదేశానుసారం నకిలీ విత్తనాల నిర్మూలనలో భాగంగా పరకాల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున పరకాల పోలీసు మరియు వ్యవసాయశాఖ సంయుక్తంగా తనిఖీ నిర్వహించడం జరిగినది. విత్తన షాపుల తనిఖీలలో భాగంగా ఏసిపి సతీష్ బాబు, సిఐ క్రాంతికుమార్ మరియు వ్యవసాయ అధికారి శ్రీనివాస్ పాల్గొని తనిఖీ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పరకాల పట్టణ మరియు పరిసర గ్రామాల ఎరువుల దుకాణ యజమానులు విత్తన డీలర్లు ఎలాంటి నకిలీ విత్తనాలు గడువు దాటిన విత్తనాలని అమ్మినచో వారిపైన కఠిన చర్యలు తీసుకోబడునని హెచ్చరించడమైనది. ఎరువుల దుకాణం షాపు ఆవరణలో స్టాక్ బోర్డు ఏర్పాటుచేసి రైతులకు సమాచారం తెలిసే విధంగా విత్తనాల రేట్లు స్టాకును పొందుపరచాలని స్టాక్ రిజిస్టర్ అప్డేట్ చేసుకోవాలని రైతుకు సక్రమంగా బిల్లులు ఇవ్వవలసిందిగా డీలర్లకు తెలపడంజరిగినది. వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించిన, అధిక ధరలకు విత్తనాలు అమ్మిన వారి పైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# సఖి వన్ స్టాప్ సెంటర్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** ములుగు జిల్లా కేంద్రంలోని సఖి వన్ స్టాప్ సెంటర్ లో ములుగు జిల్లా న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో సఖి వన్ స్టాప్ సెంటర్ ను సందర్శించి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ పాల్గొని మాట్లాడుతూ..వేధింపులకు గురైన వ్యక్తి గత సమస్యలతో సఖి కేంద్రానికి వచ్చే మహిళలను,బాలికలను న్యాయ పరమైన సూచనలు ఇస్తూ బాధితులకు మనో ధైర్యాన్నివ్వాలని,న్యాయ, వైద్య పరమైన సహకారం అందించాలని అన్నారు. అలాగే డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్ మాట్లాడుతూ..పోక్సో చట్టాల గురించి క్లుప్తంగా వివరించి,ఉచిత న్యాయం ఎలా పొందాలో అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏజిపి బాలుగు చంద్రయ్య,డిసిపిఓ ఓంకార్,సైకాలాజిస్ట్ పి.కిరణ్ కుమార్,డాక్టర్ డి.నమ్రత, పి.కృష్ణవేణి,టి.సంధ్య,నరేష్,సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల సంస్మరణ సభను విజయవంతం చేయండి

## సిపియుఎస్ఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ధైద వెంకన్న

తుంగతుర్తి, మే 30,(ప్రజా జ్యోతి): నేడు ములుగు జిల్లా కేంద్రంలో జరిగే సిపియుఎస్ఐ పార్టీ వ్యవస్థాపకులు కామ్రేడ్ మారోజు వీరన్న తో పాటు 145 మంది అమరవీరుల సంస్మరణ సభను విజయవంతం చేయాలని సిపియుఎస్ఐ పార్టీ దళిత బహుజన శ్రామిక విముక్తి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ధైద వెంకన్న శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.మా వాదాలో మా రాజ్యం ద్వారానే సబ్బండా కులాలకు రాజ్యాధికారం దక్కుతుందని అన్నారు.
ఇండియా కమ్యూనిస్టు విప్లవోద్యమ చరిత్రలోనే తొలిసారిగా కుల-వర్గ జంట పోరాటాన్ని ఎజండా చేసిన కుల, వర్గ పోరాట నాయకుడు కామ్రేడ్ మారోజు వీరన్న కుల జనాభా దామాషా ప్రకారం సకల సామాజిక రంగాలలో వాటా కేటాయించే సామాజిక న్యాయాన్ని మరియు ప్రతి కులంలో అత్యంత వెనుక బడిన వర్గాలకు మొదటి ప్రాధాన్యతను కల్పిస్తూ సమానత్వాన్ని పాటించే సామ్యవాదాన్ని ఏకకాలంలో అమలు చేసినపుడే ఈ దేశ పీడిత ప్రజల విముక్తి జరుగుతుందనే లక్ష్యంతో ఉద్యమ నిర్మాణం చేపట్టాడన్నారు.ఈ దేశ సామాజిక విప్లవకారులైన పూలే, అంబేద్కర్




ఆలోచనలతో జోడించి అభివృద్ధి పరిచాడనీ అన్నారు.ఉమ్మడి రిజర్వేషన్ల చక్రబంధంలో దళిత బహుజన కులాల ప్రజలను బంధించి సంక్షేమ పథకాలు ఎరవేసి రాజ్యాధికారం నిరాకరించి అగ్రకుల దోపిడీదారులె ఎక్కిన కుర్చీ దిగకుండా తమ మనువాద పాలన సాగించడం జరుగుతుందనీ వంజి వ ద్దా రం. ఎ న్ని క ల్లో మోసపూరితమైన వాగ్దానాలు, ఎన్నికల మ్యానిఫెస్టోలు అని ప్రజలను మోసం చేస్తున్న పార్టీలను ప్రభుత్వాలను ఎన్నికల సంఘం ఏమిచేయలేని స్థితిలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బు, మద్యం ప్రమేయంలేని ఎన్నికలను ప్రజలు కోరుకుంటున్నారు. అన్ని కులాలకు అధికారంలో భాగాస్వామ్యం కల్పించడంకోసం దళిత బహుజన కులాల ప్రజలు ఏకమై "మా ఓటు మాకు- మా సీటు మాకు" అనే నినాదముతో ఐక్యశక్తిగా ఎదిగి కుల ప్రజాస్వామిక రాజ్యాధికారం కోసం ముందుకు రావాలని సి పి యు ఎస్ ఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపునిస్తుందన్నారు.అందులో భాగంగానే నేడు ములుగు జిల్లా కేంద్రంలో ము జరిగే అమర వీరుల సంస్మరణ సభకు వీరన్న అభిమానులు, కార్మికులు, కర్షకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# మహిళా సాధికారత కోసం స్నేహిత ఉమెన్స్ ఆర్గనైజేషన్ కృషి

- మహిళల రక్షణకు చట్టాలను కఠినంగా అమలు చేయాలి
- మహిళలు అని రంగాల్లో రాణించాలి
- స్నేహిత ఉమెన్స్ ఆర్గనైజేషన్ చైర్మన్ మాతంగి శైలజ

కోదాడ టౌన్, మే 30 (ప్రజా జ్యోతి): మహిళా సాధికారతే స్నేహిత ఉమెన్స్ ఆర్గనైజేషన్ కోదాడ లక్ష్యమని ఆర్గనైజేషన్ చైర్మన్ మాతంగి శైలజ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలో స్నేహిత ఉమెన్స్





ఆర్గనైజేషన్ నాలుగో వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో మహిళా చైతన్యం సాధికారత కోసం కృషి చేస్తున్న మహిళలను సన్మానించి మాట్లాడారు. మహిళల రక్షణకు చట్టాలను కఠినంగా అమలు చేయాలన్నారు. విద్యతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని మహిళలు విద్యావంతులై ఆర్థిక స్వాలంబన సాధించి అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ సందర్భంగా కోదాడ పట్టణ సీఐ రజిత రెడ్డిని మున్సిపల్ కమిషనర్ రమాదేవి ప్రగతి మహిళా మండలి అధ్యక్షురాలు నూనె సులోచన రిటైర్డ్ ఎంప్లాయ్ యాతాకుల సుందర బాయమ్మలను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలోస్నేహిత ఉమెన్ ఆర్గనైజేషన్ చైర్మన్ మాతంగి శైలజ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు పండు పద్మ ఆర్గనైజేషన్ ఇన్చార్జి నోసిన లావణ్య మునగాల మండల అధ్యక్షురాలు శైలజ తదితరులు పాల్గొన్నారు.

# ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనకు మాజీ ఎమ్మెల్యే కిశోర్ విరాళం అందజేత

తుంగతుర్తి, మే 29,(ప్రజా జ్యోతి): తుంగతుర్తి మండలం గొట్టిపర్తి గ్రామంలో జూన్ 2 నుంచి 5 వరకు జరిగే శివాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపనకు మాజీ ఎమ్మెల్యే కిశోర్ విరాళం



అందజేశారు. శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ఆలయ కమిటీ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే కిశోర్ అందజేసిన రూ.25వేల విరాళం అందజేశారు. మాజీ ఎమ్మెల్యే కిశోర్ కు గ్రామస్తులు, కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్,రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు కిషోర్ గౌడ్,గొట్టిపర్తి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బర్ల సోమన్న నాయకులు తెడ్డు హరిబాబు,దూదిగాని లింగయ్య, బాలగాని ప్రవీణ్, దొంగరి వెంకన్న, తాళ్లపల్లి యాకన్న, రాజరికం వెంకటాచారి, చింతకుంట్ల సురేష్, పరశురాము, గునిగంటి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ని సన్మానించిన మున్నూరుకాపు సంఘం నేతలు

నిడమనూరు,మే30(ప్రజాజ్యోతి): నిడమనూరు మండలంలో నూతనంగా ఎస్ ఐగా బాధ్యతలు చేపట్టిన ఉప్పు సురేష్ ను శుక్రవారం మున్నూరుకాపు సంఘం మండల




నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన ఎస్ ఐ ఉప్పు సురేష్ మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు కలకోటి కొండల్, ప్రధాన కార్యదర్శి జల్లపల్లి బాలకోటి, గౌరవ అధ్యక్షులు మెరుగు మధు, ఉపాధ్యక్షులు బండారు సైదయ్య, గౌరవ సలహాదారు సంకురి రాంబాబు నాయుడు, మండల కోఆర్డినేటర్ బత్తుల సూరయ్య, సహాయ కార్యదర్శి తిరుపతిరావు, ప్రచార కార్యదర్శి కొత్తపల్లి యాదగిరి, కోశాధికారి ఆవుల నరేందర్, సలాది నాగయ్య, కొండారు చంద్రశేఖర్, మోరా శంకర్, కావేటి రాము, తదితరులు ,పాల్గొన్నారు.

# పుష్పాలంకరణలో పిల్లలమర్రి లక్ష్మీ నాథుడు

సూర్యాపేట రూరల్ మే 30(ప్రజా జ్యోతి): సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి లో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో శుక్రవారం సందర్భంగా అర్చకుడు ముడుంభై రఘువరన్ ఆచార్యులు స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.ఈ సందర్భంగా అర్చకుడు మాట్లాడుతూ జిల్లాలో ఉత్తర ముఖం కలిగిన పిల్లలమర్రి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారికి విశేషంగా భక్తుల సహకారంతో పుష్పాలంకరణ సేవను ప్రతి శుక్రవారం నిర్వహిస్తామని తెలిపారు.దివ్య శోభాయమానంగా దర్శనమిచ్చే లక్ష్మీ నాథుడను దర్శిస్తే కోటి జన్మల పుణ్యఫలం అన్నారు.బావిలో వెలసిన స్వామికి అభిషేకం ప్రీతి అని ప్రతి రోహిణి నక్షత్రం రోజున ఉదయం స్వామి వారి నిజ రూప దర్శనం తదుపరి పంచామృత అభిషేకం నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఉమ్మెంతల హరిప్రసాద్,ఆలయ చైర్మెన్ గుకంటి రాజబాబు రెడ్డి,కమిటీ సభ్యులు,భక్తులు ముడుంభై సారిక,పశ్య రాజశేఖర్ రెడ్డి మంజుల దంపతులు,గవ్వ అహల్య,మెరెడ్డి సువర్ణ,గుజ్జ శ్రీదేవి,గవ్వ విజయలక్ష్మీ,అంకం భిక్షం మల్లీశ్వరి తదితర భక్తులు పాల్గొన్నారు.



# నూజివీడు సీడ్స్ కంపెనీ సుబీజ్ కిసాన్ రైతులకు మాన్యువల్ సీడర్ ఉచిత పంపిణీ

నాంపల్లి, మే,30(ప్రజాజ్యోతి): నల్లగొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలో శుక్రవారం నూజివీడు సీడ్స్ కంపెనీ సుబీజ్ కిసాన్ రైతులకు మాన్యువల్ సీడర్ ను ఉచితంగా అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా విచ్చేసిన మండల వ్యవసాయాధికారి బండారు శివ మాట్లాడారు. నూజివీడు సీడ్స్ కంపెనీ అందించిన మాన్యువల్ సీడర్ ను సద్వినియోగం చేసుకొని రైతులు అధిక దిగుబడులు సాధించాలన్నారు.అనంతరం నూజివీడు సీడ్స్ కంపెనీ క్రాప్ మేనేజర్ సందీప్ పాటిల్ మాట్లాడుతూ అధిక దిగుబడులు సాధించాలంటే యంత్రాల వినియోగం పై అవగాహన కల్పించుకోవాలి అన్నారు. అలగే అసిస్టెంట్ జనరల్ మేనేజర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతి ద్వారా ఎన్ఎస్ఎల్ కంపెనీ విత్తనాలు వాడి మంచి దిగుబడి సాధించారు. అలాగే మేము అందించే మాన్యువల్ సీడర్ ను ఉపయోగించి అధిక మార్పులు, మార్కెట్ పరిస్థితులు, నేలలను బట్టి సాగు విధానం తెలుసుకోవచ్చన్నారు.




దిగుబడులు సాధించాలి అన్నారు. ఆర్ ఆర్ ఎం భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సుబీజ్ కిసాన్ యాప్, సుబీజ్ సరల్ యాప్ ఉపయోగించుకోవడం వలన వాతావరణ ఈ కార్యక్రమంలో సుబీజ్ కిసాన్ రైతులు ఏఈఓ సాయి కుమార్, డీలర్ సత్తయ్య, టి ఎల్ సైదులు, మరియు ఏంవో సతీష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పురాతన పద్ధతులకు తోడు సాంకేతికతోనే అధిక దిగుబడి : శ్రీదేవి

## రైతులకు సస్య రక్షణపై శాస్త్రీయ సూచనలు
## వానకాలం పంటలపై రైతులకు అవగాహన
## తక్కువ ఖర్చుతో అధిక దిగుబడికి శాస్త్రవేత్తల చిట్కాలు

చింతలపాలెం మే 30 ప్రజా జ్యోతి : రైతులు పంటలలో సస్య రక్షణ పాటించాలని భారతీయ వ్యవసాయ వరి పరిశోధన స్థానం ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ బి. శ్రీదేవి అన్నారు. మండలంలోని తమ్మవరం గ్రామంలో శుక్రవారం వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా రాబోయే వానకాలం పంటల సాగు




యాజమాన్య పద్ధతులు, సస్య రక్షణపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భూసార పరీక్ష కోసం మట్టిని సేకరించే విధానం, వివిధ జీవన ఎరువుల వాడక ప్రయోజనాలు, వాటి వినియోగం వల్ల రైతులకు కలిగే లాభాలను శాస్త్రవేత్తలు వివరించారు. ఎరువులను ఒకే దఫా గా కాకుండా మూడు నుంచి నాలుగు దఫాలుగా వినియోగించాల్సిన అవసరం, చెరువు మట్టిని పొలాల్లో వినియోగించడం వల్ల కలిగే ప్రయోజనాలు, పచ్చి రొట్టల పంటల అవసరం తదితర అంశాలపై వివరించారు. అధిక దిగుబడినిచ్చే విత్తన రకాలు, నూతన సాంకేతిక పద్ధతులు, యాంత్రీకరణ, డ్రోన్ వినియోగం, చీడపీడల యాజమాన్య పద్ధతులపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. "పురాతన పద్ధతులకు తోడు ఆధునిక సాంకేతికతను సమన్వయం చేయడం వల్ల తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చు," అని వారు అన్నారు. సేంద్రియ వ్యవసాయం, నీటి వనరుల సమర్థ వినియోగం, డ్రిప్ ఇరిగేషన్ పద్ధతులపై కూడా ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ వ్యవసాయ వరి పరిశోధన స్థానం ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ బి. శ్రీదేవి, కె.వీ.కె. గడ్డిపల్లి శాస్త్రవేత్త సీ.హెచ్. నరేష్, వ్యవసాయ అధికారి శశాంక్, విస్తరణ అధికారి సంధ్య, రావి, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 7 పవిత్ర బక్రీద్ పండుగ ఉన్నందున ఈద్గాల వద్ద మౌలిక వసతులు కల్పించాలి

## జిల్లా కలెక్టరు హనుమంతరావు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ


భువనగిరి,మే 30(ప్రజాజ్యోతి): శుక్రవారం రోజు యాదాద్రి జిల్లా కలెక్టర్ కార్యాలయం మినీ మీటింగ్,హాలులో బక్రీద్ పండుగ పురస్కరించుకొని శాంతి సంఘ సమావేశం జిల్లా కలెక్టరు అధ్యక్షతన నిర్వహించబడింది.ముందుగా మత పెద్దలు



మరియు మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ పాల్గొని మాట్లాడుతూ. భువనగిరి పట్టణం లోని అన్ని ఈద్గాల,వద్ద శానిటేషన్ పనులు నిర్వహించాలని. అన్నారు.అదే విధంగా ప్రతి ఇంట్లో ఖుర్బాని ఉంటుందని ఆ యొక్క చెత్త వేయడానికి, ప్లాస్టిక్ కవర్ లు,బకెట్ లను ఏర్పాటు చేయాలని మున్సిపాలిటీ అధికారులను కోరారు.పండుగ సమయంలో కరెంట్ పోకుండా చూడాలని విద్యుత్ అధికారులను కోరడం జరిగింది.ముఖ్యంగాదున్నపోతులను తరలించే సమయం లో కొన్ని అసాంఘిక శక్తులు శాంతి భద్రత లకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తు న్నారని వారిని నిరోధించాలని పోలీసు శాఖను కోరారు. ప్రశాంతంగా పండుగ జరిగేటట్లు అధికారులు ప్రజలందరూ సహకరించాలని కోరారు.పై విధంగా చేసిన సూచనలు,సలహాలను కలెక్టర్ హనుమంత్ రావు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. బక్రీద్ పండుగను దృష్టిలో పెట్టుకుని ఎలాంటి సమస్యలు ఉత్పన్నం,కాకుండా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. నమాజ్ వేళలో కరెంటు ఉండేలా చూడాలన్నారు.కరెంట్ మంచినీరు వంటి మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు.మసీదుల వద్ద పరిష్టమైన పారిశధ్య చర్యలు చేపట్టాలని,చెత్త బండ్లు అందుబాటులో ఉంచాలని, చెడు వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ఇంటింటికి వేస్టేజ్ కవర్లు పంపిణీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మంచినీరు సౌకర్యం కల్పించాలని,వీధి దీపాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని,విద్యుత్అంతరాయం లేకుండా చూడాలని, ముఖ్యంగా ప్రార్ధనా సమయాలలో విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని ఆదేశించారు.వార్డులలో మంచినీరు,సమయానికి వచ్చే లా చూడాలన్నారు.మంచి నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పశువులను తరలించడానికి, వాటిని వధించడానికి ముందు తప్పనిసరిగా పశు వైద్యాధి కారిచే ధ్రువీకరణ పొందాలని అన్నారు.బక్రీద్ పండుగ దృష్ట్యా వెటర్నరీ వైద్యులు అందుబాటులో ఉండాలని ఫిర్యాదులు వచ్చిన వెంటనే క్షేత్రస్థాయికి వెళ్లి శాంతిభద్రతల సమస్యలు పరిష్కరించాలన్నారు.చెక్ పోస్ట్ ల వద్ద రెవెన్యూ పోలీస్ వెటర్నరీ అధికారులు నిరంతరం నిగా ఉండేలా పర్యవేక్షణ జరపాలన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా,సోదరభావంతో ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగకు జరుపుకోవాలని తెలిపారు.పండగ దృష్టిలో పెట్టుకొని అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈద్గాల వద్ద మెడికల్ సిబ్బంది అందు బాటులో ఉండాలని వైద్య శాఖ,అధికారిని ఆదేశించారు. మత సామరస్యానికి ప్రతీక గా జిల్లాను నిలపాలన్నారు. డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ అక్షాంశ్ యాదవ్ మాట్లాడుతూ పవిత్ర బక్రీద్ పండుగ,ఉన్నందున మసీదుల వద్ద అన్ని ఏర్పాట్లు చేస్తామని,బక్రీద్ పండుగ రోజులలో పూర్తి బందోబస్తు ఉంటుందని,ప్రతి రోజు పెట్రోలింగ్ నిర్వహిస్తామని, సెక్యూరిటీ ఏర్పాట్లు చేస్తామని అందరి సహకారంతో సామరస్య వాతావరణంలో బక్రీద్ పండగను నిర్వహిం చుకోవాలని అన్నారు.బక్రీద్ పండుగ రోజున మసీదుల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుం దన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ ఏసిపి లక్ష్మీ నారాయణ,భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి డిపిఓ సునంద, జిల్లా పశు వైద్య శాఖ అధికారి యాదయ్య,మత పెద్దలు ఎండీ షరీఫ్,గోదాం షరీఫ్ ఇమ్రాన్,ఇస్తియాక్ సంబంధిత అధికారులు మరియు మైనారిటీ పాల్గొన్నారు.

# నాంపల్లిలో సాధారణ గ్రామసభ నిర్వహణ

నాంపల్లి,మే,30(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణలో మండల ప్రత్యేకాధికారి ఎస్. ఝాన్సీ అధ్యక్షతన శనివారం సాధారణ




గ్రామసభ నిర్వహించబడునని స్థానిక పంచాయతీ కార్యదర్శి వెంకటేశం వెల్లడించారు. ఈ సభలో మౌలిక సదుపాయాలు పారిశుద్ధ్యం, మంచినీరు, విద్యుత్, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు, నర్సరీలో మొక్కల ప్లాంటేషన్ తదితర అంశాలపై గ్రామసభ నిర్వహణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు, మహిళా సంఘ సభ్యులు, ఉద్యోగులు, నాయకులు యువజన సంఘం నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# రజతోత్సవ సభకు తరలిరావాలి: టీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి మూడ వేణు

చిట్యాల మే 30 (ప్రజా జ్యోతి)
హైదరాబాద్ జలవిహార్ లో శనివారం తెలంగాణ జర్నలిస్టు ఫోరం రజతోత్సవ సభ



కు జర్నలిస్టు లు స్వచ్ఛందం గా తరలివచ్చి జయప్రదం చేయా లని టీయూడబ్ల్యూజె(హెచ్ 143) నల్లగొండ జిల్లా కార్యదర్శి మూడ వేణు కోరారు. చిట్యాలలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ టీజెఎఫ్ ఆవిర్భవి%శీ%చి ఈనెల 31 తో 25 సంవత్సరాల ను పూర్తి చేసుకుంటున్న సందర్భంగా రజితోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లో జలవిహార్ లో నిర్వహించే రజతోత్సవ సభకు జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్ ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లా నుండి జర్నలిస్ట్ సోదరులు పెద్ద ఎత్తున కదలి రావాలని వారు పిలుపుని చ్చారు.

# ఫ్లైఓవర్ కోసం బైపాస్ ఎక్కిన గ్రామాల ప్రజలు

## వందలాదిమంది మృతి చెందారని ఆవేదన
## మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి స్పందించి ఫ్లై ఓవర్ నిర్మించాలని విజ్ఞప్తి

కోదాడ టౌన్, మే 30(ప్రజా జ్యోతి): కోదాడ కట్టకొమ్ముల గూడెం గ్రామాల



మధ్య కోదాడ శివార్లలో బైపాస్ రోడ్డు పై ఫ్లై ఓవర్ నిర్మించాలని బాబు నగర్ రామాపురం నరసింహపురం కట్ట కొమ్ముల గూడెం ఆర్లగూడెం రామచంద్ర నగర్ కొండాపురం ఉత్తం పద్మావతి కాలనీ తదితర గ్రామాల ప్రజలు వందలాదిమంది బైపాస్ రోడ్డుపై శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు మాట్లాడుతూ నిత్యం ఈ రోడ్డుపై నుండి వందలాది మంది ప్రజలు ఆయా గ్రామాల నుండి కోదాడకు విద్యా వైద్యం ఉపాధి కోసం వచ్చి వెళుతుంటారని రోడ్డు దాటేటప్పుడు వేగం వచ్చే వాహనాలు ఢీకొని వందలాది మంది ప్రాణాలు గాలిలో కలిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు ఇంటి నుండి బయలుదేరిన వ్యక్తి ఈ రోడ్డు దాటి ఇంటికి వచ్చేవరకు గ్యారెంటీ లేదని కన్నీటి పర్యాంతమయ్యారు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని రోడ్డు దాటాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు గత ప్రభుత్వంలో కూడా ఫ్లై ఓవర్ నిర్మించాలని అనేకసార్లు ఆందోళన చేసినప్పటికీ పట్టించుకోలేదని వాపోయారు ప్రస్తుతం అధికారంలో ఉన్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి చొరవ చూపి బైపాస్ రోడ్డుపై ఫ్లై ఓవర్ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. కాగా వందలాది మంది మహిళలు పురుషులు రోడ్డుపై బైఠాయించడంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ అయింది విషయం తెలుసుకున్న సీఐ శివశంకర్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు బాధితులతో మాట్లాడి ధర్నా విరమింప చేశారు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రాయబారపు వెంకటేశ్వర్లు పాయలు కోటేశ్వరరావు భారత వికలాంగుల రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ వివిధ పార్టీల నాయకులు మాజీ సర్పంచ్ నిగడాల వీరయ్య తిపిరి శెట్టి సత్యమయ్య చారి సందీప్ అయి నాల ఉపేందర్ నాగేశ్వరరావు వెంకటేశ్వర్లు బొబ్బయ్య తిప్పిరి శెట్టి వీరయ్య రాయబారపు రాజేష్ పది గ్రామాల ప్రజలు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బీర్కూరు ప్రాథమిక ఆసుపత్రినీ
# పరిశీలించిన జిల్లా వైద్య అధికారి





**ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ మే 30** బీర్కూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి లోపల అన్ని గదులు, పరిసరాలు చూసి సంతృప్తి వ్యక్తం, చేశారు. సిబ్బంది పేషెంట్లకు అందుబాటులో ఉండాలన్నారు. వచ్చేది వర్షా కాలం సీజన్ కావడంతో సంబవించే వ్యాధుల గురించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పలు సూచనలు చేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అన్ని విధాలుగా తోడ్పాటు

– ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి

– కలెక్టర్‌తో కలిసి సామూహిక ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ



**బోధన్, ప్రజాజ్యోతి, మే 30 :** నిరుపేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయాలనే బృహత్తర సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తోందని ప్రభుత్వ సలహాదారు, బాన్సువాడ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి ముందుకు వచ్చే లబ్దిదారులకు ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తామని భరోసా కల్పించారు. నిజామాబాద్ జిల్లా బాన్సువాడ శాసన సభ నియోజకవర్గంలోని పోతంగల్ మండలం హంగర్గఫారంలో 40 మంది లబ్దిదారులకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శుక్రవారం ఆయన సామూహిక భూమి పూజ చేశారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో తదితరులతో కలిసి పోచారం ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. కోటగిరి, పోతంగల్ మండలాలకు చెందిన 510 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ పత్రాలు (ప్రొసీడింగ్స్) అందజేశారు. అంతకుముందు కోటగిరి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా నిర్మించిన మోడల్ ఇంటిని సందర్శించి లాంఛనంగా ప్రారంభించారు. 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో రూ. 5 లక్షల లోపు వ్యయంతో ప్రణాళికాబద్ధంగా పూర్తి చేసిన ఇంటి నిర్మాణ ఖర్చు, పనుల వివరాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మోడల్ ఇంటిని సందర్శింపజేసి, నిర్ణీత వ్యయంతో ఇల్లు నిర్మించుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. హంగర్గఫారంలో ఏర్పాటు చేసిన సభలో ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, సమాజంలో ధనికులు, పేదలు ఎవరైనా సరే సుఖంగా జీవించాలంటే ఇల్లు, ఇల్లాలు ఎంతో అవసరం అవుతాయని అన్నారు. దీనిని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ పథకం కింద పేదలకు ఇళ్ల నిర్మాణాలకు రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తోందని అన్నారు. ఈ నిధులను లబ్ధిదారులు ఒక్క నయాపైసా కూడా తిరిగి కట్టాల్సిన అవసరం లేదని సూచించారు. ఇళ్ల మంజూరీ కోసం ఎవరికీ ముడుపులు ఇవ్వకూడదని, అధికారుల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా అర్హులైన పేదలను గుర్తించి దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని పోచారం తెలిపారు. కుల మతాలు, రాజకీయాలకు అతీతంగా అర్హత ప్రాతిపదికన లబ్దిదారుల ఎంపిక జరుగుతుందని స్పష్టం చేశారు. పొరుగున ఉన్న మహారాష్ట్ర లో అక్కడి ప్రభుత్వం ఒక్కో ఇంటి నిర్మాణానికి కేవలం లక్షా 25.వేల రూపాయలను మాత్రమే ఇస్తోందని, భారత దేశంలోనే మరెక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందని అన్నారు. లబ్దిదారులకు ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను ఉచితంగా అందించేలా, తక్కువ ధరకు ముడి సరుకులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఇళ్ల నిర్మాణాల ప్రగతిని నిశితంగా పర్యవేక్షిస్తూ, లబ్దిదారులకు సహకారం అందించాలని సూచించారు. ఇదివరకు రాష్ట్రంలోనే అత్యధికంగా బాన్సువాడ నియోజకవర్గంలో 11 వేల రెండు పడక గదుల ఇళ్లను నిర్మించి, పేదలకు అందించామని గుర్తు చేశారు. అదే తరహాలో ప్రస్తుతం అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి వాటి నిర్మాణాలు పూర్తి చేసుకునేలా కృషి చేస్తున్నామని అన్నారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, తొలి విడతలో ప్రభుత్వం నివేశన స్థలాలు కలిగి ఉన్న వారికి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తోందని తెలిపారు. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలో మొదటి విడతగా 3500 చొప్పున మంజూరు చేయడం జరిగిందని అన్నారు. లబ్ధిదారులు చేపట్టే ఇంటి నిర్మాణ దశలను అనుసరిస్తూ నాలుగు విడతలలో రూ. ఐదు లక్షలను వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తుందని సూచించారు. బేస్మెంట్ లెవెల్ వరకు నిర్మాణం పూర్తి అయిన వెంటనే ఒక లక్ష రూపాయలు, రూఫ్ లెవెల్ కు మరో లక్ష రూపాయలు ఖాతాలో జమ చేస్తుందని అన్నారు. రూఫ్ వేశాక రెండు లక్షల రూపాయలను, నిర్మాణం పూర్తయ్యాక మిగతా లక్ష రూపాయలు ఖాతాలో జమ చేస్తుందని సూచించారు. మంజూరీలు అందుకున్న లబ్దిదారులు ఎలాంటి అపోహలకు లోను కాకుండా తక్షణమే నిర్మాణ పనులు ప్రారంభించాలని హితవు పలికారు. ఈ పథకానికి నిధుల కొరత లేదని, పైలెట్ గ్రామాలలో రూఫ్ లెవెల్, లెంటల్ లెవెల్ వరకు నిర్మాణాలు పూర్తి చేసుకున్న 355 మందికి ఇప్పటికే వారి ఖాతాలలో డబ్బులు జమ చేశామని కలెక్టర్ తెలిపారు. అధికారులు ఇళ్ల నిర్మాణాలు నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రతీ సోమవారం నిర్మాణ దశలను బట్టి లబ్దిదారుల ఖాతాలలో డబ్బులు జమ చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమాలలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## 50 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి





**ఆర్సి మే 30 ప్రజాజ్యోతి నిజామాబాద్ రూరల్** జక్రాంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే భూపతి రెడ్డి సహకారంతో మా గ్రామానికి 50 ఇండ్లు మంజూరు అయినవి కావున జక్రాన్ పల్లి గ్రామ లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను ఇందిరమ్మ కమిటీ సభ్యులు సొప్పరి వినోద్ కాటిపల్లి నర్సారెడ్డి బంగ్లా వసంతరావు బూస లావణ్య శ్రీధర్ నట్ట నవీన తిరుపతి చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎక్స్ ఎన్ పి టి సి గంగారెడ్డి అక్బర్ ఖాన్ గన్న చిన్న గంగారం సాయిలు తిట్ల అనిల్ సుకూర్ మాడవేరి శంకర్ సో ప్పరి సుధీర్ ప్రభాకర్ పంచాయతీ సెక్రటరీ గంగాధర్ రాజు మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యే భూపతి రెడ్డి కి ధన్యవాదాలు తెలపడం జరిగింది

## భవన నిర్మాణ దశలో ఉండి అనుమతులు లేకుండా
### సీబీఎస్సీ పాఠశాల అంటూ అక్రమంగా అడ్మిషన్లు తీసుకుంటున్న వాటిపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాజ్యోతి న్యూస్ నిజామాబాదు ఆర్ సి** ఏ ఐ ఎస్ ఏ నిజామబాద్ నగరంలో కంఠేశ్వర్ బైపాస్ రోడ్ ప్రాంతంలో గల శ్రీచైతన్య సీబీస్ ఇపాఠశాల అంటూ , అలాగే పేసిడెన్సిఆరావలి సీబీస్ ఇఅంటూ భవన నిర్మాణ దశలోనే ఉండి విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను మోసపూరిత ప్రకటనలు చేస్తూ మాయ మాటలు చెప్పి అక్రమ అడ్మిషన్లకు పాల్పడుతున్నారు వీరిపై చర్యలు తీసుకోవాలని ఈరోజు ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ఏ ఐ ఎస్ ఏ ఆధ్వర్యంలో రూరల్ మండల విద్యాశాఖ అధికారి ఎమ్ ఇ ఓకార్యాలయంలోనీ సిబ్బందికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ఐస జిల్లా ప్రధాన కార్యదర్శి జ్వాల మాట్లాడుతూ శ్రీ చైతన్య సీబీఎస్ఈ, ప్రెసిడెన్సి ఆరావాలి క్యాంపస్ నిర్మాణ దశలోనే ఉండి విచ్చలవిడిగా హోడింగ్ లు, ప్రకటనలు, కరపత్రాలు రకరకాల కలర్లతో ఏర్పాటుచేసి మాకు సీబీఎస్ఈ అనుమతులు ఉన్నాయ్ అంటూ విద్యార్థుల తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి , వారి వద్ద నుండి అడ్మిషన్లకు పాల్పడుతూ జనాలను మోసం చేయడం జరుగుతుందని కార్పొరేట్ శ్రీ చైతన్య గతంలో కూడా ఎన్నో అక్రమాలకు పాల్పడిందని విద్యాశాఖ అధికారులు చర్యలు కూడా గతంలో తీసుకోవడం జరిగిందని ఇన్ని సార్లు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న యాజమాన్యాలపై జిల్లా విద్యాశాఖ అధికారి డి ఈ ఓ వాటికి ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదని ఒకవేళ అనుమతులు ఇస్తే వారు అనేకమైనటువంటి ఇబ్బందుల గురి చేస్తూ అనేక అక్రమాలకు పాల్పడడం జరుగుతుందని నిర్మాణ దశలో ఉన్నటువంటి బిల్డింగ్లలో అనుమతులు ఇస్తే ఊరుకోమని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం.

## 14 రకాల పంటలకు మద్దతు
## ధర పెంపు నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి మే 30.** దేశంలో రైతాంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రధాని నరేంద్ర మోడీ 14 రకాల పంటలకు మద్దతు ధర పెంచడంతో రైతుల కుటుంబాలలో ఆనందంవెల్లి విరుస్తుందని కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం 14 ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధర పెంచి క్యాబినెట్ ఆమోదం పొందినందుకు ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి భాజపా నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా భాజపా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులను అభివృద్ధిపరిచేందుకు పండించిన పంటలకు కనీస మద్దతు ధర పెంచడం వల్ల వ్యవసాయం పట్ల రైతులకు ఆసక్తి కనబరిచినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కోనాల గంగారెడ్డి, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, చిదురు సాయిలు బిజెపి రూరల్ అధ్యక్షులు మజ్జిగ శ్రీనివాస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చిరంజీవి ఉమేష్ బీర్కూరు మండల ప్రధాన కార్యదర్శి యోగి కౌన్సిల్ సభ్యులు తృప్తి ప్రసాద్ , చీకట్ల రాజు, కిషన్ మోర్చామండల అధ్యక్షులు కొండని గంగారం రామకృష్ణ సాయి రెడ్డి దత్తు సాయి అంజయ్య అనిల్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఖబర్దార్ నా పేరు చెప్పి ఎవరైనా వసూళ్లకు పాల్పడితే
## ఎంతటి వారైనా సరే పార్టీ నుండి సస్పెండ్ చేస్తాం

– ప్రజలకు ఏ సమస్య ఉన్న నేరుగా కలవండి

– కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి



**ఆర్మూర్ మే 30 ఆర్ సి (ప్రజాజ్యోతి)** ప్రజా ప్రతినిధులు గాని కార్యకర్తలు గాని నా పేరు చెప్పి అధికారుల పైన జూలుం చేయడం గాని డబ్బులు వసూలు చేయడం గాని ఎవరైనా ఎంతటి వారైనా సరే వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేసి చర్యలు తీసుకుంటామని నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం రోజున పివిఆర్ భవన్లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న పథకాలు ప్రజలకు నేరుగా చేరుతాయని ఎవరు కూడా మధ్యవర్తులను నమ్మకూడదని నమ్మి డబ్బులు ఇవ్వవద్దని ఆయన నియోజకవర్గ ప్రజలకు సూచించారు. అలాగే బుధవారం రోజున కలెక్టరేట్లో జరిగిన సమావేశంలో ఇంచార్జ్ మినిస్టర్ జూపల్లి కృష్ణారావు ప్రజల సమస్యల గురించి సమావేశం నిర్వహించారు. దానిలో ముఖ్యంగా ఇందిరమ్మ ఇల్లుల నిర్మాణం,రాజీవ్ యువ వికాసం, దాన్యం కొనుగోళ్లపై నియోజకవర్గంలో ఎలా జరుగుతుందో అని అడిగి తెలుసుకున్నారని అన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలో 3143 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఇప్పటికే 800 ఇల్లులు ముగ్గు వేసి పని ప్రారంభించడం జరిగిందని కొన్ని గ్రామాలలో మొదటి విడత లక్ష రూపాయలు బ్యాంకులోకి అర్హులకు వచ్చాయని తెలిపారు. మిగతా ఇల్లులు కూడా త్వరలో ప్రారంభించి పనులు పూర్తయ్యేలా చూస్తామన్నారు అలాగే కొంతమంది పేద ప్రజలకు ఇల్లు కట్టుకోవడానికి ఇబ్బందిగా ఉంటే మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇప్పిస్తామని తెలిపారు. రాజీవ్ యువ వికాసం మొదటి విడతలో 50,000,ఒక లక్ష రూపాయలు అరువులు ఉన్న వారికి జూన్ రెండవ తారీఖున పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈసారి వరి ధాన్యం పంట ఎక్కువ సాగు రావడంతో కాటా లేట్ అయిందని దాంతో కొద్దిగా ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు వచ్చాయని అయినా సరే ప్రతి ధాన్యం గింజ వరకు ప్రభుత్వమే



కొనుగోలు చేసి రైస్ మిల్లర్లతో ఏమైనా ఇబ్బంది ఉంటే ప్రభుత్వమే మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తుందని ఆయన తెలిపారు. గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో దినపత్రికలలో హేమంత చారి అనే వ్యక్తి దొంగ డాక్యుమెంట్లు పట్టాలు సృష్టించి బ్యాంకు లోన్లు ఇప్పిస్తున్నారని వార్తల్లో కథనం లు చదవడం జరిగిందని ఆ కథనాలపై ఎంక్వయిరీ చేయించగా మాజీ ఎమ్మెల్యే సోదరుడు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కి ఎస్ బి ఐ బ్యాంకులో నాలుగు కోట్ల 10 లక్షల రూపాయల లోని ఇప్పించడం జరిగిందని అంతేకాకుండా హేమంత్ చారి, దగ్గర దొంగ పత్రాలు సృష్టించి లోన్లు పొందిన వారు చాలామంది ఉన్నారని తెలిసిందని దీనిపై ఏసీపీతో మాట్లాడడం జరిగిందని అలాగే దీనిపై సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకునే విధంగా చూడాలని సిపిని కూడా కోరడం జరిగిందని అని అన్నారు.

# వృద్ధాశ్రమంలో ఆరోగ్య శిబిరం



**ప్రజాజ్యోతి న్యూస్ ఆర్మూర్** ఆర్మూర్ మండలంలోని అంకాపూర్ లో గల లాలన వృద్ధాశ్రమము మరియు పొద్దుటూరి సదానంద్ రెడ్డి వృద్ధాశ్రమంలో దేగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ హయేషా మాట్లాడుతూ లాలన వృద్ధాశ్రమంలో 33 మందికి మరియు పొద్దుటూరి సాదానంద రెడ్డి వృద్ధాశ్రమంలో 40 మంది వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో బిపి, షుగర్ మరియు ఇతర చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా ప్రతిరోజు చిన్న చిన్న యోగ ఆసనాలు, వ్యాయామం చేయాలని వృద్ధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ వల్లి, ఆరోగ్య కార్యకర్తలు రాజ్యలక్ష్మి, రేఖ ఆశ కార్యకర్తలు జయలక్ష్మి, విజయ వృద్ధులు తదితరులు పాల్గొన్నారు

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి: సిహెచ్ఓ గిరిబాబు



**ప్రజాజ్యోతి న్యూస్** పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలిప్రజలు తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సి హెచ్ ఓ గిరిబాబు సూచించారు శుక్రవారం పట్టణ పరిధిలోని మామిడిపల్లి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు మొదలైనందున ఇంటి పరిసరాలలో పూల కుండీలు, కూలర్లు, కొబ్బరి బొండాలు, పాత టైర్లలో నీరు నిలవకుండా చూసుకోవాలని తెలియజేశారు. ఇంటింటికీ తిరుగుతూ అవగాహన కల్పించారు. కుండీలు, కూలర్లు, పాత టైర్లలో నిల్వ నీటి ని శుభ్రం చేయించారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు జక్కుల మోహన్, శ్యామల, ఆశా కార్యకర్తలు మమత, నవ్య, రమ అరుణ శిరీష తదితరులు ఉన్నారు.

## నవనాతపురం ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

– జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని హామీ




**ఆర్మూర్,మే 30 ఆర్ సి (ప్రజాజ్యోతి)** ఆర్మూర్ పట్టణంలో గల ప్రెస్ క్లబ్ భవనంలో శుక్రవారం నిర్వహించిన నవనాథపురం ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నికలను ఎన్నికల అధికారులు సుంకరి గంగా మోహన్,యమ్మాజీ చరణ్ గౌడ్, ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అధ్యక్షుడు బరిలో ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ వేయగా భారీ మెజారిటీతో సంజీవ్ పార్థం, గెలుపొందడం జరిగింది. ఉపాధ్యక్షుడిగా గంధం చిరంజీవి, ప్రధాన కార్యదర్శిగా తమ్మి వినోద్ ,సంయుక్త కార్యదర్శిగా ముఖేష్, కోశాధికారిగా లిక్కీ శ్రావణ్ కుమార్, ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు తెలియజేశారు. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికలకు 100% ఓటింగ్ జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. తన గెలుపు కోసం కృషిచేసిన ప్రతి ఒక్కసభ్యుడికి కృతజ్ఞతలు తెలిపారు. గెలుపోటములు పక్కన పెట్టి ప్రెస్ క్లబ్ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం నిబద్ధతతో పని చేస్తామని తెలిపారు. నూతనంగా గెలుపొందిన కార్యవర్గ సభ్యులకు పాత్రికేయులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి
## భూమి పూజ, ప్రొసీడింగ్ కాపీ అందజేత

– కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి



**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిధి మే 30** పెద్ద కొడపగల్ మండల పరిధిలోని కాస్లాబాద్ గ్రామములో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు మహేందర్ రెడ్డి,హైమద్ తో కలసి భూమి పూజ చేసి, ప్రొసీడింగ్ కాపీ అందజేశారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ..“కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదల పక్షాన నిలుస్తోంది. వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోంది” అని తెలిపారు.జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మీకాంతరావ్ ఆదేశాల మేరకు లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన నమూన వేయడం జరిగిందాని తెలిపారు. హైమాద్ మాట్లాడుతూ... పేదలకు గృహ సౌకర్యం కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోంది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుంది అన్నారు.గ్రామములో మంజూరైన ప్రతి ఒక్కరు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణము చేపటి, పనులు తొందరగా పూర్తి చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మీకాంత్ రెడ్డి, కార్యదర్శి,నాయకులు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# అక్షరం ఒక ఆయుధం

– జిల్లా విద్యాశాఖాధికారి అశోక్



**నిజామాబాద్ అర్బన్, ప్రజా జ్యోతి, మే 30 :** అక్షరం ఒక ఆయుధం అని సంపూర్ణ అక్షరాస్యత కోసం ఒక ఉద్యమంలా కృషి చేసిన అక్షరకిరణం 1991 అక్షర కళాయాత్ర కళాకారుల సేవలు మరువలేనివి అని జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ కుమార్ అన్నారు.నిజామాబాద్ నగరంలోని తిలక్ గార్డెన్ లో గల న్యూ అంబేద్కర్ భవన్ లో శుక్రవారం జరిగిన 1991 అక్షర కిరణం కళాకారుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ముఖ్యాతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి అక్షర కిరణం స్ఫూర్తితో తన తల్లి సరస్వతమ్మకు అక్షరాలు నేర్పించామని ఆయన గుర్తు చేసుకున్నారు. జిల్లా విద్యాశాఖ ఆద్వర్యంలో వయోజన విద్య కార్యక్రమం చేపడుతున్నట్లు దీన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి,వయోజన విద్య ఉపసంచాలకులు గోవింద రావు, తెలంగాణ సాంస్కృతిక కేంద్రం %ూూఖ% రాష్ట్ర కార్యదర్శి భూపతి వెంకటేశ్వర్లు,మాజీ మున్సిపల్ చైర్మన్ ముక్క దేవేంద్ర గుప్త,తాటి వీరేశం,పి సుధాకర్ రావు,సభాధ్యక్షులు సి ర్స లింగం, రెడ్డి రాజయ్యలతో పాటు మాజీ వయోజన విద్య ప్రాజెక్టు అధికారి ఏ జగదయ్య,ఆల్ పెన్షనర్స్ జిల్లా కార్యదర్శి కే.రామ్మోహన్ రావు తదితరులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో అక్షర కళాయాత్ర 16 బృందాలు దాదాపుగా 300 మంది కళాకారులు పాల్గొన్నారు.కళాకారులకు ఘనంగా సన్మానించారు.






# సన్న రకం వడ్లకు బోనస్ కలెక్టర్

- గతంలో కంటే ఈ సీజన్లో సుమారు 30,000 వేల మెట్రిక్ టన్నుల అదనంగా ధాన్యం కొనుగోలు.
- ఈ రబీ సీజన్లో 2.90.414 మెట్రిక్ టన్నుల ధాన్యం ఇప్పటి వరకు కొనుగోలు
- 69,800 మంది రైతులకు ప్రయోజనం
- 555.79 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో వేగంగా చెల్లింపు.
- 236 కేంద్రాలు కొనుగోలు పూర్తిచేసుకుని ముగిం చాం
- కొనుగోలు చేసిన ధాన్యానికి వేగంగా డబ్బులు చెల్లించడం లక్ష్యం
- రైతులు ఆర్థికంగా బలోపేతం
- వ్యవసాయ రంగం అభివృద్ధికి దోహదపడేలా విశేష కృషి
- ధాన్యం సేకరణ, రవాణాపై అధికారులు తీసుకుంటున్న చర్యలపై రైతులు సంతృప్తి
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి) మే 30 :
మెదక్ జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగంగా జరుగుతుందని కొనుగోలు చేసిన డబ్బులు త్వరితగతిన చెల్లించడం ద్వారా రైతులు ఆర్థికంగా బలోపేతం అవుతున్నారని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం పాపన్నపేట మండలంలో
మిన్పూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో ఉన్న ప్రస్తుత పరిస్థితులను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించి కేంద్రాల నిర్వాహకులు, రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడం ద్వారా, రైతులు తమ ధాన్యాన్ని త్వరగా అమ్మగలుగు తున్నారు. అని తెలిపారు.సన్న వడ్లకు బోనస్ కూడా మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.
ధాన్యం కొనుగోలు రవాణా సంబంధిత విషయాల్లో



రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. వ్యవసాయ రంగం అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత రబీ 2023-24 సీజన్లో ఈరోజు వరకు 2,62,286 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 464.35 కోట్లు చెల్లింపులు జరిగాయని 53,439 మంది రైతులకు ప్రయోజనం చేకూరిందని తెలిపారు. ఈ సంవత్సరం రబీ సీజన్లో మే 30 వ తేదీ నాటికి జిల్లాలో 2,90,414 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి 555.79 కోట్ల రూపాయలు రైతులకు చెల్లింపులు జరిగాయన్నారు. 69,800 మంది రైతులకు లబ్ధి చేకూరింది అన్నారు. పూర్తిస్థాయిలో జిల్లా , యంత్రాంగం ధాన్యం కొనుగోళ్లపై నిమగ్నమై ఉందని రైతులు ఎలాంటి భయాందోళనలకు చెందాల్సిన అవసరం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో పాపన్నపేట తాసిల్దార్ సతీష్ సంబంధిత ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**-టియు జెఎసి సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్**

రాయపోల్ మే 30 ప్రజా జ్యోతి
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేసి ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. శుక్రవారం గజ్వేల్ సమీకృత కార్యాలయ భవనంలో టియూ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు వేముల యాదగిరి, ప్రధాన కార్యదర్శి డోలక్ యాదగిరిలతో కలిసి గజ్వేల్ ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం పోరాటాల త్యాగాల చరిత్ర అని, 1969 తొలిదశ ఉద్యమంలో 369 మంది, మలిదశ ఉద్యమంలో 1200 మంది రాష్ట్ర సాధనలో అమరులయ్యారన్నారు. అమరవీరుల త్యాగ ఫలితంగా సిద్ధించిన రాష్ట్రంలో ఉద్యమకారుల బతుకులు చిత్రమైపోయాయన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు హామీలు ఇచ్చిందన్నారు. ఆ హామీలను అమలు చేయాలని




డిమాండ్ చేశారు. ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం వారికి గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు. ఉద్యమకారులకు 250 గజాలలో ఇంటి స్థలంతో పాటు నాలుగు గదుల ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. నెలకు 30 వేల పెన్షన్ ఇవ్వాలన్నారు. మలిదశ ఉద్యమంలో అమరులైన 1200 మంది ఉద్యమకారులలో సగం మందికే గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది లక్షల ఆర్థిక సాయం చేసిందని, మిగతా ఉద్యమకారులకు ఆర్థిక, ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. 100 ఎకరాలలో అమరవీరుల స్మృతివనం ఏర్పాటు చేయాలన్నారు. అమరుల కుటుంబాలకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ఉద్యమకారులకు ఉచిత బస్సు పాసులు అందజేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఉద్యమకారుల కుటుంబాలకు విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో 2 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఉద్యమకారుల కుటుంబాలకు 50 శాతం సబ్సిడీతో కూడిన కోటి రూపాయల వ్యాపార నిమిత్తం ఆర్థిక సహాయం అందించాలన్నారు.రాష్ట్ర సాధనలో కీలకపాత్ర వహించిన కళాకారులకు ప్రభుత్వ ఉద్యోగం, ఉపాధి అవకాశాలు కల్పించి సాంస్కృతిక పాలసీని ప్రకటించాలన్నారు. అన్ని జిల్లా కేంద్రాలలో అమరవీరులకు గుర్తుగా స్మారక భవనం నిర్మించాలన్నారు. ఉద్యమకారులకు 20 లక్షల సామాన్య ప్రమాద బీమా సహకారం కల్పించాలన్నారు.ఈ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కళాకారుల వేదిక రాష్ట్ర కోశాధికారి గంగి రాజు, చంద్రకళ, నరసన్న, బాలరాజ్, కనుక ప్రసాద్ దోమ రాజు, పుట్ట రాజు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయనిధి వరం

**బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మంచిది స్వామి**

రాయపోల్ మే 30 ప్రజా జ్యోతి.
రుపేద కుటుంబాలకు ఆపద సమయంలో సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా నిలుస్తుందని రాయపోల్ మండల బిజెపి అధ్యక్షులు మంకిడి స్వామి అన్నారు. ఈ సందర్భంగా



మాట్లాడుతూ మెదక్ ఎంపీ మాధవ నేని రఘునందన్ రావు ఆదేశాల మేరకు రాయపోల్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు రాయపోల్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన వారికి ఒక్క లక్ష 77 వేల 500 రూపాయల సీఎం సహాయనిది చెక్కులను బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మంకిడి స్వామి అందజేశారు ఎల్కల్ గ్రామానికి చెందిన జాల భావన కు రు 24 వేల రూపాయల చెక్కులు అందజేశారు మండలంలోని అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స తీసుకున్న ప్రతి ఒక్కరు ఆసుపత్రి బిల్లులను అందజేస్తే మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు కు తీసుకువెళ్లి బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ అందజేస్తామని అన్నారు . ఈ కార్యక్రమంలో ఎల్కల్ బూత్ అధ్యక్షులు వెంకటేష్ నాయకులు వర్గం కుమార్ ప్రసాద్ తొర్రి మల్లేష్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## రసాయనిక ఎరువుల వాడకం వల్ల జీవవైవిద్యానికి ముప్పు

జగదేవపూర్: మే 30(ప్రజాజ్యోతి)
రసాయనిక ఎరువులు, పురుగుల మందులు అధికంగా వాడటం వల్ల జీవవైవిద్యానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని పీస్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ నిమ్మయ్య అన్నారు. శుక్రవారం జగదేవపూర్ మండల కేంద్రంలోని పీస్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో జీవవైవిద్యం, పాత పంటల పండుగ నిర్వహించి జీవవైవిద్య విశిష్టత గురించి వివరించారు. ఈ సందర్భంగా పీస్ డైరెక్టర్ నిమ్మయ్య మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు చెట్లను నాటి వాటిని సూచించారు. జీవ వైవిధ్యం అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్లీజ్ డిప్యూటీ డైరెక్టర్ అరుణ తదితరులు ఉన్నారు.




## రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి

జగదేవపూర్: మే 30(ప్రజాజ్యోతి)
ఖరీఫ్ లో రైతులు పంటలు సాగు చేసే




ముందు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకున్నట్లయితే భూమిలో ఉన్న లోపాలను తెలుసుకోవచ్చని డాక్టర్ రమేష్ నాయక్, శాస్త్రవేత్త నారం, మట్టి నైపుణ్య శాస్త్రవేత్త డాక్టర్ గిరిజవాణి పేర్కొన్నారు. శుక్రవారం జగదేవపూర్ మండలంలోని తిగుల్ రైతు వేదికలో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో గృహ విజ్ఞాన శాస్త్రవేత్త కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ రమేష్ నాయక్, శాస్త్రవేత్త నారం, డాక్టర్ గిరిజ వాణి హాజరై వరి పంటలో సస్యరక్షణ చర్యలు, భూసార పరీక్షలు, వరి వంగడాలు, సేంద్రియ వ్యవసాయం, పెరటి తోటలో కూరగాయల పెంపకం పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంలో వస్తున్న ఆదునాతన పద్ధతులను అందిపుచ్చుకొని అధిక దిగుబడులు ఇచ్చే నూతన వంగడాలను సాగు చేసుకోవాలని చెప్పారు. ప్రభుత్వము వ్యవసాయ శాఖ ద్వారా అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ భార్గవి, ఎఫ్ పి ఓ చైర్మన్ లక్ష్మణ్ గౌడ్, ఏవో వసంతరావు, ఏవోలు భాను, ఖలీల్, కిరణ్, కృష్ణమూర్తి , సమత తదితరులు ఉన్నారు.

## నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చాలి

**- ఎంఈఓ మాధవరెడ్డి**

జగదేవపూర్: మే 30(ప్రజాజ్యోతి)
సమాజం పురోగతి చెందాలంటే అక్షరాస్యతే సరైన ఆయుధమని మండల విద్యాధికారి ఎం మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం అన్ని పాఠశాలల్లో మెగా పిటిఎం నిర్వహించిన సందర్భంగా మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇటిక్యాలలో ఆయన వివిధ శాఖల అధికారుల తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో 'న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం' లో భాగంగా 15 సంవత్సరాల పైబడిన నిరక్షరాస్యులు అందర్నీ గుర్తించి వారిని విద్యావంతులు చేయడానికి సమాజంలోని అన్ని వర్గాలు స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు. అందుకోసం ప్రభుత్వము ఉద్దేశించిన విధంగా మొదట వారి సర్వే నిర్వహించాల్సి ఉందని, ఈ పనిని గ్రామస్థాయిలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, అంగన్వాడీ కార్యకర్తలు,ఆశా వర్కర్లు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, యువకులు, విద్యావంతులు సర్వేలో పాల్గొని సహకరించాలని తెలిపారు. ఆ తర్వాత ఆవాస ప్రాంతాల్లోని ప్రధానోపాధ్యాయులు వారిని 'ఉల్లాస్' యాప్ లో నమోదు చేసి నిరక్షరాస్యలను విద్యావంతులను చేసేందుకు వాలంటీర్ల సహాయం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలను పెంచడంతోపాటు, ఆధునిక సాంకేతిక సాయంతో బోధన చేయనునందున బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ బడుల్లో చేర్పించేందుకు సహకరించాలని సూచించారు.కార్యక్రమంలో ఆయుష్ వైద్యశాల వైద్యురాలు డాక్టర్ దీపాంజలి ,గ్రామ కార్యదర్శి రేఖ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నేతి శంకర్, ఉపాధ్యాయులు అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా సంఘాల వివోఏలు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.





## రైతులకు సబ్సిడీపై జిలుగు విత్తనాలు

మాసాయిపేట్ (ప్రజా జ్యోతి) మే 30
మాసాయిపేట్ మండల కేంద్రంలోని తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంలో వానకాలం పంటలకు ఉపయెగించే జీలుగు




విత్తనాలను 50 శాతం సబ్సిడీ తో రైతులకు అందించే కార్యక్రమాన్ని ఎంఏఓ రాజశేఖర్ ఏఈఓ రజిత ప్రారంభించారు. 50 శాతం సబ్సిడీపై పచ్చి రొట్ట విత్తనాలు మాసాయిపేట్ మండల పరిధిలోని ఆగ్రో రైతు సేవ కేంద్రాలకు 80 క్వింటాళ్ల జిలుగు విత్తనాలు మొదటి విడతగా రావటం జరిగిందన్నారు. జిలుగు 30 కేజీల సంచికి సబ్సిడీ పోను రైతు రూ.2,137 చెల్లించాలన్నారు.జీలుగా విత్తనాలు అవసరమైన రైతులు పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, తీసుకొని రైతు వేదిక మాసాయిపేట్ కి రావాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## వెల్దుర్తి మండల గణిత ఫోరమ్ కమిటీ ఏకగ్రీవం

**-గణిత ఫోరం అధ్యక్షులుగా ఎస్ నరసింహ రెడ్డి**

వెల్దుర్తి (ప్రజా జ్యోతి) మే 30
మెదక్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి





సమావేశంలో, వెల్దుర్తి మండల గణిత ఉపాధ్యాయులు అందరూ కలిసి మండల గణిత ఫోరమ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని వెల్దుర్తి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. వెల్దుర్తి మండల గణిత ఫోరం అధ్యక్షులుగా ఎస్. నరసింహ రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి, కుక్కునూరు మహిళా ఉపాధ్యక్షురాలుగా ఆర్ శ్రీదేవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మంగళపర్తి, కోశాధికారిగా ఎస్ మోహన్ రావు ప్రాథమికోన్నత పాఠశాల హస్తాల్పూర్, ఉపాధ్యక్షులుగా కే నరేందర్ రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బండ పోసానిపల్లి లను ఎన్నుకోవడం జరిగింది. ఏకగ్రీవంగా ఎన్నికైన కమిటీని వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య అభినందించారు.

## విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు తప్పనిసరి

**-నకిలీ విత్తనాలపట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి**
**-మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ**

వెల్దుర్తి (ప్రజా జ్యోతి) మే 30
వెల్దుర్తి మండల పరిధిలోని పలు విత్తన విక్రయ దుకాణాల్లో స్థానిక పోలీసుల బృందంతో మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ శుక్రవారం తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలో వెల్దుర్తి




ఏఎస్ఐ జ్యోతి పాల్గొన్నారు. విత్తన దుకాణదారుల లైసెన్సులు, విత్తనాల స్టాకును పరిశీలించారు. నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో రైతులు నాణ్యమైన విత్తనాల ఎంపికలో జాగ్రత్త వహించాలని, వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన అధికారిక డీలర్ల వద్ద నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, కొనుగోలు సమయంలో బిల్లును తప్పనిసరిగా తీసుకోవాలని, బిల్లు పై డీలర్, రైతు సంతకాలు తప్పనిసరిగా ఉండాలని వారు తెలిపారు. బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలని, అవసరం అయినప్పుడు ఇది ఆధారంగా ఉపయోగపడుతుందన్నారు.

## లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

తూప్రాన్ (ప్రజా జ్యోతి) మే 30
తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులో మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను పంపిణి చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదోడికి ఆపన్న హస్తముగా చేదోడు వాదోడుగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తలారి మల్లేష్, భైరం సత్యలింగం, సత్తార్, ప్రభాకర్, భాస్కర్, నాగరాజు, మల్లేష్, హాలీంబాయ్, అర్భాస్, ఎర్రుపల రామ్ ప్రసాద్ లు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాల పంపిణీ..



**పరిగి, మే 30 (ప్రజాజ్యోతి) :** పరిగి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు 2025 -26 సంవత్సరమునకు ఉచిత పాఠ్యపుస్తకాలను శుక్రవారం మండల ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాధికారి ఎం.గోపాల్‌చే మండల విద్యావనల కేంద్రం పరిగి లో పంపిణీ చేశారు. ఈ 2025- 26 విద్యా సంవత్సరమునకు 26,699 గాను 23,862 ఉచిత పాఠ్య పుస్తకాలు మండల విద్యా వనరుల కేంద్రం, పరిగికి రావడం జరిగిందని, ఆయా పాఠ్యపుస్తకాలను మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మండల విద్యా వనరుల కేంద్రంలో అందజేసినట్ల మండల విద్యాధికారి ఎం. గోపాల్ ప్రకటనలో పేర్కొన్నారు. పాఠ్య పుస్తకాలను ప్రధాన ఉపాధ్యాయులు తీసుకెళ్లి జూన్ 12 పాఠశాలల ప్రారంభం నాటికి పాఠశాలలకు చేరవేసి విద్యార్థులకు అందరికీ ఇవ్వటానికి పాఠ్యపుస్తకాలను భద్రంగా ఉంచి విద్యార్థులు అందరికీ ఉచిత పాఠ్య పుస్తకాలను ఇవ్వాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ప్రతి పాఠశాలలో ఎన్రోల్మెంట్ పెంచే విధంగా ప్రధానోపాధ్యాయులు ఈ బడిబాట కార్యక్రమంలో ప్రతి గ్రామంలో ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను సంప్రదించి బడిడు పిల్లలను పాఠశాలలో చేర్పించే విధంగా ప్రోత్సహించాలని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా చూడాలని ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాధికారి యం. గోపాల్ తెలిపారు.

## ఉచిత మెగా హెల్త్ క్యాంపుకు విశేష స్పందన ..



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ మే 30 (ప్రజా జ్యోతి) :** యువజన కాంగ్రెస్ నాయకుడు పలిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో మేడి కవర్ ఆసుపత్రి నేతృత్వంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపు కు విశేష స్పందన వచ్చింది, శుక్రవారం ఓల్డ్ బోయినపల్లి భాగ్య శ్రీ గార్డెన్స్‌లో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ %శీజిబి% శ్రీ గణేష్, కూకట్ పల్లి కాంగ్రెస్ ఇంచార్జి బండి రమేష్,కాంగ్రెస్ నాయకురాలు మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం కంటెస్టెంట్ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి లు ముఖ్య అతిధులుగా ఫల్గుణి ఉచిత మెగా హెల్త్ క్యాంపు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య శిభిరంలో పరీక్షలు చేయించుకున్న వారికీ ఉచితంగా మందులు అందజేశారు. ఈ క్యాంపు లో బిపి, షుగర్, కంటి పరీక్షలు, ఈసీజీ, రక్త పరీక్షలులతోపాటు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. వినికిడి లోపం వున్నవారికి వినికిడి పరీక్షలు చేసి యంత్రాలను ఉచితంగా అందజేశారు. ఏదైనా ఇబ్బందులు ఉన్న వారు ఆసుపత్రికి వెళ్లాలని వైద్యులు సూచించారు. ఈ సందర్భంగా సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ .. ప్రజలు ఉచిత వైద్యశిబిరాలు సద్వినియోగం చేసుకుని ఎప్పటికప్పుడు ఆరోగ్యం పైన శ్రద్ధ వహించాలని అన్నారు. డాక్టర్ల సూచనా సలహాలను పాటిస్తూ అవసరమైన మెరుగైన వైద్యం పొందాలని అన్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులు ఈ లాంటి కార్యక్రమాలు నిరవహించడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు దండుగుల యాదగిరి, శివచరణ్ రెడ్డి, తరుణ్, అరుణ్, విజయ రెడ్డి, కిరణ్ గౌడ్,అరవింద్ కిషోర్ నాయుడు, అరవింద్ గౌడ్, పవన్ కుమార్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ ఫిలిం అవార్డులను రద్దు చేయండి


**- తెలంగాణ సినిమా వేదిక (టీసీవి) డిమాండ్**



**కుత్బుల్లాపూర్ మే 30(ప్రజా జ్యోతి) :** శుక్రవారం హైదరాబాద్ బషీర్బాగ్ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ సినిమా వేదిక ఆధ్వర్యంలో గద్దర్ పేరిట ప్రకటించిన అవార్డ్స్ అంశం పై ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. తెలంగాణ సినిమా వేదిక కో కన్వీనర్ మోహన్ బైరాగి అధ్యక్షతన జరిగిన పత్రికా సమావేశంలో టిసివి అధ్యక్షులు తుమ్మల ప్రాపుల్ రామ్ రెడ్డి, సినీ దర్శకులు ఎండి రఫీ, సీనియర్ జర్నలిస్ట్ స్కై బాబా, టిసివి రాష్ట్ర కన్వీనర్ లారా, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులు సుధాకర్ తదితరులు మాట్లాడారు. తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డు ఆంధ్ర పెద్దల కనుసనల్లో జరిగింది, 2014 నుండి చేసిన అవార్డుల ఎంపిక సరైంది కాదు, గద్దర్ ఫిలిం అవార్డులను వెంటనే రద్దుచేసి, కమిటీ వేసి తెలంగాణ సినిమాలకె గద్దర్ ఫిలిం అవార్డులు ఇవ్వాలని వక్తలు డిమాండ్ చేశారు.సినిమా అవార్డు ఎంపికలో ఆంధ్ర వాళ్ళు ఉండడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు.తెలంగాణ కవులు కళాకారులు, సినిమా రచయితలు, ఆర్టిస్టులు అందరూ తెలంగాణ సినిమాకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించాలని వారు డిమాండ్ చేశారు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు తెలంగాణ సినిమా రంగం విభజన జరగలేదని, తెలంగాణ ఫిలిం ఛాంబర్ కు కోరలు లేకుండా చేశారని వాళ్లు ఆవేదన వ్యక్తం చేశారు, తెలంగాణ సినిమాకు జరుగుతున్న అన్యాయం గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించకపోతే తగు గుణపాఠం చెబుతామని వాళ్లు అన్నారు. ఈ కార్యక్రమం లో మురళీధర్ దేశపాండే, పంజాలా శ్రవణ్ గౌడ్, రవి,హరి, అరుణ, సుజి, ప్రసాద్, బాలు నాయక్ నర్సిమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబీర్ చెరువును ప్రగతి నగర్ ప్రజలకు ఒక ఆహ్లాదకరమైన పర్యావరణ వనరుగా అభివృద్ధి చేస్తాం

**- బి.ఆర్.ఎస్. పార్టీ విప్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద**



**కుత్బుల్లాపూర్ మే 30(ప్రజా జ్యోతి) :** నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతినగర్ లోని అంబీర్ చెరువును అభివృద్ధి మరియు పరిరక్షణ పనులపై సమీక్ష కోసం బి.ఆర్.ఎస్.పార్టీ విప్ ఎమ్మెల్యే కె. పి. వివేకానంద మరియు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సంబంధితశఖా అధికారులు మరియు స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు అభివృద్ధి పనులపై సమీక్ష.ఈ సందర్భంగా చెరువు పరిసర ప్రాంతాలను పరిశీలించి ప్రగతి నగర్ నుండి వచ్చే మురికి నీటిని అంబీర్ చెరువులో కలవకుండా డైవర్షన్ చేసి శంషిగూడ ఔట్ లెట్ లో కలిపి చెరువును కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని, దీని కోసం రూ.90 లక్షలతో రూపొందించిన పనుల ప్రణాళికను త్వరగా చేపట్టి, రానున్న వర్షాకాలం లోపే నిర్మాణం పనులు పూర్తిచేయాలని అధికారులకు సూచించారు.అలాగే చెరువు నీటి నిల్వ సామర్థ్యం, శుభ్రత, ఫుట్‌పాత్, వాకింగ్ ట్రాక్ వంటి అభివృద్ధి అంశాలపై అధికారులకు సూచనలు ఇచ్చారు.ముఖ్యంగా అంబీర్ చెరువును ప్రగతి నగర్ ప్రజలకు ఒక ఆహ్లాదకరమైన పర్యావరణ వనరుగా అభివృద్ధి చేయాలని వారు తెలిపారు. ప్రభుత్వం తరపున అవసరమైన నిధులు, అనుమతుల కోసం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ సాబేర్ అలీ, ఇరిగేషన్ శాఖ డి.ఈ.ఈ. నరేంద్ర, ఏ.ఈ.ఈ. లక్ష్మీనారాయణ, కార్పొరేషన్ బి.ఆర్.ఎస్. పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ గాజుల సుజాత, నాయకులు సాంబశివా రెడ్డి, స్టాలిన్ రెడ్డి, శ్రీకర్ గుప్తా, అర్పిత ప్రకాష్, శిల్పా మరియు స్థానికులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో సర్కారు విఫలం



**- సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలోనే ధాన్యం కొనుగోలు చేయకపోవడం సిగ్గుచేటు**
**- అందాల పోటీల పైన ఉన్న శ్రద్ధ.. రైతులపై ముఖ్యమంత్రికి లేదు**
**- వారంలోపు ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి.. లేదంటే ఆందోళన తీవ్రతరం చేస్తాం**
**- జుంటుపల్లి లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శుభప్రద్ పటేల్**



**యాలాల్ మే 30 ప్రజాజ్యోతి :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా వికారాబాద్ లో అన్నదాతలు అరి గోస పడుతున్నారని బీసీ కమిషన్ మాజీ సభ్యులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శుభప్రద్ పటేల్ మండిపడ్డారు. తాండూర్ నియోజకవర్గం యాలాల మండలం జుంటుపల్లి గ్రామంలో గ్రామంలో ఆయన పర్యటించి వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ యాసంగిలో వరి పంట దిగుబడి ఆశాజనకంగా ఉన్నా.. ప్రభుత్వ నిర్లక్ష్యంతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన అరకొర కొనుగోలు కేంద్రాలు సక్రమంగా కొనసాగడం లేదని తప్పు పట్టారు. కష్టించి పంటను పండించి..తేమ శాతం లేకుండా చేసేందుకు కల్లాల్లో ఆరబెట్టి స్థానికంగా ఉన్న కొనుగోలు కేంద్రాల్లో విక్రయానికి తీసుకెళ్దామంటే..అక్కడి సిబ్బంది సరిపడా గన్నీ బ్యాగు లు లేవని.. అవి వచ్చిన తర్వాతే ఇస్తామని.. అప్పటివరకు ధాన్యాన్ని కొనుగోలు చేయమని అధికారులు అనడం సరికాదన్నారు. మరోవైపు అకాల వర్షాలు అన్నదాతను ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఉదయం వరకు ధాన్యాన్ని ఆరబెట్టగా.. సాయంత్రం సమయంలో వర్షం కురిసి తడిసిపోతుండడంతో అన్నదాత పరిస్థితి ఆందోళనక రంగా మారిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని ఆయన రైతుల పక్షాన డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డిది కేవలం రివ్యూలు తప్ప.. ఆచరణలో ఏమీ లేదన్నారు. ఈ ప్రభుత్వంలో ముఖ్యమంత్రిది ఒక తీరు.. మంత్రులది మరో తీరు అన్నారు. సీఎం పక్క నియోజకవర్గంలోనే తీరు ఉంటే.. రాష్ట్రవ్యాప్తంగా తీరు ఎలా ఉందో దీన్ని బట్టి అర్థమవుతుందని ఆయన అన్నారు. ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యం.. కల్లాల వద్ద పడిగాపులు.. అధికారులు ఎప్పుడు వస్తారో తెలియదు.. ఎప్పుడు ధాన్యం తరలిస్తారో తెలియనీ పరిస్థితి ఉందన్నారు. కల్లాలోనే మొలకెత్తుతున్న ధాన్యం కుప్పలు.. రైతుల గుండెల్లో కన్నీరు.. తుడిచేదెవరని ఆయన ప్రభుత్వానికి ప్రశ్నించారు. రైతు ఏడ్చిన రాజ్యం..ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగుపడినట్లు చరిత్రలో లేదనీ ఆయన గుర్తు చేశారు. బోనస్, మద్దతు ధరకు ఆశపడి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తెస్తే తడిసి ముద్దయి మొలకెత్తడంతో రైతులు కన్నీటిపర్యంతమవుతున్నారని శుభప్రత్ పటేల్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సకాలంలో ధాన్యం కాంటాలు పెట్టకపోవడంతో వర్షాలకు తడిసి మొలకెత్తడం జరుగుతోందన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం ధాన్యం తూకంలో కోత విధించొద్దని ఆయన కోరారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి తమ వడ్లను సరైన ధరకి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తా ప్రభుత్వానికి శుభప్రద్ పటేల్ ఘాటుగా హెచ్చరించారు.

## షరతులు లేకుండా యువ వికాసం అమలు చేయాలి

**లబ్ధిదారుల సంఖ్య కుదింపునకు నిబంధనల కుట్ర బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు విక్కీ నాయక్**




**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) మే 30 :** తెలంగాణ ప్రభుత్వం నిరుపేదలు, నిరుద్యోగులకై అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎలాంటి షరతులు లేకుండా అమలు చెయ్యాలని చౌడపూర్ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు విక్కినాయక్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ.ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు కేవలం ప్రజలను మభ్య పెట్టె విధంగా ఉన్నాయని ఏద్దేవా చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం స్థలం కేవలం అర గుంటకే పరిమితం చేయడంతో ఇందిరమ్మ లబ్దిదారులకు నిరాశే మిగిలే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం నిబంధనలు అతిక్రమిస్తే బిల్లులు చెల్లించకపోవడం దురదృష్టకరమన్నారు. అరగుంటలో ఇల్లుకడితే బంధువులు వస్తే మెదిలే స్థలం ఉండదని, నిర్మాణం స్థలం పెంచి తదానుగుణంగా రూ. 5 లక్షలు ఇవ్వడంతో పాటు, అరులైన వారందరికీ పథకం వర్తింపచెయ్యాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఉమ్మడి రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ గృహనిర్మాణ బిల్లులను అప్పటి బీఆర్ఎస్ (టీఆర్ఎస్) ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెల్లించిందని గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లకు మూడు రంగులు వేసి కాంగ్రెస్ ప్రభుత్వమే కట్టించిందన్నట్లుగా ప్రచారం చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. నిరుద్యోగ యువతి, యువకుల కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అమలులో కూడా క్లారిటీ లేదని, ఓ వైపు సిబిల్ స్కోర్ కు సంబంధం లేదంటూనే మరో వైపు సిబిల్ స్కోర్ ఉన్నవారినే అరులుగా ఎంపిక చేశారన్నారు. ఇంటర్వ్యూల పేరుతో ప్రభుత్వం కాలయాపనా చేస్తూ యువతను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. పథకం అమలు కూడా దశల వారీగా ఉంటుందనే ప్రచారం నడుస్తున్న తరుణంలో స్పష్టమైన విధి విధానాలు ప్రకటించి అరులైన ప్రతి ఒక్కరికి ప్రకటించిన రుణ పరిమితికీ తగ్గట్టుగా సబ్సిడీ రుణాలు అందించాలని విక్కీ నాయక్ డిమాండ్ చేశారు.

## ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారమే తన ప్రాధాన్యత

**ఎమ్మెల్యే, బి.ఆర్.ఎస్.పార్టీ విప్ కె.పి.వివేకానంద..**



**కుత్బుల్లాపూర్ మే 30(ప్రజా జ్యోతి) :** ప్రజలకు మరింత దగ్గరగా ఉండే లక్ష్యంతో గౌ. ఎమ్మెల్యే శ్రీ కె.పి. వివేకానంద తన నివాసంలో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ప్రజలతో అందుబాటులో వుంటారు. ఈ సందర్భంగా వివిధ కాలనీలు, బస్తీల నుండి ప్రజలు తమ సమస్యలు, అభ్యర్థనలు ఎమ్మెల్యే వివరించారు. ప్రజలు సూచించిన సమస్యల్లో ప్రధానంగా రోడ్డు మరమ్మతులు, డ్రైనేజ్ సమస్యలు, పింఛన్ దరఖాస్తులు, ఆరోగ్య బీమా సేవలు మొదలైనవి ఉన్నాయి. ఎమ్మెల్యే వాటిని ఓర్పుతో విని సంబంధిత శాఖాధికారులకు వెంటనే సమాచారం ఇచ్చి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలు తనకు నేరుగా తెలియడం వల్ల వెంటనే స్పందించగలుగుతున్నానీ, తన ఇంటి తలుపులు ప్రజలకు ఎల్లప్పుడూ తెరిచి ఉంటాయని, సేవే నా లక్ష్యం అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘం నాయకులు-సభ్యులు పాల్గొన్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే చెప్పడానికి అవకాశం లభించినందుకు హర్షం వ్యక్తం చేశారు.

# తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర కమిటీ ఏర్పాటు





**- రాష్ట్ర అధ్యక్షులుగా దరువు అంజన్న - రాష్ట్ర చైర్మన్ గా అన్వోజు వెంకటేష్**
**- వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నకరికంటి కిరణ్**

**కుత్బుల్లాపూర్ మే 30(ప్రజా జ్యోతి) :** తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా ఆడి పాడి తెలంగాణ రావడంలో కీలక పాత్ర వహించింది కళాకారులే అని చైర్మన్ గా ఎన్నికైన అనూవొజు వెంకటేష్ అన్నారు, హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర కమిటీని ఎన్నుకోవడం జరిగింది, అధ్యక్షులుగా ఎన్నుకోబడిన ప్రజా ఉద్యమకారుడు, ఉస్మానియా ఉద్యమ ధీరుడు దరువు అంజన్న మాట్లాడుతూ తెలంగాణ లో కళాకారులకు పెద్దపీట వేస్తానని ప్రగల్బాలు పలికిన టిఆర్ఎస్ ప్రభుత్వం 500 మందికి ఉద్యోగాలు కల్పించి మిగతా అసలైన కళాకారులకు అన్యాయం చేసిందని, పది సంవత్సరాలుగా ఏండనకా,వాననక ఉద్యమాలు కొనసాగిస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వహించిందని, కనీసం ఇప్పుడు ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగాలు కల్పించి వారి జీవితానికి భరోసా కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు, వర్కింగ్ ప్రెసిడెంట్ నకరెకంటి కిరణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా మాట నిలుపుకోవాలని నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలని అన్నారు, ఈ సందర్భంగా కమిటీని ప్రకటించారు. తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా దరువు అంజన్న, ఉద్యమ కళాకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చైర్మన్గా అనువోజు వెంకన్న, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్గా నకరికంటి కిరణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గజ్వేల్ ప్రతాప్, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జువ్వాజి ప్రవీణ్, మట్టెడ కవిత, సహాయ కార్యదర్శిగా పేరాల యాదగిరి, పాలాటి రాజు, కోండ్ర కుమార్,ప్రచార కమిటీ కార్యదర్శిలుగా నకిరేకంటి చిరంజీవి, బానోతు నర్మదా, ఎండి హైమద్, గణేష్, సోషల్ మీడియా ఇన్చార్జిలు కొండకూరి రాజు, పాట రాజశ్రీ, పల్లికొండ దత్తు, కోల వెంకట్, సన్నీ సందీప్, సంయుక్త కార్యదర్శిలుగా గుడాల సత్యనారాయణ, పందిరి సైదులు, సిద్దిపేట శ్రీనివాస్ యాదవ్, సాంస్కృతిక కార్యదర్శిలుగా మోతె రమేష్,గంగాధర్ నాయక్,పాట మహేష్, దబిడ పుష్పలత, కొంకటి రాజేశ్వరి, పరకాల రామా, కోశాధికారులుగా ఎండి సలీం, మహంకాళి శారద, కార్యవర్గ సభ్యులుగా కలవేని కృష్ణవేణి, రానింగు సరస్వతి, అమ్రాస్ చిట్టిబాబు, దొంగ్రి సంతోష్,గణేష్, పిట్టల ఉమాపతి, శ్రీనివాస్ యాదవ్, తదితరులను ఎన్నుకొన్నారు.

## ఆస్తానా ఇంటర్నేషనల్ ఫోరమ్‌లో కజకిస్తాన్ కాన్సల్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్

**శేరిలింగంపల్లి,మే 29 (ప్రజాజ్యోతి):** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కజకిస్తాన్ గౌరవ కాన్సల్ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ కజకిస్తాన్ రాజధాని ఆస్తానాలో నిర్వహించిన ఆస్తానా ఇంటర్నేషనల్ ఫోరమ్ లో పాల్గొన్నారు.కజకిస్తాన్ రిపబ్లిక్ ఉప ప్రధాన మంత్రి సెరిక్ జుమాంగారిన్ ఆహ్వానం మేరకు ఈ ఫోరమ్‌నకు హాజరయ్యారు. ఈ ఆస్తానా ఇంటర్నేషనల్ ఫోరమ్ 2025ను కజకిస్తాన్ అధ్యక్షుడు కాసిం జొమార్ట్ టొకాయేవ్ ప్రారంభించారు.మనసులను కలుపుతూ భవిష్యత్తును నిర్మించాలి అనే అంశంపై ఈ సమావేశం జరిగింది. ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించేందుకు ఇది ఒక వేదికగా నిలిచింది.ఈ కార్యక్రమానికి 50 దేశాల నుంచి ఐదు వేలకు పైగా ప్రతినిధులు, 80 పైగా రాష్ట్రాధినేతలు, మంత్రులు, సీఈఓలు హాజరయ్యారు. గ్లోబల్ సెక్యూరిటీ, సుస్థిర అభివృద్ధి, ఆర్థిక పరివర్తన,వాతావరణ మార్పులు వంటి కీలక అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ మాట్లాడుతూ ఈ ఫోరమ్ ప్రపంచాన్ని న్యాయ సమ్మతం, సమానత్వం,భద్రతతో కూడిన అంతర్జాతీయ భాగస్వామ్యాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. భవిష్యత్తు దిశగా ఆలోచనలు రేకెత్తించే వేదికగా ఈ ఫోరమ్ నిలిచిందన్నారు. అసాధారణ అతిథి సత్కారానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భారత, కజకస్తాన్ సంబంధాలను అన్ని రంగాల్లో మరింత బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తానన్నారు.

**డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ గురించి :** డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ ప్రముఖ పారిశ్రామికవేత్త,దౌత్యవేత్త, సంఘ సేవకులు. హైదరాబాద్‌లో కజకిస్తాన్ గౌరవ కాన్సల్‌గా సేవలందిస్తున్నారు. భారతదేశం,కజకిస్తాన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు.వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, సుస్థిర పట్టణాభివృద్ధి వంటి అంశాల్లో రెండు దేశాల మధ్య అనుబంధాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు.



Nawab Mir Nasir Ali Khan (Extreme Right), Honorary Consul of Kaz

## ఎవరెస్ట్ బేస్ క్యాంప్ ఎక్కిన తెలంగాణ డాక్టర్లు



**కూకట్ పల్లి, మే 30 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరం కూకట్ పల్లి కి చెందిన పదిమంది డాక్టర్లతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు డాక్టర్ వంశీ రెడ్డి తన డాక్టర్ల బృందంతో కలిసి నేపాల్ దేశం నుండి ట్రెక్కింగ్ చేస్తూ ఎవరెస్టు బేస్ క్యాంప్ చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 29 న ఎవరెస్టు డేను పురస్కరించుకొని నేల మట్టం నుండి ఎవరెస్టు బేస్ క్యాంప్ 5364 మీటర్లు ఎక్కగా అక్కడి నుండి కాలపత్తర్ 5555 మీటర్ల ఎత్తు ఎక్కామని తెలిపారు. ఎవరెస్టు డే సందర్భంగా చేరుకున్నందుకు వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ఎవరెస్టు శిఖరము ఎక్కే బేస్ క్యాంప్ వద్ద జాతీయ జెండాను ఎగరవేసేందుకు అక్కడకు చేరుకున్నట్లు ఫోన్ లైన్లో తెలిపారు. ఈ కార్యక్రమంలొ డాక్టర్ కేదర్ వంశీధర్, డాక్టర్ ప్రదీప్ రెడ్డీ, డాక్టర్ కమలాకర్, డాక్టర్ పవన్, డాక్టర్ రమేష్, డాక్టర్ కృష్ణ, డాక్టర్ శివ, డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ సి బి ని గెలిపించు అంజన్న

### చిట్టి వ్రాసి హుండీలో వేసిన భక్తుడు

మల్యాల ,మే 30 ,ప్రజా జ్యోతి:
కొండగట్టు ఆంజనేయస్వామి హుండీ లెక్కింపులలో ఓ అజ్ఞాత భక్తుడు వ్రాసిన



చిట్టి ఆలయ అధికారులకు దర్శనమిచ్చింది. ఆర్ సి బి టీం పై ఉన్న తన అభిమానాన్ని చాటుతూ దయచేసి స్వామి ఈ సంవత్సరం ఆర్ సి బి గెలిచి ట్రోఫీ కప్పుని తన పేరుమీద సొంతం చేసుకోవాలని కోరుకుంటూ వ్రాసిన చిట్టి హుండీ లెక్కింపులలో చర్చనీ అంశంగా మారింది. ఇది ఇలా ఉండగా గత కొన్ని నెలల క్రితం స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు మంత్రి పదవి రావాలని ఆకాంక్షిస్తూ ఓ అజ్ఞాత భక్తుడు వ్రాసిన చిట్టి హుండీ లెక్కింపులలో కనిపించడం అప్పట్లో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ప్రస్తుతం ఐపీఎల్ లో ఆర్ సి బి సెమీఫైనల్ మ్యాచ్ నుండి ఫైనల్ కీ చేరుకోగా ఫైనల్ లో తన చాత్త చాటి గెలుస్తుందా? లేదా ? అనేది వేచి చూడాలి.

## కొండగట్టు ఆంజనేయ స్వామి హుండీ లెక్కింపు

మల్యాల ,మే 30 ,ప్రజా జ్యోతి:
జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టు ఆంజనేయ స్వామి హుండీ లెక్కింపు శుక్రవారం ఆలయ అధికారులు నిర్వహించారు .





కార్యనిర్వహణాధికారి %ు% ఉప కమిషనర్ శ్రీకాంత్ రావు ఆధ్వర్యములో శ్రీ లలిత సేవా ట్రస్ట్ వారిచే ( 12 ) హుండీలు లెక్కించగా 24 రోజులకు గాను హుండీ ఆదాయం ఒక కోటి 95 వేయిాల 392 రూపాయలు వచ్చినట్లు విదేశీ కరెన్సీ 44 నోట్లు వచ్చాయని ఆలయ అధికారులు తెలిపారు.హుండీ లలో వచ్చిన మిశ్రమ బంగారం , వెండి తిరిగి బ్యాగులో వేసి అట్టి బ్యాగులకు సిల్ వేసి హుండీ లో భద్రపరిచినట్లు ఆలయ అధికారులు తెలిపారు.ఇట్టి హుండీ లెక్కింపుకు జగిత్యాల డివిజన్ పరిశీలకులు యం. రాజమొగిలి పర్యవేక్షణ అధికారిగా వ్యవహరించారు. ఇట్టి హుండీ లెక్కింపు నందు ప్రధాన అర్చకులు రామకృష్ణ, స్థానాచార్య కపిందర్ స్వామి, ఆలయ పర్యవేక్షలు డి.సునీల్ కుమార్, యన్.చంద్రశేఖర్, జి.హరిహరనాథ్, ఆలయ సిబ్బంది, ఏ ఎస్ ఐ శ్రీనివాస్, హెూంగార్డు లో సెక్యూరిటీ సిబ్బంది, మహిళ కానిస్టేబుల్ పాల్గొనినారు.

## అర్హులకు సంక్షేమ పథకాలు అందించడం కాంగ్రెస్ లక్ష్యం

### ఏయంసి వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి

కొడిమ్యాల,మే 30,(ప్రజాజ్యోతి):
అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఏయంసి వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి అన్నారు.కొడిమ్యాల మండల



కేంద్రానికి 444 ఇందిరమ్మ ఇండ్లను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంజూరు చేసినందుకు మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో లబ్ధిదారులతో కలిసి ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాల మేరకు ఇండ్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు పోతుందని,అందులో భాగంగానే మండలానికి 444 ఇందిరమ్మ ఇండ్లను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరీ నారాయణ గౌడ్,నాయకులు గుడి మల్లిఖార్జున్ రెడ్డి,పిడుగు ప్రభాకర్ రెడ్డి,చంద్రమోహన్ రెడ్డి,మ్యాకల మల్లేశం,జితేందర్ రెడ్డి,హుస్సేన్,లింగాల అజయ్,కోలాపురం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల సొసైటీ సెక్రటరీని విధుల నుండి తప్పించాలి

సుల్తానాబాద్ మే 30 (ప్రజా జ్యోతి)
పాఠశాలలో విద్యార్థులు టాయిలెట్లు కడిగితే తప్పేంటి అని విద్యార్థుల పట్ల అవమాన కరంగా మాట్లాడిన గురుకులాల సొసైటి సెక్రటరీ అలుగు వర్షిణి ని విధుల నుండి తప్పించాలని మాదిగ హక్కుల దండోరా. రాష్ట్ర కార్యదర్శి వరికిల్ల రాజయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం వారు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలు కట్టించి వేలాది రూపాయల జీతాలు ఇస్తుంటే విద్యార్థుల పట్ల అవమానకరంగా మాట్లాడడం బాధాకరం అన్నారు.



## మోడీ చిత్రపటానికి క్షీరాభిభిషేకం చేసిన బిజెపి మండల అధ్యక్షులు

కొనరావుపేట: మే.30.(ప్రజా జ్యోతి ) మండల కేంద్రంలోని నిజామాబాద్



గ్రామంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి బిజెపి మండల అధ్యక్షులు మిర్యాలకర్ బాలాజీ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పండించే 14 రకాల పంటలకు మద్దతు ధర ను ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ క్షీరాభిషేకం చేయడం జరిగిందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు తడిచి ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు నాగుల మల్లేశం తాళ్లపల్లి విజయ్ సీనియర్ నాయకులు నారాయణ నాగయ్య బడే నరసయ్య దుర్గం సాహెబ్ తిరుపతి మాదాసు రాజేష్ మాదాసు మల్లేశం రాజు శేఖర్ లంబ వేణు నల్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వంలో సొంతింటి కల నెరవేరుతుంది

### ఎమ్మెల్యే విజయ రమణారావు

సుల్తానాబాద్ మే 30 (ప్రజా జ్యోతి)
పెద్దపల్లి నియోజకవర్గం ఎలిగేడు మండలంలోని లాలపల్లి, ఎలిగేడు,ర్యాకల్ దేవుపల్లి, రాములపల్లి గ్రామాల్లో సీసీ రోడ్లు %ు% డ్రైనేజీల నిర్మాణల పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ముగ్గుల పోసి ఇండ్ల పట్టాలు అందజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు
ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ...ప్రజలు కోరుకున్న ప్రభుత్వం అధికారం లోకి వచ్చింది..పేదల సొంతింటి కల సహకారం చేస్తాం అన్నారు...గత బి ఆర్ ఎస్ పార్టీ హయాంలో పేదలను మోసం చేసి ప్రజాధనాన్ని దోచుకున్నారు...గత బి ఆర్ ఎస్ పార్టీ లాగా మాయ మాటలు చెప్పే పార్టీ కాదు కాంగ్రెస్ పార్టీ అన్నారు...ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని పథకాలను అమలు చేసి తీరుతాం అన్నారు...ఎలిగేడు నుండి లాలపల్లి వరకు 3 కోట్ల తో రోడ్డు నిర్మాణం చేయబోతున్నాం తెలిపారు..లాలపల్లి నుండి చీమల పేట వరకు బీటీ రోడ్డు పూర్తి చేసుకున్నాం....ఎలిగేడు మండల కేంద్రం లో %ఎఎ% రోడ్లు,డ్రైనేజీ ల కోసం కోటి రూపాయల నిధులు ఖర్చు చేశాం అన్నారు.... ఎలిగేడు బైపాస్ నుండి సుల్తాన్ పూర్ వరకు రోడ్డు నిర్మాణం చేయబోతున్నాం అన్నారు...ఎలిగేడు



మండలాన్ని అభివృద్ధి కి కృషి చేస్తున్నాం...త్వరలోనే పోలీస్ స్టేషన్ ను ప్రారంభం చేయబోతున్నాం..పెద్దపల్లి నియోజకవర్గం లో నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల అందించే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు...అయితే ప్రభుత్వ నిబంధనలు అనుసరించి నిర్మాణం చేసుకోవాలని కోరారు....ఎలిగేడు మండల లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు ను పూర్తి చేసింది...ధాన్యం తడిసిన రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేశాం....ఇన్ని కార్యక్రమాలు ను సంపూర్ణంగా పూర్తి చేస్తున్నామంటే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అండ ఉంది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్, ఎంపీడీఓ, ఏఇ హౌసింగ్ అధికారులు ఎలిగేడు మండల అధ్యక్షులు సమా రాజేశ్వర్ రెడ్డి, దుగ్యలా సంతోష్ రావు, రాజేశ్వర్ రెడ్డి, వెంకటశ్వర్ రావు, సత్తన్న, మనోహర్ రావు, రమేష్, రాంచంద్రం రెడ్డి, అంజయ్య, వెంకట్ రెడ్డి, కారణతి,మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

## ఇది ప్రజలు కోరుకున్న ప్రభుత్వం

### బి ఆర్ ఎస్ పార్టీ లాగా మాయ మాటలు చెప్పే పార్టీ కాంగ్రెస్ పార్టీ కాదు

### పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మే 30: ఇది ప్రజలు కోరుకున్న ప్రభుత్వం అని, బి ఆర్ ఎస్ పార్టీ లాగా మాయ మాటలు చెప్పే పార్టీ



కాంగ్రెస్ పార్టీ కాదని , ప్రజా సంక్షేమ కోసం పనిచేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు.శుక్రవారం పెద్దపల్లి నియోజకవర్గం ఎలిగేడు మండలంలోని లాలపల్లి, ఎలిగేడు,ర్యాకల్ దేవుపల్లి, రాములపల్లి గ్రామాల్లో సీసీ రోడ్లు %ు% డ్రైనేజీల నిర్మాణ, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ముగ్గుల పోసి ఇండ్ల పట్టాలు అందజేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రజలు కోరుకున్న ప్రభుత్వం అధికారం లోకి వచ్చింది..పేదల సొంతింటి కల సహకారం చేస్తాం అన్నారు...గత బి ఆర్ ఎస్ పార్టీ హయాంలో పేదలను మోసం చేసి ప్రజాధనాన్ని దోచుకున్నారు...గత బి ఆర్ ఎస్ పార్టీ లాగా మాయ మాటలు చెప్పే పార్టీ కాదు కాంగ్రెస్ పార్టీ అన్నారు...ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని పథకాలను అమలు చేసి తీరుతాం అన్నారు...ఎలిగేడు నుండి లాలపల్లి వరకు 3 కోట్ల తో రోడ్డు నిర్మాణం చేయబోతున్నాం తెలిపారు..లాలపల్లి నుండి చీమల పేట వరకు బీటీ రోడ్డు పూర్తి చేసుకున్నాం....ఎలిగేడు మండల కేంద్రం లో సీసీ రోడ్లు,డ్రైనేజీ ల కోసం కోటి రూపాయల నిధులు ఖర్చు చేశాం అన్నారు.... ఎలిగేడు బైపాస్ నుండి సుల్తాన్ పూర్ వరకు రోడ్డు నిర్మాణం చేయబోతున్నాం అన్నారు.... ఎలిగేడు మండలాన్ని అభివృద్ధి కి కృషి చేస్తున్నాం...త్వరలోనే పోలీస్ స్టేషన్ ను ప్రారంభం చేయబోతున్నాం..పెద్దపల్లి నియోజకవర్గం లో నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల అందించే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు...అయితే ప్రభుత్వ నిబంధనలు అనుసరించి నిర్మాణం చేసుకోవాలని కోరారు....ఎలిగేడు మండల లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు ను పూర్తి చేసింది...ధాన్యం తడిసిన రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేశాం....ఇన్ని కార్యక్రమాలు ను సంపూర్ణంగా పూర్తి చేస్తున్నామంటే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అండ ఉంది....ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపీడీఓ, ఈ ఈ హౌసింగ్ అధికారులు ఎలిగేడు మండల అధ్యక్షులు సమా రాజేశ్వర్ రెడ్డి, దుగ్యలా సంతోష్ రావు, రాజేశ్వర్ రెడ్డి, వెంకటశ్వర్ రావు, సత్తన్న, మనోహర్ రావు, రమేష్, రాంచంద్రం రెడ్డి, అంజయ్య, వెంకట్ రెడ్డి, కారణతి మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

## ఖనిలో ఘనంగా మంత్రి శ్రీధర బాబు జన్మదిన వేడుకలు

గోదావరిఖని , మే 30 (ప్రజా జ్యోతి)
రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో రాష్ట్ర ఐటీ,పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్థానిక ప్రధాన చౌరస్తాలో రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో సుమారు 400 మందికి పైగా నిరుపేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బొంతల రాజేష్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు మంత్రి శ్రీధర్ బాబు పూర్తి స్థాయిలో మద్దతు తెలుపుతిన్నారని,రాష్ట్ర రాజకీయాల్లో ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తున్నారని ప్రశంసించారు.రాష్ట్రానికి,పార్టీకి ప్రజలకు మంత్రి చేస్తున్న సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,ఎస్సి,ఎస్టీ,బీసీ,మహిళా,మైనారిటీ,ఎన్.ఎస్.యు.ఐ,య ువజన కాంగ్రెస్,సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.



## పేదలకు వరం ..ఇందిరమ్మ ఇంటి నిర్మాణం

- మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రారంభం
- కాంగ్రెస్ ప్రభుత్వంలో సొంతింటి కల నెరవేరుతుంది

కోనరావుపేట: మే.30(ప్రజా జ్యోతి)
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పునాది పడింది మండలంలోని సుద్దాల కొలనూర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన





లబ్ధిదారులకు మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య ఆధ్వర్యంలో ఏగదండి మేఘన దొబ్బల ఎల్లవ్వ దొబ్బల రాజయ్య ఇళ్లకు ముగ్గు పోసి పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుతామని తెలిపారు అలాగే పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా సంక్షేమ పథకాలను అమలు చేశామని అన్నారు అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మాట్లాడారు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో మండలాన్ని అభివృద్ధిలోకి ముందుకు తీసుకెళ్తామని అన్నారు లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనలకు అనుకూలంగా ఇంటి నిర్మాణాన్ని చేపట్టాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో గీత ఎంపీడీవో శంకర్ రెడ్డి ఏఈ సాయి ప్రసన్న మాజీ సర్పంచులు కచ్చకాయల బాల్ రెడ్డి అబ్దుల్ రషీద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరబోయిన తిరుపతి సుంకరి రెడ్డి దొబ్బల దేవయ్య ఉప్పుల గంగయ్య నీరటి సంజీవ్ పరశురాములు సుధాకర్ దాసు విజయ్ జనార్ధన్ సందీప్ ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు

## ఒకే దేశం ఒకే ఎన్నిక

కోనరావుపేట:మే.30(ప్రజా జ్యోతి)
మండల కేంద్రంలోని నిజామాబాద్ గ్రామంలో ఒకే దేశం ఒకే ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా నిర్వహించడం జరిగిందనీ ఇట్టి కార్యక్రమంలో ఒకే దేశం ఒకే ఎన్నిక నిర్వహించడం వలన



దేశానికి రాష్ట్రాలకు ఎన్నో లాభాలు చేకూరుతాయని అలాగే వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలు వివిధ సందర్భాల్లో రావడం వల్ల ప్రజల నష్టపోతున్నారనీ ప్రజాప్రతినిధులు ప్రజలకు చేయవలసిన పనులను పక్కనపెట్టి ఎన్నికల కోసమే పక్క రాష్ట్రాలకు తిరగడం వల్ల సమయం గడిచి పోతుందనీ ఒకే దేశం ఒకే ఎన్నిక జరిగలని నాలుగున్నర సంవత్సరాలు ప్రజల బాగోగులు చూసుకోవడానికి సమయం కేటాయించగలుగుతమని ప్రజా ప్రతినిధులు. అలాగే ఒకసారి ఎన్నిక జరిగిందంటే సగటు మనిషి పై పడే భారం 1403 రూపాయలు ఖర్చు అవుతుందని అలా ఎన్నికలు నిర్వహించడం వల్ల ఉపాధ్యాయులు పిల్లలకు బోధించే పాఠాలను పక్కనపెట్టి ఎన్నికల విధుల్లోకి వెళ్లాల్సి వస్తుందనీ దీనివల్ల భవిష్యత్ తరాల మీద కూడా భారం పడుతుందని అన్నారు ఆలో చింపచేసిన చేసిన ప్రధానమంత్రి ఒకే దేశం ఒకే ఎన్నిక జరగాలని నిర్ణయం తీసుకున్నారనీ మాట్లాడారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మిర్యాల్కర్ బాలాజీ బైరగోని సురేష్ అన్నపూర్ణ ఒకే దేశం ఒకే ఎన్నిక. మండల కన్వీనర్ ఆసరి దేవరాజు కో కన్వీనర్ సురభి సురేష్ భూత్ అధ్యక్షులు మల్లేశం విజయ్ తిరుపతి. నందగిరి నారాయణ బడి నరసయ్య ముష్ణం శ్రీనివాస్ దుర్గం తిరుపతి పాలకుర్తి శ్రీనివాస్ తీగల జయశ్రీ మాజీ వైస్ ఎంపీపీ తీగల రవీందర్ గౌడ్ అనిల్ యెగే మల్లేశం ముత్యాల సత్తిరెడ్డి నందగిరి నాగయ్య రాజేష్ లంబ వేణు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అంటరానితనం నిర్మూలనకు అందరూ పాటుపడాలి

### రెవెన్యూ ఇన్స్పెక్టర్ హలీ

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మే 30
అంటరానితనం నిర్మూలన కార్యక్రమానికి అందరూ పాటుపడాలని రెవెన్యూ ఇన్స్పెక్టర్ హలీ సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఎద్దులాపూర్ గ్రామంలో ని దళితవాడలో అంటరానితనం నిర్మూలన కార్యక్రమాన్ని శుక్రవారం రోజున నిర్వహించారు దళితవాడలో పర్యటించి వారి సౌకర్యాలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ వివిధ శాఖల సిబ్బంది దళితులు తదితరులు పాల్గొన్నారు



## టాలెంట్ స్కూల్ విద్యార్థులకు రిలయన్స్ ట్రెండ్స్ ప్రశంసా పత్రాలు.

సత్తుపల్లి మే30(ప్రజా జ్యోతి)

సత్తుపల్లి రిలయన్స్ ట్రెండ్స్ వారి ఆధ్వర్యంలో 10వ తరగతి ఫలితాల్లో సత్తుపల్లి డివిజన్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన టాలెంట్ స్కూల్ విద్యార్థులకు, 550 పైగా మార్కుల సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు మెరిట్ ప్రశంసా పత్రాలను, గోల్డ్ మెడల్స్ శుక్రవారం అందజేశారు. టాలెంట్ స్కూలుకు చెందిన చక్రపు సహస్ర, జలధాని తన్మయి శ్రీజ, వంట్ల సాయి తేజస్విని, షేక్ పర్వీన్, గరిగంటి ధనుష్ కుమార్, హేమ శ్రీ, ఆశ్రిత, సమీరా, లక్ష్మీ దుర్గ, పూజ అమృత, గీతంజలి లకు



మెరిట్ ప్రశంసా పత్రాలు, గోల్డ్ మెడల్స్ అందజేశారు. రిలయన్స్ ట్రెండ్స్ మేనేజర్ కిరణ్ కుమార్, డిపార్ట్మెంట్ మేనేజర్ పాషా మాట్లాడుతూ నేటి విద్యార్థులు భావితరాలకు ఆదర్శంగా నిలవాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విద్యలు చదవాలని, వారి యొక్క లక్ష్యాలు, కలలు అత్యున్నత శిఖరాలకు చేరాలని, విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహంతో వారి యొక్క సంకల్ప బలం కూడా తోడ్పడుతుందని అన్నారు. విద్యార్థులను ప్రోత్సహించడం కోసం తమ వంతు సత్కారం చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో టాలెంట్ స్కూల్ యాజమాన్యం, టీచర్స్, విద్యార్థులు, తల్లిదండ్రులు,ట్రెండ్స్ మేనేజ్మెంట్ పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజును కలిసిన ఏల్ఏచ్పీఏస్ నాయకులు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను లంబాడీ హక్కుల పోరాట సమితి (ఎల్ఏచ్పీఏస్) నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.ఏల్ఏచ్పీఏస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్, ఖమ్మం జిల్లా శాఖ అధ్యక్షుడు దశరథ్ నాయక్ ల ఆధ్వర్యాన పలువురు నాయకులు ఎంపీ రవిచంద్రను శుక్రవారం హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో కలిసి



వినతిపత్రం అందజేశారు.గోర్ బోలి భాషను అధికారికంగా గుర్తిస్తూ రాజ్యాంగంలో పొందుపర్చాలని, గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, గిరిజనుల సర్వతోముఖాభివృద్ధికి మైదాన ప్రాంతాలలో ఐటీడీఏలను నెలకొల్పాలని కోరుతూ ఎంపీ రవిచంద్రకు వినతిపత్రం సమర్పించారు. ఈవిధంగా తమ న్యాయమైన హక్కుల సాధనకు సంపూర్ణ మద్దతునివ్వాల్సిందిగా ఎంపీ వద్దిరాజుకు వారు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా రాజేష్, దశరథ్ నాయక్ ల వెంట ఏల్ఏచ్పీఏస్ నాయకులు శివాజీ నాయక్,నందూ నాయక్, గణేష్ నాయక్,లాలునాయక్ తదితరులు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా ప్రతిష్ట మహోత్సవం

నేలకొండపల్లి, మే 30 ప్రజా జ్యోతి:

మండలం లోని రాయగూడెం గ్రామంలో శుక్రవారం నాభిశిల బొడ్రాయి పున ప్రతిష్ట మహోత్సవం లో భాగంగా జలబిందెల కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బలిహరణ కార్యక్రమంలో యువకులు ఉత్సవాహంగా పాల్గొన్నారు. బొడ్రాయి ఊరేగింపు లో గ్రామంలో భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఆటా,




పాటలతో సందడి తో వేదమంత్రోచరణ నడుమ ఊరేగింపు నిర్వహించారు. బోడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తీగ వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ పతానాపు నాగయ్య, గ్రామ పెద్దలు బోయిన వేణు, తీగ రమణయ్య. వెన్నబోయిన శ్రీను, దేగల రోశయ్య, బోయిన బలరాం, నంబూరు నరేష్, గొడుగు చంద్రయ్య. తీగ వెంకట్రామయ్య, లక్క నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన యంపి

ఇల్లందు, మే 30, ప్రజాజ్యోతి:

ఇల్లందు ప్రముఖ కూరగాయల వ్యాపారి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎస్.కె. గౌస్ కుమార్తె వివాహం ఇటీవల జరిగింది. శుక్రవారం మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్ వారి స్వగృహానికి వచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎస్. కె. జానీ, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవి, నాయకులు సాంబ మహేష్, గౌస్, మారగాని నాగేశ్వరరావు, సిరాజ్, లింగంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# విపత్తు సమయంలో ప్రణాళిక ప్రకారం పని చేయాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- 300 మంది వాలంటీర్లకు 12 రోజుల పాటు ఆపదమిత్ర శిక్షణ
- ప్రమాదాల సమాచారం అందించేందుకు కలెక్టరేట్ లో 1077 నెంబర్ తో కంట్రోల్ రూమ్
- ఆపద మిత్రలు వారి పరిధిలో ప్రజలతో సంబంధాలు పెంచుకోవాలి
- జిల్లా అధికారులు, ఆపద మిత్రలతో విపత్తుల నిర్వహణపై సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక విపత్తు సమయంలో ప్రణాళిక ప్రకారం పని చేస్తే ప్రజల ప్రాణ, విలువైన, ముఖ్యమైన పత్రాలు నష్టపోకుండా నివారించవచ్చని, ఎప్పుడూ కూడా ఆలోచనతో ముందుకు పోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, ఆపద మిత్రలకు విపత్తుల నిర్వహణపై ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ గత సంవత్సరం ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ మొదటి తారీఖు వరకు వచ్చిన వరదల కారణంగా నగరం ఆపదలో చిక్కుకుందని, జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థలు అద్భుతంగా పని చేయడంతో అతి తక్కువ ప్రాణ నష్టంతో బయటపడి, 15 రోజుల వ్యవధిలో సాధారణ పరిస్థితులను పున:రుద్ధరించగలిగామని తెలిపారు.మహబూబాబాద్, వరంగల్ జిల్లాలలో కురిసే వర్షం వివరాలను కూడా ప్రస్తుతం ట్రాక్ చేస్తున్నామని, వరదల సమయంలో గ్రామం నుంచి జిల్లా వరకు వివిధ స్థాయిలలో వాట్సాప్ గ్రూపుల ద్వారా సమాచారం అందిస్తామని అన్నారు. రాబోయే బుధవారం మండల స్థాయిలో ఆపదమిత్రల పరిచయ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ప్రమాదాల సమాచారం కలెక్టరేట్ లోని కంట్రోల్




రూమ్ నెంబర్ 1077 కు అందిన వెంటనే కంట్రోల్ రూమ్ నుంచి విపత్కర పరిస్థితులపై సంబంధిత ప్రాంతాలకు సమాచారం అందుతుందని, అక్కడ రెస్క్యూ బృందాలతో పాటు ఆపద మిత్ర శిక్షణ పొందిన వాలంటీర్లు వెళ్లి విపత్తు నిర్వహణలో విధులు నిర్వహిస్తారని కలెక్టర్ తెలిపారు.ఆపద మిత్ర శిక్షణ పొందిన వాలంటీర్లు ముందుగా వారి పరిధిలోని వల్నరబుల్ ప్రాంతాలు, శిథిలావస్థకు ఉన్న ఇండ్లు, ఒంటరి మహిళలు, వృద్ధులు, వివిధ బలహీన వర్గాల ప్రజలు ఉన్న లోతట్టు ప్రాంతాలను గుర్తించాలని కలెక్టర్ తెలిపారు.ప్రమాదాల పట్ల ప్రజలలో ఉన్న నిర్లక్ష్యవైఖరి తగ్గించేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. గతంలో అధికారులు హెచ్చరించి నప్పటికీ ఇండ్లు ఖాళీ చేయకుండా ఉండటం వల్ల కొంత మేర ఇబ్బందులు ఏర్పడ్డాయని, రాబోయే రోజులలో ఇటువంటి ప్రమాదాలు, ఇబ్బందులు కాకుండా చూడాలని అన్నారు.ఆపద మిత్రలు ప్రజలతో భాగస్వామ్యం కావాలని అన్నారు. విపత్తు వచ్చే ప్రాంతాల్లోని ఇండ్లకు జిప్ లాక్ బ్యాగులు ముందస్తుగానే పంపిణీ చేయాలని, ముఖ్యమైన పత్రాలు, ఆభరణాలు వాటిలో పెట్టి ప్రజలు రెడీగా ఉండాలని, ప్రభుత్వం నుంచి అలర్ట్ రాగానే ఖాళీ చేసేలా సిద్ధం చేయాలని అన్నారు.ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఆపద సమయంలో ఏర్పాటు చేయాల్సిన రిలీఫ్ సెంటర్ ను ముందస్తుగానే గుర్తిస్తున్నా మని, రిలీఫ్ సెంటర్ లలో బాత్రూం మరమ్మత్తులు, ఇతర సౌకర్యాల కల్పనకు చర్యలు చేపట్టామని, ప్రతి గ్రామంలో రిలీఫ్ సెంటర్ ఎక్కడ ఉంటుందో ఆపద మిత్రలకు అవగాహన ఉండాలని అన్నారు.ప్రమాదం వచ్చినప్పుడు సైనికులు ధైర్యంగా ముందుకు వచ్చి ప్రజలను కాపాడ్తారని, అదే విధంగా ధైర్యంగా ప్రజలను రక్షించేందుకు ముందుకు వచ్చిన ఆపద మిత్రలను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఆపద మిత్రలకు అవసరమైన సేఫ్టీ జాకెట్, ఇతర సామాగ్రి అందుబాటులో పెడతామని తెలిపారు. విపత్తు సమయంలో ఇతరులను కాపాడే ప్రయత్నం ప్రణాళిక బద్ధంగా చేయాలని, విపత్తు సమయంలో ప్రజలలో గాబరా తగ్గించాలని, ముందుగా వారితో పరిచయం ఉంటేనే ఇది సాధ్యమవు తుందని కలెక్టర్ తెలిపారు.ఆపద మిత్రలు మండలం పరిధిలోని తహసిల్దార్, ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శులు, విద్యుత్, ఇతర మండల అధికారుల ఫోన్ నెంబర్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు, మండల అధికారులు హెడ్ క్వార్టర్ లో ఉండేలా ఆదేశాలు జారీ చేశామని, నీటి వనరులు, పెద్ద చెరువుల సమీపంలో ఉన్న గ్రామాల్లో ముందుగా బోట్ లు, తెప్పలు అందుబాటులో పెట్టాలని అన్నారు.ఆపద మిత్రలకు శిక్షణ అందించిన ట్రైయినర్స్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో డిఆర్డిఏ ఆధ్వర్యంలో 3 బ్యాచ్ లలో 12 రోజుల పాటు 300 మంది వాలంటీర్లకు ఆపద మిత్ర శిక్షణ అందించామని, వీరికి ఇన్సూరెన్స్ కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆపద మిత్ర శిక్షణ క్రింద వాలంటీర్లకు అగ్ని మాపక శాఖ, సింగరేణి, నీటిపారుదల, వివిధ శాఖల క్రింద రిసోర్స్ పర్సన్స్ తో శిక్షణ అందించామని తెలిపారు.12 రోజుల్లో 300 మంది వాలంటీర్లకు 10 రోజుల పాటు తరగతి గదులలో, 2 రోజుల పాటు గ్రామానికి తీసుకుని వెళ్లి క్షేత్రస్థాయి ఎక్కడి నుంచి వరద వస్తుంది, ఏ ప్రాంతాలు ఎక్కువ ప్రభావం చెందుతాయి, వృద్ధులు, పిల్లలు ఎక్కడ ఉన్నారు వంటి పలు అంశాలతో శిక్షణ అందించామని, అదే విధంగా గ్రామ మ్యాప్ తయారు చేశామని అన్నారు.విపత్తు సమయంలో ప్రమాదం జరిగే ప్రాంతాల వివరాలు ఆపద మిత్రలు తెలియ జేస్తే అక్కడ విద్యుత్ సరఫరా నిలిపి వేస్తామని తెలిపారు. భారీ వర్షాలు వరదల సమయంలో విద్యుత్ తీగలు తెగి పడే ప్రమాదం ఉన్నందున రెస్క్యూ జరిగే ప్రాంతాలలో విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని అన్నారు.అనంతరం ఆపద మిత్రలు 12 రోజులపాటు తమకు అందించిన శిక్షణ వివరాలు, గత ఏడాది వచ్చిన వరదల సమయంలో ఎదుర్కొన్న పరిస్థితుల వివరాలను కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా ఆపద మిత్రలకు కలెక్టర్ మెటీరియల్ పంపిణీ చేశారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, సిపిఓ ఏ. శ్రీనివాస్, ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాసా చారి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అవతరణ వేడుకలు అట్టహాసంగా నిర్వహించేలా ఘనంగా ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఎండ తీవ్రతను తట్టుకునేలా ప్రతి గ్యాలరీ లో కూలర్లు ఏర్పాటు**

**పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జరగనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక జూన్ 2న జరగనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించేలా ఘనంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్, పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జూన్ 2న నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా చేయవలసిన ఏర్పాట్లను పరిశీలించారు. వాతావరణ పరిస్థితులను బట్టి తగిన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు వేదికను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని, ఆకర్షణీయంగా ఉండాలని తెలిపారు. వేడుకలకు సౌండ్ సిస్టం ఏర్పాటు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండాలని, విఐపి, ప్రజలకు, విద్యార్థులకు గ్యాలరీలు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని, ప్రోటోకాల్ ప్రకారం ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా ఆహ్వానం అందాలని అన్నారు.రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు సంబంధించి మినట్ టు మినట్ ప్రోగ్రాం షెడ్యూల్ తయారు చేసుకోవాలని అన్నారు. ముఖ్య అతిథి గౌరవ వందనం స్వీకరణ, జాతీయ పతాకావిష్కరణ, తెలంగాణ గీతం ఆలాపన, ముఖ్య అతిథి సందేశం, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కార్యక్రమాలపై శకటాల



ప్రదర్శన, పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, స్టాల్స్ సందర్శన పక్కాగా ప్లాన్ చేసుకోవాలని అన్నారు.అవతరణ వేడుకలకు వచ్చే ప్రజలకు, పిల్లలకు ఎండ తగలకుండా పూర్తి స్థాయిలో టెంట్ వేయాలని, ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని అన్ని గ్యాలరీ లలో వేడిని తట్టుకునేలా కూలర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. వర్షాభావ పరిస్థితులు ఉంటే అందుకు తగ్గ ముందస్తు చర్యలు తీసుకోవాలని వివరించారు. వి.ఐ.పి లకు ప్రత్యేకంగా రిఫ్రెష్మెంట్, స్నాక్స్ ఏర్పాటు చేయాలని, వేడుకలకు వచ్చే ప్రజలకు కూడా రిఫ్రెష్మెంట్ ఏర్పాటు చేయాలని, సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు, ప్రెస్ గ్యాలరీ, త్రాగునీరు, పందుల ఏర్పాట్లు చేయాలని, దీనిని అప్రమత్తంగా నిర్వహించాలని అన్నారు.జిల్లాలో ప్రభుత్వ శాఖల ద్వారా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను వివరిస్తూ స్టాల్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది వేడుకలకు తప్పని సరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్వో పద్మశ్రీ, పోలీస్ అడ్మిన్ ఆర్ఐ కామరాజు, అర్బన్ తహసిల్దార్ సైదులు, ఆర్ఐ వహీద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కగార్ పేరట హింస ఆపాలి. మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి.

విమలక్క. గుండాల. ప్రజాజ్యోతి 30. కగార్ పేరట హింసను ఆపి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని అరుణోదయ సాంస్కృతి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు విమలక్క అన్నారు శుక్రవారం గుండాల మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన అనంతరం ఆమె మాట్లాడారు ఆదివాసులను అడవుల నుండి తరిమికొట్టేందుకే కధార్ పేరట హింస సాగిస్తున్నారని నక్సలైట్లు లేకుంటే అడవులను దారతత్వం చేసి అడవి లో దొరికే ఖడిచే సంపదను ఆదానీ అంబానీలకు అప్పజెప్పేందుకే కుట్ర చేస్తున్నారన్నారు 26 మే కల్ల మావోయిస్టులను తుది ముట్టిస్తామని కేంద్ర మంత్రి అమిత్ షా రాజ్యాంగ విద్య వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యల కోసం పోరాడుతున్న అనేకమందిని చంపిఎన్కౌంటర్ గా సృష్టిస్తున్నారని అన్నారు మావోయిస్టు నాయకులతోపాటు అమాయక ఆదివాసులను హత్య చేస్తున్నారని అందులో భాగంగానే ఈనెల 21న మార్ట్ అడవుల్లో జరిగిన ఎన్కౌంటర్ నిదర్శనం అన్నారు కేంద్ర కమిటీ కార్యదర్శి అంబాల కేశవరావును పట్టుకొని కాల్ చంపడం బాధాకరమన్నారు పైగా శవాలను కూడా కుటుంబాలకు అప్పజెప్పకుండా దహనం చేయడం అ ప్రజాస్వామ్యమ కమని అన్నారు మృతదేహాలను వారి కుటుంబాలకు అప్పచెప్పకుండా రాజ్యాంగ విరుద్ధ ప్రకటనలు చేసి వారిని దహనం చేయడం ఏమైనా చర్య అన్నారు అంబాల కేశవరావు తో పాటు కగార్ పేరట చంపిన జరిగిన హింసకాండపై సుప్రీం కోర్ట్ సెట్టింగ్ జడ్జి చే న్యాయ విచారణ జరిపించాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ నాయకులు ప్రసాదన్న రైతు కూలీ సంఘం నాయకులు నాగిరెడ్డి తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు కొడెం వెంకటేశ్వర్లు ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు చంద్రయ్య దొర న్యూ డెమోక్రసీ నాయకులు కందకట్ల సురేందర్ ఓట్ల నాయక్. రైతు సంఘం నాయకులు సోమన్న బీఎస్పీ నాయకులు రాంబాబు నాయకులు మోకాళ్ళ సమ్మయ్య యుగంధర్ యాదగిరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు






## వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడహాక్ కమిటీ అధ్యక్షుడిగా లక్ష్మణ్..

**ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా కొట్టి నవీన్ నియామకం**

చుంచుపల్లి, మే 30(ప్రజా జ్యోతి):

వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడహాక్ అధ్యక్షుడుగా ఏ. లక్ష్మణ్ ను నియమించారు... అదే విధంగా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా రాజ్ న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కొట్టి నవీన్ ను



ప్రకటిస్తున్నట్లు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నారా సుబ్రమణ్యం రావు ( ఎన్ ఎస్ రావు) తెలిపారు. శుక్రవారం కొత్తగూడెం క్లబ్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విలువలతో కూడిన పాత్రికేయానికి పెద్ద పీట వేస్తూ వారి సంక్షేమానికి కృషి చేసేందుకు ఈ సంఘం ఉద్భవించిందని వివరించారు.. సంఖ్య బలం కోసం విలేకరులను బలి పశువుగా మార్చుతున్న స్వార్ధ పూరిత యూనియన్ లకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు... జాతీయ స్థాయిలో ఇప్పటికే 16 రాష్ట్రాల్లో పాత్రికేయుల ఆదరణ పొంది ,పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని వివరించారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ అక్రిడేషన్ కార్డు అందించడమే లక్ష్యంగా పని చేస్తామని స్పష్టం చేశారు.. జర్నలిస్ట్ సంక్షేమానికి రాజీ లేని పోరాటం నిర్వహిస్తామని తేల్చి చెప్పారు.. అనంతరం జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో యూనియన్ బలోపేతానికి కష్టపడి పని చేస్తానని హామీ ఇచ్చారు... ఈ సందర్భంగా విలేకరులు ఎన్ ఎస్ రావు ను శాలువాతో ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అయోధ్య రాములు మరియు జిల్లా అడ్వైజరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ రామారావు తో పాటు పెద్ద సంఖ్యలో పాత్రికేయులు పాల్గొన్నారు..

## ఉపకార వేతనాల దరఖాస్తులను ఆన్లైన్లో అప్లై చేసుకోవాలి

కొత్తగూడెం కలెక్టరేట్, మే 30, ప్రజా జ్యోతి

2024 బి 25 సంవత్సరానికి గాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న 9వ తరగతి, పదవ తరగతి బిసి, విద్యార్థిని, విద్యార్థులకు ఉపకార వేతనాల మంజూరుకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిని ఇందిరా శుక్రవారం ఒక ప్రకటనలు తెలిపారు, అభ్యర్థుల తల్లిదండ్రులు వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో 1,50,000, పట్టణాలలో రెండు లక్షలకు మించి ఉండరాదని తెలిపారు, విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని చేసుకోవాలని కోరారు.

## విధిగా ఇంకుడు గుంటలు ఏర్పాటు చేయండి.

గుండాల. ప్రజా జ్యోతి 30.

నీరు వృధాగా పోకుండా ఇంకుడు గుంటలు ఏర్పాటు చేయాలని జడ్పీ సీఈవో నాగలక్ష్మి అన్నారు శుక్రవారం గుండాల మండలంలో పర్యటించి పలు ఇంకుడు గుంటలను పరిశీలించారు వేపల గడ్డ వద్ద ఇంకుడు గుంటను పరిశీలించి గుండాల గ్రామపంచాయతీలోని నర్సరీలను పరిశీలించారు అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులు ఈ జి ఎస్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు సలహాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు



# కాళేశ్వరంపై మరోమారు కుట్రలు

మొదటిపేజీ తరువాయి..

కవిత బీజేపీ మీద సర్జికల్ సర్జికల్ స్ట్రయిక్ చేస్తోందని.. దానిపై బీజేపీ సమాధానం చెప్పాలన్నారు. భాజపా, భారాస సయోధ్య గురించి కవిత ఇప్పుడు బయటపెడుతున్నారు. బండి సంజయ్‌ను భాజపా అధ్యక్ష పదవి నుంచి అన్యాయంగా తొలగించలేదా? భారాసతో దోస్తీకి అడ్డుగా ఉన్నందుకే సంజయ్‌ను తొలగించింది వాస్తవం కాదా? భాజపా నేతల ప్యాకేజీల గురించి రాజాసింగే చెబుతున్నారు. రాజాసింగ్ మాటలకు ఆ పార్టీ పెద్దలు సమాధానం చెప్పాలి. షామీర్‌పేటలోని ఓ ఫామ్‌హౌస్‌లో ఈటల రాజేందర్, హరీశ్‌రావును కలిశారు. ఇద్దరూ కలిసి కేసీఆర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. ఈటల రాజేందర్.. మోదీ పార్టీలో ఉన్నారా?కేసీఆర్ పార్టీలో ఉన్నారా? కాళేశ్వరం స్కామ్ నుంచి బయటపడేందుకు ఈటల.. కేసీఆర్‌తో చేతులు కలుపు తున్నారని మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. కాళేశ్వరం కమిషన్ కేసీఆర్ కు ఏటీఎంలా మారిందని ఆనాడు జేపీ నడ్డా ఆరోపించారు. ఆ ఆరోపణలను ఈటల నిజం చేస్తారా? లేక కేసీఆర్ తో ఉన్న పాత దోస్తీతో అబద్ధాలు చెప్తారా? ఈటల బీజేపీ మనిషా.. ఎవరి మనిషో విచారణ రోజు బయటపడుతుందన్నారు. కాళేశ్వరం కమిషన్ ముందు ఈటల వాస్తవాలు చెప్పాలి. దొంగలుదొంగలు ఊర్లు పంచుకున్నట్లు చేశారని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. భారత్- పాక్ అంశపై స్పందించారు. పాక్‌పై యుద్ధం సరిగా చేయక ట్రంప్‌కు భయపడి.. విరమించుకున్నారని ఆరోపించారు. ట్రంప్ తలదూర్చేందుకు ఎందుకు అవకాశం ఇచ్చారో సమాధానం చెప్పాలన్నారు. యుద్ధంలో సాధించింది ఏంటి? కోల్పోయింది ఏంటి? చెప్పే బాధ్యత కేంద్రం మీద లేదా? అని ప్రశ్నించారు. సమాధానం చెప్పాల్సింది పోయి రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని.. ఇందిరమ్మ గొప్పతనం పార్లమెంట్ రికార్డ్స్ చూసి కిషన్ రెడ్డి మాట్లాడాలని కాంగ్రెస్ చీఫ్ మహేష్‌గౌడ్ అన్నారు. ఇందిరమ్మ అసలు సిసలైన ఉక్కుమనిషి అని కొనియాడారని... సర్జికల్ స్ట్రయిక్ సీక్రెట్ దాన్ని కూడా బీజేపీ నాయకులు రాజకీయాల కోసం బయటకి చెప్తున్నారన్నారు. సర్జికల్ స్ట్రయిక్స్ చేసి గొప్పలు చెప్పుకొంటున్నారు.. అప్పట్లో ఇందిరా గాంధీ వందల కొద్దీ సర్జికల్ స్ట్రయిక్స్ చేసినా ఏనాడూ చెప్పుకోలేదని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.. ఇందిరాగాంధీ గొప్పతనాన్ని ఆనాడు వాజ్‌పేయీ కూడా గుర్తించి.. అపర కాళీ అని మెచ్చుకున్నారని గుర్తు చేశారు. అసలు ఇందిరాగాంధీకి.. మోదీకి పోలిక ఏంటని ప్రశ్నించారు. భారత్-పాక్ యుద్ధం ఎందుకు ఆపారో చెప్పాలని డిమాండ్ చేశారు యుద్ధానికి తాము సంపూర్ణ మద్దతిచ్చామని చెప్పారు. యుద్ధం వాస్తవాలేంటో ప్రజలకు చెప్పాల్సిన అవసరం కేంద్రంపైన ఉందన్నారు. రాహుల్ పై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు.

## హామీలు అమలు చేయడం చేతకాని అసమర్ధ సీఎం

**హిమాచల్ ప్రదేశ్‌లో విద్యుత్ ప్రాజెక్టు కడుతున్న రేవంత్**

**6,200 కోట్ల తో ప్రాజెక్టు నిర్మాణం!**

**ప్రాజెక్టు నిర్మాణానికి టీజీ జెన్ కో ను రంగం లోకి దింపాడు**

**బీఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు**

హైదరాబద్,మే 30(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయడం చేతకాని అసమర్ధ రేవంత్ సర్కారు హిమాచల్ ప్రదేశ్ లో హైడల్ పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి సిద్ధం కావడంపై బీఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు గుప్పించారు. అప్పులు పుట్టడం లేదని, తమను ఎవరు నమ్మడం లేదని ప్రతీ వేదిక మీద తన చేతకాని తనాన్ని ప్రదర్శిస్తున్న రేవంత్ కు 6,200 కోట్ల రూపాయలతో హిమాచల్ ప్రదేశ్ లో తెల్ల ఏనుగు లాంటి హైడల్ ప్రాజెక్టు నిర్మాణానికి టీజీ జెన్ కో ను రంగం లోకి దింపడం ఇంకో తుగ్లక్ చర్య తప్ప మరొకటి కాదన్నారు. హిమాచల్ లో హైడల్ ప్రాజెక్టు నిర్మాణ పనుల నుంచి మోసర్ బేర్ వంటి ప్రతిష్టాత్మక కంపెనీ పారిపోయినా, ఎన్టీపీసీ లాంటి కేంద్ర ప్రభుత్వరంగ కంపెనీ 3 ఏండ్ల తర్వాత సాధ్యం కాదని వదిలేసిన 510 మెగావాట్ల ప్లాంట్ ని కట్టేందుకు టీజీ జెన్ కో ఒప్పందం ఎందుకు చేసుకుందో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రెండు దశాబ్దాల కాలంలో ఒక్కరు కూడా కట్టేందుకు ముందు రాని ప్రాజెక్ట్ ను ఎందుకు నేడు



తెలంగాణ ప్రభుత్వం చేపట్టవలసి వస్తోందని ప్రశ్నించారు. డీపీఆర్ లేకుండానే తెలంగాణ ప్రభుత్వం హిమాచల్ ప్రభుత్వం తో ఎంవోయు చేసుకొని అప్ ఫ్రంట్ ప్రీమియం కింద 26 కోట్ల రూపాయలు చెల్లించి మరో 26 కోట్ల రూపాయలు చెల్లించేందుకు సిద్ధపడడాన్ని బట్టి తెలంగాణ ప్రభుత్వం దివాలా తీసిందని సీఎం రేవంత్ రెడ్డి చెపుతున్న మాటలు ప్రజల చెవుల్లో పూలు పెట్టడానికేనని తేలిపోయాయన్నారు. 2009లోనే మోసర్ బేర్ కంపెనీ 64 కోట్ల అప్ ఫ్రంట్ ప్రీమియం చెల్లించి హిమాచల్ ప్రదేశ్ లోని ప్రతిపాదిత సేలి, మియార్ లో హైడ్రో పవర్ ప్రాజెక్టులు కట్టాలని భావించింది. కానీ సాంకేతికంగా, ఆర్థికంగా ఈ ప్రాజెక్టు నిర్మాణం సాధ్యం కాదని చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేసుకుంది. అనంతరం తాము చెల్లించిన 64 కోట్ల ప్రీమియంని హిమాచల్ ప్రభుత్వం తిరిగి ఇవ్వనందుకు గాను ఆ రాష్ట్ర హై కోర్టును ఆశ్రయించింది. హిమాచల్ హైకోర్టు మోసర్ బేర్ కంపెనీకి వడ్డీతో సహా తీసుకున్న డబ్బును 2023 జనవరిలోనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. గ్యారెంటీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయలేక చేతులెత్తేసిన కాంగ్రెస్ హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వాన్ని ఢిల్లీలోని హిమాచల్ భవన్ ను వేలం వేసి ఆ డబ్బుని కంపెనీకి చెల్లించాలని 2024 నవంబర్ లో హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. 7 నెలలకు పైగా అత్యధికంగా మంచు కురిసే ప్రాంతంలో హైడ్రల్ పవర్ ప్రాజెక్ట్ సాధ్యం కాదని 2019లో ఒప్పందం చేసుకున్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎన్టీపీసీ కూడా చేతులు ఎత్తేసి ఒప్పందాన్ని రద్దు చేసుకుంది. అలాంటి అనువు కాని ప్రాంతం లో 6,200 కోట్ల రూపాయల ప్రాథమిక అంచనాతో 510 మెగా వాట్ల హైడ్రల్ ప్రవర్ ప్రాజెక్టులకు ఎందుకు రేవంత్ రెడ్డి సర్కారు ఉబలాటపడుతుందో శ్వేతా పత్రం విడుదల చేయాలని భట్టి విక్రమార్క ను హరీష్ రావు డిమాండ్ చేశారు. ఫీజిబిలిటీ రిపోర్టు, డీపీఆర్ లు లేకున్నా, జెన్ కో బోర్డు ఆమోదం లేకున్నా కూడా ఎంవోయూ చేసుకొని 26 కోట్ల రూపాయలు ఎందుకు చెల్లించారో తెలంగాణ ప్రజలకు చెప్పాలని, అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేశారు. రెండు కాంగ్రెస్ ప్రభుత్వాల మధ్య జరుగుతున్న గూడు పుఠాణి ఏందో గల్లీ కాంగ్రెస్ చెప్తుందా? ఢిల్లీ కాంగ్రెస్ చెప్తుందా? హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ చెప్తుందా? అని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని నిర్దిష్టమైన సమాచారం మా వద్ద ఉంది. త్వరలోనే కాంగ్రెస్ అవినీతి బండారాన్ని పూర్తి ఆధారాలతో బయటపెడతామని ప్రకటించారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక

## రానున్న నాలుగేళ్లలో ప్రతి ఒక్క అర్హుడికి ఇల్లు.. పేదవాడి కలను సాకారం చేస్తున్నాం

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం

కరీంనగర్ బ్యూరో, మే 30, (ప్రజాజ్యోతి): పారదర్శకంగా,పార్టీలకతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు.గంగాధర మండల కేంద్రంలోని జివిఆర్ కన్వెన్షన్ హాల్లో శుక్రవారం గంగాధర మండలానికి చెందిన 468 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అందజేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ 2004 నుండి 2014 వరకు కాంగ్రెస్ హయాంలో మంజూరు చేసిన ఇండ్లు మినహా గత 10 సంవత్సరాలలో బిఆర్ఎస్ సర్కార్ ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని అన్నారు. గంగాధర మండలంలోని 33 గ్రామాల్లో ఒక్కరికీ ఇల్లు రాలేదని అన్నారు. పేదవాడి కల సాకారం చేయాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ సర్కార్ ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. గంగాధర మండలంలో కురిక్యాల గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ఇప్పటికే 200 మందికి ఇండ్లు మంజూరు చేయగా నిర్మాణం జరుగుతోందని తెలిపారు. మొత్తంగా గంగాధర మండలంలో 721



మందికి మొదటి దఫాలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని అన్నారు. రానున్న నాలుగేళ్లలో ప్రతి ఒక్క పేదవాడి సంతింటి కలను నిజం చేస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు.ఇప్పటికే ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను నిర్విరామంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ధాన్యం దిగుబడిలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థాయిలో ఉందని, ఇందుకు ప్రభుత్వం, అధికారుల కృషి ఎంతగానో ఉందని తెలిపారు. గంగాధర మండలానికి సంబంధించి గత సర్కారు కేవలం 17 కోట్లు రుణమాఫీ మాత్రమే చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం 48 కోట్లు రుణమాఫీ చేసిందని తెలిపారు. గంగాధర మండలానికి త్వరలో ఇంటిగ్రేటెడ్



రెసిడెన్షియల్ స్కూల్ రానున్నదని, చొప్పదండి నియోజకవర్గంలో స్కిల్ సెంటర్ కూడా ఏర్పాటు చేయనున్నామని అన్నారు. దీంతో ఈ ప్రాంతం ఎడ్యుకేషన్ హబ్ గా మారనుందని తెలిపారు. నారాయణపూర్ కుడి, ఎడమ కాలువలను త్వరలోనే పూర్తి చేసి నిర్వాసితులకు పరిహారం పంపిణీ చేస్తామని, కాల్వలు పూర్తయితే ఈ ప్రాంతం కోనసీమగా మారుతుందని తెలిపారు. సోషల్ మీడియాలో కొంతమంది ప్రభుత్వం పై చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పి కొట్టాలని అన్నారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలో పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతోందని తెలిపారు. చొప్పదండి ఎమ్మెల్యే చొరవతో ఈ



నియోజకవర్గంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతున్నాయని అన్నారు. జిల్లాలో ఇప్పటికే బేస్మెంట్ లెవల్ కు చేరిన ఇండ్లకు సంబంధించి సొమ్ము ఖాతాలో జమ చేసామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే ముందు పంచాయతీ సెక్రటరీ దృష్టిలో ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాస్, హౌసింగ్ పీడీ గంగాధర్, ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ తిరుమల్ రావు, ఏఎంసీ చైర్ పర్సన్ రజిత, తహసిల్దార్ అనుపమ, ఎంపీడీవో రాము పాల్గొన్నారు.

# సైన్యం సాహసాన్ని తక్కువ చేస్తారా!



మొదటిపేజీ తరువాయి..

. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..అసలు పీవోకేను పాకిస్థాన్‌కు ఎవరు ఇచ్చారు?. కాంగ్రెస్ కారణంగానే పీవోకే అంశం రావణ కాష్టంగా రగులుతూనే ఉంది. ఉగ్రవాదులు దాడి చేస్తే గత కాంగ్రెస్ ప్రభుత్వాల్లాగా సంతాపాలతో సరిపుచ్చుకోలేదు. పాక్ భూభాగంలోకి వెళ్లి మరీ సర్జికల్ స్ట్రయిక్ చేసింది మోదీ సర్కారు. పహల్గాం దాడి తర్వాత పాకిస్థాన్‌కు ఎలా నరకం చూపించామో ప్రపంచం చూసిందని కిషన్‌రెడ్డి అన్నారు. సైన్యం విజయాన్ని రేవంత్ రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గం అన్నారు.. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'మన పాకిస్థాన్' అని అన్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి మనస్సులో ఏముందో అదే బయటకు వచ్చిందని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీకి ఈ జన్మలో ప్రధాని అయ్యే అవకాశం లేదని పేర్కొన్నారు. అసలు పివొకెను పాకిస్థాన్‌కు ఎవరు ఇచ్చారు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ వల్లే పివొకె అంశం ఇంకా రావణ కాష్టంగా రగులుతూనే ఉందని అన్నారు. ఉగ్రవాదులు దాడి చేస్తే.. గత కాంగ్రెస్ ప్రభుత్వాల్లా సంతాపాలతో సరిపుచ్చుకోలేదని కిషన్‌రెడ్డి తెలిపారు. ఆపరేషన్ సిందూర్, కాల్పుల విరమణపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ దేశ ప్రజలు కోరుకున్నారు.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఉగ్రవాదులకు ప్రధాని మోడీ తగిన బుద్ధి చెప్పారని అన్నారు. ఆపరేషన్ సిందూర్ దెబ్బకు పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలు ధ్వంసం అయ్యాయన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివరాలను భారత సైన్యం స్పష్టంగా వివరించిందని.. ఇది ఎవరికీ తెలియకుండా జరిగింది కాదని పేర్కొన్నారు. భారత్ తమపై దాడులు చేసిందని పాక్ ప్రధాని కూడా ప్రపంచ దేశాల ముందుకు ఒప్పుకున్నారని.. కానీ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, రాబర్ట్ వాద్రా ఈ విషయంలో వితండవాదం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. రాహుల్, రాబర్ట్ వాద్రా, రేవంత్‌రెడ్డి.. ముగ్గురూ దేశ సైనికశక్తిని తక్కువ చేసి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత సైన్యం విజయాన్ని సీఎం రేవంత్ రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గమని అన్నారు. ఏం సాధించారని తిరంగా ర్యాలీలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు.. సైన్యం విజయాన్ని తిరంగా ర్యాలీ పేరుతో దేశమంతా పండుగ చేసుకుంటుంటే రేవంత్ రెడ్డికి అది బీజేపీ కార్యక్రమంగా కనిపిస్తుందా అని ప్రశ్నించారు. తిరంగా ర్యాలీలు బీజేపీ జెండాతో కాదని.. జాతీయ జెండాలతో నిర్వహిస్తున్నామని కౌంటర్ ఇచ్చారు. తిరంగా ర్యాలీ రాజకీయ కార్యక్రమం కాదని అనేక సార్లు చెప్పామని గుర్తు చేశారు. 1971లో భారత సైన్యం లాహోర్ వరకు వెళ్లితే.. అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఆర్మీని తిరిగి వెనక్కి పిలిపించారని ఆరోపించారు. అప్పట్లో 91 వేల మంది పాక్ సైనికులను భేషరతుగా విడుదల చేశారని అన్నారు. కిషన్‌రెడ్డి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అంశంపై స్పందించారు. బీజేపీపై కవిత ఆరోపణలు చేయడం ఏంటి? కవిత ఎందుకు జైలుకు పోయింది? వాళ్లకు ఉన్న క్రెడిట్ ఏంటి? అని ప్రశ్నించారు. ఇది డాడీ డాటర్, సిస్టర్ బ్రదర్ సమస్య అని స్పష్టం చేశారు. అది ఓ డ్రామా.. వాళ్ళ డ్రామాలో తాము భాగస్వామ్యం కాదలచుకోలేదని తెలిపారు. ఆ సమస్య పార్టీ అంతర్గత, ఫ్యామిలీ అంతర్గత సమస్య కావొచ్చు.. తెలంగాణ ప్రజలకు సంబంధం లేని అంశమని.. కవిత ఎపిసోడ్ పై ఎవరు.. ఏ పార్టీ స్పందించొద్దన్నారు.. మా పార్టీ నేతలు కూడా ఇలాంటి అంశంపై స్పందించాల్సిన అవసరం లేదన్నారు. అది అధికారం, ఆస్తి కోసమో జరుగుతున్న ఘర్షణ.. దాన్ని రాజకీయ, తెలంగాణ అంశంగా చూడొద్దని కిషన్‌రెడ్డి తెలిపారు. బీజేపీలో మెర్జ్ కోసం ఎవరితో చర్చలు జరిపారో? డాడీ కేసీఆర్ బయట పెట్టాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ ఓ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ, ఆ కంపెనీలో వీరంతా డైరెక్టర్లు, వాళ్ల మధ్యలో ఆస్తుల కొట్లాట. లేక అధికార ఘర్షణలపై మేము ఎందుకు మాట్లాడాలి? తెలంగాణ ప్రజలకు సంబంధించి విషయం వస్తే తప్పకుండా మాట్లాడుతాం అని కిషన్ రెడ్డి అన్నారు.

## కవిత పంచాయితీలో బిజెపిని ఎందుకు లాగుతారు

మొదటిపేజీ తరువాయి..

బిఆర్ఎస్ వస్తామన్నా కలుపుకోవడానికి సిద్ధంగా బిజెపి లేదని స్పష్టం చేశారు. ఈముందని మిమ్ములను చేర్చుకుంటామని అన్నారు. బిజెపి తెలంగాణలో అధికారంలోకి వస్తుందని, కార్యకర్తలు కూడా అందుకు సిద్దంగా ఉన్నారని అన్నారు. అలాగే భాజపా ఎదుగుదలను ఆపాలని కుట్రలు పన్నుతున్నారని ఆ పార్టీ ఎంపీ రఘునందన్‌రావు ఆరోపించారు.
హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా భారాస ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపైనా ఆయన స్పందించారు.
చిట్‌చాట్‌లు ఎందుకు?.. ధైర్యముంటే ప్రెస్‌మీట్‌లు పెట్టండి. తప్పుడు వార్తలు రాయిస్తున్నారని చెప్పడం ఎందుకు? భారాసతో మా పార్టీ అధిష్ఠానం ఎప్పుడూ మాట్లాడలేదు. లేనిపోని పంచాయితీలు ఎందుకు?.. కుండబద్ధలు కొట్టినట్లు- చెప్పండి. చిట్‌చాట్‌ల పేరుతో మా పార్టీని వివాదంలోకి లాగొద్దని కవితకు విజ్ఞప్తి చేస్తున్నా. మీ సొంత పంచాయితీలు మీరే తేల్చుకోండి.. మమ్మల్ని లాగొద్దు. తెరాస గతంలో అనేక పార్టీలతో పొత్తు పెట్టుకుంది. 2004లో కాంగ్రెస్‌తో తెరాస పొత్తు పెట్టుకుంది. 2009లో మహా కూటమి పేరుతో పలు పార్టీలతో పొత్తు పెట్టుకుంది. 2014లో పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తామన్నది ఎవరు? భారాసతో భాజపా ఎప్పుడైనా పొత్తు పెట్టుకుందా? రాష్ట్రంలో భాజపా బలం పుంజుకుంటోంది.. కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోతోంది. పార్లమెంటు ఎన్నికల్లో భారాస ఒక్క సీటూ గెలవలేదు. ఆ పార్టీ చెల్లని రూపాయిగా మారిందని ప్రజలు భావిస్తున్నారు. భాజపా, భారాస ఒక్కటనే తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవిత చెల్లని రూపాయి అయ్యారు. పదేళ్ల పాలనలో



అమరుడు శ్రీకాంత్‌చారి కుటుంబానికి ఏమీ దక్కలేదు. తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన 1200 మంది అమరులను పట్టించుకోలేదు. కేసీఆర్ కుటుంబం పదేళ్లు దోచుకుంది. హరీశ్‌రావు భాజపా కోవర్టు అయితే మంత్రివర్గం నుంచి ఎందుకు సస్పెండ్ చేయలేదని అంటూ ప్రశ్నలు సంధించారు. భారాస బలహీనపడాలి అనుకునేవాళ్లే కవిత వెనక ఉన్నారు. ఆమె కొత్త పార్టీ పెడుతోందని నాకు సమాచారముంది. భారాసకు అభ్యర్థులు లేక ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేదు. కోవర్టు పని చేసే వాళ్లు భాజపాలో ఉండరని రఘునందన్‌రావు వ్యాఖ్యానించారు. పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్‌అంశంపై కాంగ్రెస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై రఘునందన్ రావు తీవ్రంగా స్పందించారు. యుద్ధం చేసే ధైర్యం, దమ్ము ఉంటేనే మాట్లాడాలని హితవు పలికారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు బాధ్యతారహితంగా ఉన్నాయని ఆయన విమర్శించారు. యుద్ధం అనేది మాటలతో మాట్లాడేది కాదు.. అది చేసేటోనికి తెలుస్తుంది. రేవంత్ రెడ్డిది నెత్తి కాదు, కత్తి కాదు.. అంటూ ఆయన వ్యాఖ్యానించారు. దేశం ఏం అనుకుంటుందో మోడీకి తెలుసు. మోడీ నాయకత్వం ఎలా ఉంటుందో భారత ప్రజలకు తెలుసునని వ్యాఖ్యానించారు. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌ను మోడీ నేతృత్వంలో భారత్‌కు కలిపే ధైర్యం బీజేపీకే ఉందని స్పష్టం చేశారు. ఇది రాజకీయ దురుద్దేశంతో మాట్లాడే విషయం కాదు.. మోడీ ప్రభుత్వం పీఓకేను భారత్‌లో కలపడం కచ్చితంగా చేస్తుంది. పాకిస్తాన్ త్వరలో రెండు ముక్కలు అవుతుంది. బలూచిస్తాన్ ఏర్పాటవుతుందని ఆయన అన్నారు. ఇక రాఫెల్‌పై అసత్య ఆరోపణలు చేయడం కాంగ్రెస్ నాయకుల అలవాటుగా మారింది. ఇప్పటివరకు ఒక్క రాఫెల్ కూడా కూలలేదు. అవాస్తవాలు చెబితే చట్టపరమైన చర్యలు తప్పవు. కేసులు పెట్టి బొక్కలేస్తాం అని రఘునందన్ హెచ్చరించారు. భారత్ సైన్యం వెనుక మేము ఉన్నామని, వారికి మద్దతుగా నిలబడతామని చెప్పేందుకే తిరంగ ర్యాలీలు నిర్వహించినట్లు- ఆయన అన్నారు. రేవంత్, రాహుల్ లకు నిజంగా ధైర్యం ఉంటే ఒక బెటాలియన్‌కు నాయకత్వం వహించి వెళ్లాలని చెప్పండి. అలా పంపించడానికి మేము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. అందుకు సైన్యంలో లేటరల్ ఎంట్రీ ఉంది. కానీ, నాయకులు దానికి అర్హతను చూపించాలి. రాజకీయ లబ్ధికోసం మాట్లాడడం మంచిది కాదని రఘునందన్ రావు అన్నారు.

## 2.10 లక్షల మంది ఇందిరమ్మ లబ్దిదారులు

మొదటిపేజీ తరువాయి..

ప్రతిపక్ష ఎమ్మెల్యేలను 40 శాతం పేర్లు ఇవ్వమన్నాం. మిగతా 60శాతం ఇందిరమ్మ కమిటీలు ఎంపిక చేస్తాయి. కేటీఆర్ జాబితా ఇవ్వలేదు.. అధికారులనే ఎంపిక చేయమన్నారు. ఐటీడీఏ పరిధిలో చెంచులకు 9,200 ఇళ్లు మంజూరు చేశాం. హైదరాబాద్‌లోని 16 స్లమ్స్‌లో నాలుగంతస్తుల భవనాలు నిర్మిస్తాం. వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లోనూ ఇదే తరహాలో నిర్మిస్తాంఅని మంత్రి తెలిపారు.

## రాజకీయ కక్షతోనే కాళేశ్వర కమిషన్

మొదటిపేజీ తరువాయి..

కేసీఆర్, హరీష్‌రావు భేటీ ముగిసింది.. సుమారు మూడున్నర గంటలపాటు సమావేశం కొనసాగింది. కాళేశ్వరం కమిషన్ ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటివరకు జరిగిన విచారణపై కేసీఆర్ సమీక్ష నిర్వహించారు.
కాళేశ్వరంపై ఎన్‌డీఎస్ఏ ఇచ్చిన రిపోర్టును నిర్మాణ సంస్థను తప్పు పట్టడంపై చర్చించారు. ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా బ్యారేజీపై రిపోర్ట్ ఎలా ఇస్తారన్న ఎల్ అండ్ టీ సంస్థ ప్రశ్నని కమిషన్ ఎదుట ప్రస్తావించాలని నిర్ణయించారు. నిర్మాణ సంస్థ లేఖతో ఎన్‌బీఎస్ఏ నివేదికలో డొల్లతనం బయటపడిందని కేసీఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు శంకుస్థాపన నుంచి నిర్మాణం పూర్తయ్యేవరకు జరిగిన ప్రక్రియనంతా వివరించేందుకు వీలుగా తగినంత సమయం ఇవ్వాలని కమిషన్ కోరనున్నట్లు నిర్ణయించారు.
కాగా.. కాళేశ్వరం బ్యారేజీలపై న్యాయ విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరు కావాలని నిర్ణయం తీసుకున్నట్లు ఇటీ-వల తెలిసింది. జూన్ 5న కమిషన్ ఎదుట విచారణకు హాజరుకావాలని ఈ నెల 21న జస్టిస్ ఘోష్ నోటీసు పంపారు. దానికి స్పందించి హాజరుకావాలా లేదా అన్నదానిపై కేసీఆర్ న్యాయ నిపుణులతోనూ, పార్టీ నాయకులతోనూ చర్చిస్తున్నారు. కమిషన్ ఎదుట హాజరై అభిప్రాయాలను చెప్పడమే మంచిదని, కాళేశ్వరం ప్రాజెక్టు ప్రాధాన్యం, తక్కువ సమయంలోనే నిర్మించిన తీరు ఇలా అనేక అంశాలను కమిషన్‌కు వివరించవచ్చని నాయకులు చేసిన సూచనతో ఏకీభవించిన కేసీఆర్ హాజరుకావాలని నిర్ణయించినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967